FOR ADS.......
ఆకాంక్ష
CONTACT :
8333818121

TGTEL/25/A1964
# తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను

ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట, జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..

సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష

ప్రచురణ : తెలంగాణ  సంపుటి : 01  సంచిక :136  ఎడిటర్ : పెనగొండ సతీష్  పేజీలు : 08,  వెల. 5రూ/  గురువారం- 29 -జనవరి - 2026

## బీఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదు


2 లో

- వ్యక్తిగత హోదాలో కాంగ్రెస్ సమావేశానికి వెళ్లా
- ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్
- బీఆర్ఎస్ పిటిషన్‌పై అఫిడవిట్ దాఖలు చేసిన దానం నాగేందర్
- మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా బీఆర్ఎస్ నేను పార్టీ మారినట్లు భావిస్తోందని వెల్లడి
- బీఆర్ఎస్ పార్టీకి తాను రాజీనామా చేయలేదన్న దానం నాగేందర్

## వైభవంగా మేడారం మహాజాతర



- దేశంలో కుంభమేళా తర్వాత అంతటి గుర్తింపు
- వైభవంగా జరుగుతున్న మేడారం మహాజాతర
- ఆదివాసీల కోసం సమ్మక్క సారలమ్మల పోరు
- వారి త్యాగానికి ప్రతీకంగా మేడారం మహాజాతర

## ఇది మద్యం తయారీదారు ప్రభుత్వమా?
# రైతు ప్రభుత్వమా?

- రాష్ట్రంలో మరో భారీ కుంభకోణం !
- సంచలన ఆరోపణలు చేసిన హరీశ్ రావు
- తెలంగాణలో మరో కొత్త స్కామ్ జరుగుతోందని కాంగ్రెస్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీశ్ రావు మరోసారి సంచలన ఆరోపణ
- అబ్కారీ శాఖలో ఓ ముఖ్యనేత, మంత్రి కోటా కింద అవినీతి జరిగిందని ఆరోపించారు
- ఎక్సైజ్ శాఖలో కొత్తగా మైక్రో బేవరేజెస్ కు అనుమతులు ఇవ్వాలని నిర్ణయించుకున్నారు
- మైక్రో బేవరేజేల కోసం 110 అప్లికేషన్లు వచ్చాయని అంటున్నారని అలాంటప్పుడు వైన్స్ లకు లాటరీ తీసినట్టు వీటికి ఎందుకు లాటరీ తీయడం లేదని హరీశ్ రావు ప్రశ్నించారు



హైదరాబాద్ : అబ్కారీ శాఖలో ఓ ముఖ్యనేత, మంత్రి కోటా కింద అవినీతి జరిగిందని ఆరోపించారు. ఇవాళ మీడియాతో చిట్ చాట్ నిర్వహించిన హరీశ్ రావు ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఎక్సైజ్ శాఖలో కొత్తగా మైక్రో బేవరేజెస్ కు అనుమతులు ఇవ్వాలని నిర్ణయించుకున్నారని ఇందుకోసం 110 అప్లికేషన్లు వస్తే తొలుత 25 ఇవ్వబోతున్నట్లు చెప్పారు. అయితే ఇందులో మంత్రి కోట 4, మరో ముఖ్య నేత కోట కింద 21 మైక్రో బెవరేజులను సెలెక్ట్ చేసుకున్నారని పంచుకున్నారని ఆరోపించారు. ఈ మధ్య ముఖ్య నేతకు తోడై, నీడై, ఇంట్లోనే ఆ నాయకుడు ఉంటున్నాడని.. - మిగతా 2 లో

## రాజధానిలో భూములు లేని
# పేదలకు, అనాథలకు పింఛన్లు

- కేబినెట్ నిర్ణయాలివే
- సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రివర్గ సమావేశం
- 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం
- పిడుగురాళ్ల వైద్యకళాశాలను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్
- అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్ల మంజూరు
- ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి 4,451 కోట్లు ప్రభుత్వ రుణ గ్యారెంటీ
- అర్జున్ అవార్డు గ్రహీత జ్యోతి యర్రాజికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం, డిగ్రీ తర్వాత గ్రూప్ 1 ఉద్యోగం
- యువ క్రీడాకారులకు భవిష్యత్‌కు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీ



అమరావతి : సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరిగింది. 35 అజెండా అంశాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పిడుగురాళ్ల వైద్యకళాశాలను పీపీపీ పద్ధతిలో అభివృద్ధి చేసే ప్రతిపాదనకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎస్వీ వర్సిటీ పరిధిలోని 33 ఎకరాల భూమిని వ్యవసాయ మార్కెట్ కమిటీకి పలమనేరులో లైవ్‌స్టాక్ రీసెర్చ్ స్టేషన్ ఏర్పాటు ప్రతిపాదనకు ఆమోదం తెలిపింది. అర్జున్ అవార్డు గ్రహీత జ్యోతి యర్రాజికి విశాఖలో 500 చదరపు గజాల స్థలం, డిగ్రీ తర్వాత గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు ఆమోదించింది. ఏపీ టిడ్కోకు హడ్కో నుంచి 4,451 కోట్లు ప్రభుత్వ రుణ గ్యారెంటీని కేబినెట్ ఆమోదించింది.రాజధాని అమరావతి పరిధిలో వీధిపోటు - మిగతా 2 లో

## వెలిగొండపై జగన్‌ది అతిపెద్ద మోసం

- ఆధారాలతో సహా బయటపెట్టిన మంత్రి నిమ్మల
- వెలిగొండపై జగన్ ప్రభుత్వం ప్రజలను దగా చేసిందన్న మంత్రి నిమ్మల
- పూర్తి కాని ప్రాజెక్టును ఎన్నికల ముందు జాతికి అంకితం చేశారని ఆరోపణ
- టన్నెళ్లు, హెడ్ రెగ్యులేటర్, ఫీడర్ కెనాల్ పనులు అసంపూర్తిగా ఉన్నాయని వెల్లడి
- రూ.900 కోట్ల నిర్వాసితుల ప్యాకేజీని గత ప్రభుత్వం చెల్లించలేదని విమర్శ
- 2026 నాటికి వెలిగొండను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని స్పష్టీకరణ



అమరావతి : గత వైసీపీ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టు విషయంలో ప్రకాశం, నెల్లూరు, కడప జిల్లాల ప్రజలను ఘోరంగా మోసం చేసిందని, పనులు పూర్తికాకుండానే ఎన్నికల ముందు హడావుడిగా ప్రారంభించి 'క్రెడిట్ చోరీ'కి పాల్పడిందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. బుధవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. వైసీపీ ప్రభుత్వ ఐదేళ్ల నిర్లక్ష్యాన్ని, ప్రస్తుత కూటమి ప్రభుత్వ హయాంలో జరుగుతున్న పనుల పురోగతిని గణాంకాలు, ఫొటోలతో సహా వివరించారు. 2026 నాటికి వెలిగొండ ప్రాజెక్టును - మిగతా 2 లో

## రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై జనసేన చర్యలు

- విచారణకు కమిటీ ఏర్పాటు
- రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై మహిళ ఆరోపణల దుమారం
- ఆరోపణలపై విచారణకు జనసేన త్రిసభ్య కమిటీ ఏర్పాటు
- విచారణ పూర్తయ్యేంత వరకు పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని శ్రీధర్‌కు ఆదేశం
- వారం రోజుల్లో నివేదిక సమర్పించాలని కమిటీకి సూచన



అమరావతి : ఏపీ రాజకీయాల్లో కలకలం రేపిన రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారంలో జనసేన పార్టీ అధిష్ఠానం కీలక నిర్ణయం తీసుకుంది. శ్రీధర్‌పై ఓ మహిళ చేసిన ఆరోపణలు, విడుదల చేసిన వీడియోల నేపథ్యంలో ఈ అంశంపై విచారణ జరిపేందుకు ముగ్గురు సభ్యులతో కూడిన - మిగతా 2 లో

## వికసిత్ భారత్‌కు
# 2026 పునాది సంవత్సరం

- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం
- ఉభయసభలను ఉద్దేశించి ప్రసంగించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము
- ఫిబ్రవరి 1న కేంద్ర బడ్జెట్.. ఈ నెల 29న ఆర్థిక సర్వే ప్రవేశపెట్టనున్న నిర్మల
- బంకించంద్ర ఛటర్జీ రచించిన 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకున్న వేడుకలను ఆమె గుర్తుచేశారు
- ఓట్ల దొంగతనం ఆరోపణలు, ఓటర్ల జాబితా సవరణ, ధాన్యం సేకరణ, ఉపాధి హామీ పథకం వంటి ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తామన్న కాంగ్రెస్ పార్టీ



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ఈరోజు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు ఢిల్లీలోని పార్లమెంట్‌లో లోక్‌సభ, రాజ్యసభ సభ్యులతో కూడిన ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ నేడు ఆర్థిక సర్వేను, ఫిబ్రవరి 1న (ఆదివారం) కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టనున్నారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి ముర్ము మాట్లాడుతూ.. గడిచిన ఏడాది వేగవంతమైన ప్రగతి, గొప్ప సాంస్కృతిక వారసత్వానికి గుర్తుగా నిలిచిపోయిందన్నారు. 'వికసిత్ భారత్' నిర్మాణంలో 2026వ సంవత్సరం ఒక కీలకమైన పునాది సంవత్సరంగా నిలుస్తుందని ఆమె అభివర్ణించారు. గత దశాబ్ద కాలంలో భారత్ అన్ని ప్రధాన రంగాలలో తన పునాదులను పటిష్ఠం చేసుకుందని, భవిష్యత్ వృద్ధికి బలమైన మార్గాన్ని నిర్మించుకుందని పేర్కొన్నారు.బంకిం చంద్ర ఛటర్జీ రచించిన 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తి ం - మిగతా 2 లో




అమెజాన్‌లో మరో భారీ లేఆఫ్స్
16,000 మంది ఉద్యోగుల తొలగింపు

## డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి

- సీఎం ఫడ్నవీస్‌కు ప్రధాని మోదీ, అమిత్ షా ఫోన్
- ప్రమాదంలో అజిత్ పవార్ సహా ఐదుగురు మృతి చెందినట్లు డీజీసీఏ ధ్రువీకరణ
- ల్యాండింగ్ సమయంలో అదుపుతప్పి కూలిపోయిన విమానం
- సీఎం ఫడ్నవీస్‌కు ఫోన్ చేసి వివరాలు తెలుసుకున్న ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా
- స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి వెళ్తుండగా జరిగిన దుర్ఘటన


2 లో

# సంపాదకీయం

## వీచిరకాల ఆకాంక్ష

ఆలోచనకూ, అది సాకారం కావటానికీ మధ్య ఇరవై రెండేళ్ల సుదీర్ఘకాలం పట్టిందంటే కొంత ఆశ్చర్యం కలుగుతుంది. భారత్, యూరోపియన్ యూనియన్(ఈయూ)ల మధ్య మంగళవారం సంతకాలైన స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందం(ఎఫ్‌టీఏ) వెనక ఇలాంటి ఆశ్చర్య పోయే సంగతులు చాలానే ఉన్నాయి. బహుశా 'నియమాల ఆధారిత' అంతర్జాతీయ క్రమాన్ని అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ ధ్వంసించటం మొదలెట్టకపోతే ఈ ఎఫ్‌టీఏకు మరికొంత సమయం పట్టేదేమో! ఈయూతో ఒప్పందమంటే ఆర్థిక స్థోమత పుష్కలంగా ఉన్న 27 యూరోప్ దేశాలతో బహువిధ రంగాల్లో ప్రగాఢమైన అనుబంధం ఏర్పడటమే! అందుకే ఈ ఒప్పందాన్ని 'సకల ఒప్పందాలకూ తల్లిలాంటిద'ని చెప్పటంతో పాటు, దీన్ని కేవలం వాణిజ్య ఒప్పందంగా కాక, ఉమ్మడి శ్రేయస్సు కోసం రూపొందించిన 'బ్లూ ప్రింట్'గా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. భారత్, ఈయూలు రెండూ ప్రపంచ జీడీపీలో 25 శాతం, వాణిజ్యంలో మూడోవంతు వాటా కలిగివున్న రెండు ప్రధాన ఆర్థికవ్యవస్థలు. విడిగా చూస్తే మన దేశం ప్రపంచంలో నాలుగో అతి పెద్ద ఆర్థికవ్యవస్థ. కూటమిగా ఈయూ రెండో అతి పెద్ద ఆర్థిక వ్యవస్థ. ఉక్రెయిన్ యుద్ధం వంటి ఆటుపోట్లు... అమెరికా, చైనాల నుంచి తీవ్రమైన పోటీ ఉన్నా ఈయూ ఆర్థిక వ్యవస్థ నిలబడగలుగుతోంది. మన డెయిరీ రంగానికి ఎఫ్‌టీఏలో మినహాయింపు ఇచ్చేందుకు ఈయూ అంగీకరించింది. అయితే చిన్న, మధ్యతరహా సంస్థల ప్రవేశానికీ, సర్వీసుల రంగానికీ మన దేశం వెసులుబాటు నిచ్చింది. కార్ల దిగుమతిపై ఉన్న 110 శాతం సుంకాలు పది శాతానికి పడిపోతాయి. ఎన్నడో 2004లో ఒక ఆలోచనగా బయల్దేరిన ఎఫ్‌టీఏ జాప్యం కావటంలో ఈయూ మొండి వైఖరే ప్రధాన కారణం. అసలు దానిపై చర్చల ప్రారంభానికే మూడేళ్లు పట్టింది. అప్పట్లో ఈయూకు చైనాయే ఇష్టసఖి. అందుకే భారత్‌ను పెద్దగా పట్టించుకున్న పాపాన పోలేదు. కానీ అమెరికాతో మనకు కుదిరిన పౌర అణు ఒప్పందం '123' దాని కళ్లు తెరిపించింది. 2013లో ఎఫ్‌టీఏ కోసం ఈయూ విధించిన షరతులు లీకైనప్పుడు నిరస నలు వెల్లువెత్తాయి. మేధాసంపత్తి హక్కుల పేరిట తన ఫార్మా రంగాన్ని రక్షించుకోవ టానికి ఎఫ్‌టీఏలో ఈయూ పెట్టిన నిబంధన మన ప్రజారోగ్య రంగానికి చేటు తెస్తుందని, జెనెరిక్ మందుల ఉత్పత్తి నిలిచిపోతుందని ఆక్స్‌ఫాం వంటి సంస్థలు హెచ్చరించాయి.సాగు రంగంపై అది చూపగల ప్రభావంపైనా భయాందోళనలు వ్యక్తమ య్యాయి. ఇవి గాక అనంతర కాలంలో కశ్మీర్‌కు స్వయంప్రతిపత్తినిచ్చే 370వ అధికరణం రద్దు, పౌరసత్వ సవరణ చట్టం వగైరాలు ఈయూకు అభ్యంతరకరం అనిపించాయి. ఈమధ్య పలు దేశాలతో మనకు ఎఫ్‌టీఏలు కుదిరాయి. ఆస్ట్రేలియా, బ్రిటన్, న్యూజిలాండ్, ఒమన్, మారిషస్, యూఏఈలతోపాటు ఐస్‌ల్యాండ్, లిచెన్‌స్టీన్, నార్వే, స్విట్జర్లాండ్‌లతో కూడిన యూరోపియన్ స్వేచ్ఛా వాణిజ్య సంఘం(ఈఎఫ్‌టీఏ)తో సైతం ఎఫ్‌టీఏలపై సంతకాలు చేసింది. ఈయూతో సంబంధంలేని కూటమి ఈఎఫ్‌టీఏ. ఉభయపక్షాల ద్వైపాక్షిక వాణిజ్యం విలువ నిరుడు మార్చి ఆఖరునాటికి 13,600 కోట్ల డాలర్లు. ఈయూ సరుకుల ఎగుమతుల జాబితాలో భారత్‌ది అగ్రస్థానం. అయితే తాజా ఎఫ్‌టీఏ అమల్లోకి రావటానికి కొన్ని అవరోధాలున్నాయి. ఈ నెల 1 నుంచి కార్బన్ బోర్డర్ అడ్జెస్ట్‌మెంట్ మెకానిజం(సీబీఏఎం) పేరిట ఈయూ అమల్లోకి తెచ్చిన 'పర్యా వరణ పన్ను' ప్రధాన అవరోధం. ఉక్కు, సిమెంట్, అల్యూమినియం, ఎరువుల వంటివి చవగ్గా ఉత్పత్తి చేయటానికి కర్బన ఉద్గారాల ముప్పును భారత్ పట్టించుకోవటం లేదని, అందుకే ఇది అవసరమని ఈయూ వాదన. దీన్ని మన దేశం ఖండిస్తోంది. కేవలం తమ ఉత్పత్తుల్ని రక్షించుకోవటానికి ఇదొక సాకు మాత్రమేనన్నది మన వాదన. సీబీఏఎం నుంచి భారత్‌కు మినహాయింపు ఇస్తుందా, అసలు దాని అమలునే ఈయూ వాయిదా వేస్తుందా అన్నది చూడాలి. ఇవిగాక ఆరోగ్యం, భద్రత ప్రమాణాలు... కార్మిక హక్కులు, పర్యావరణ పరిరక్షణ, లింగ సమానత్వం వంటివి కూడా ఉన్నాయి. కానీ ట్రంప్ దూకుడు నుంచి కాపాడుకోవాలంటే ఇలాంటి సాకులు వదులుకోక తప్పదు. మొత్తానికి 27 యూరోప్ దేశాల చట్టసభలతోపాటు ఈయూ పార్లమెంటు, మన పార్లమెంట్ ధ్రువీకరించాక ఎఫ్‌టీఏ అమలు

## రాజధానిలో భూములు లేని పేదలు, అనాథలకు పింఛన్లు

**మొదటిపేజీ తరువాయి** - భూములు పొందిన రైతులకు ప్రత్యామ్నాయ ప్లాట్లు కేటాయించేందుకు ఆమోదం తెలిపింది. అమరావతి పరిధిలో భూములు లేని పేదలకు, అనాథ పిల్లలకు పింఛన్ల మంజూరును ఆమోదించింది. టీటీడీ పరిధిలో పలు పోస్టుల అప్‌గ్రేడ్‌కు, పలు సంస్థలకు భూకేటాయింపులకు ఆమోదం తెలిపింది. అల్లూరి జిల్లా నందకోటలో పర్యాటక శాఖ ఫైవ్‌స్టార్ రిసార్ట్, కన్వెన్షన్ సెంటర్, థీమ్ పార్కు ఏర్పాటుకు భూకేటాయి ంపులకు కేబినెట్ ఆమోదించింది. పలు జలవనరుల ప్రాజెక్టులకు ఆర్థిక అనుమతులకు ఆమోదం తెలిపింది. ఇంధనశాఖలో పలు పరిపాలన అనుమతులకు ఆమోదించింది. తిరుపతి, విశాఖపట్నంలో శిల్పారామం ప్రాజెక్టుల కోసం ఎం&ఎస్ గార్డెన్‌సిటీ రియాల్టీ ప్రైవేట్ లిమిటెడ్‌కు జారీ చేసిన ఎల్వోఐలను రద్దు చేసి, కొత్తగా ఈవోఐలను ఆహ్వానించాలని మంత్రివర్గం నిర్ణయించింది.పీపీపీ విధానంలో గుంటూరు శిల్పారామంలో సాంస్కృతిక కేంద్రం & వినోద జోన్ అభివృద్ధికి ఆమోదం తెలిపింది. పీఎంవై(యూ) మౌలిక సదుపాయాల పనులను రద్దు చేసి, తిరిగి టెండర్లు పిలవడం, రూ.226.36 కోట్ల సవరించిన అనుమతిని ఆమోదించింది. శ్రీ వెంకటేశ్వర వేదిక్ యూనివర్సిటీ



చట్టం, 2006 లోని "లెప్రసీ" అనే పదాన్ని తొలగిస్తూ సవరణకు ఆమోదం తెలిపింది. ఏపీఎస్పీసీఎల్ రుణాల ద్వారా వనరుల సమీకరణకు సంబంధించి ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ జారీ చేసిన మెమోలను ఆమోదించింది. ద్వారకా తిరుమలలో శ్రీ షిర్డీ సాయిబాబా ఆలయ నిర్మాణానికి 2 ఎకరాల ప్రభుత్వ భూమి కేటాయించింది. ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ డ్యూటీ (సవరణ) బిల్లు, 2026ను రాష్ట్ర శాసనసభ ముందు ప్రవేశపెట్టేందుకు మంత్రివర్గం అనుమతి తెలిపింది.టీటీడీ లడ్డూ తయారీలో ఉపయోగించే నెయ్యిలో కల్తీపై సిట్ ఇచ్చిన నివేదికపై కేబినెట్‌లో చర్చ జరిగింది. సిట్ నివేదికపై వైఎస్సార్సీపీ చేస్తున్న దుష్ప్రచారంపై చర్చించారు. దీనిపై సిట్ నివేదిక తెప్పించాలని కేబినెట్ కోరింది. ఇప్పటికే సీబీఐ ఆధ్వర్యంలోని సిట్ చార్జిషీట్ వేసిన విషయాన్ని అధికారులు చెప్పారు. సిట్ నివేదిక అధికారికంగా వచ్చిన దానిపై స్పందించాలని సీఎం చంద్రబాబు మంత్రులకు సూచించారు.ఒలింపియన్, అర్జున అవార్డు గ్రహీత యర్రాజీ జ్యోతికి ప్రోత్సాహకాలు కేబినెట్ ఆమోదంపై క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. అంతర్జాతీయ స్థాయిలో రాష్ట్రానికి పేరు తెచ్చిన క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో క్రీడాకారుల భవిష్యత్తు మరింత ఉన్నతంగా ఉంటుందని అన్నారు. యర్రాజీ జ్యోతికి ప్రోత్సాహకాలు అందించడంలో మంత్రి నారా లోకేశ్ చూపిన ప్రత్యేక చొరవకు ధన్యవాదాలు తెలిపారు. యువ క్రీడాకారులకు భవిష్యత్‌కు ప్రభుత్వం అండగా నిలుస్తుందని మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి హామీ ఇచ్చారు.

## వెలిగొండపై జగన్‌ది అతిపెద్ద మోసం

**మొదటిపేజీ తరువాయి** - పూర్తి చేయాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు మార్గనిర్దేశంలో పనిచేస్తున్నామని స్పష్టం చేశారు.గత మార్చి 6న, ఎన్నికలకు ముందు, నాటి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెలిగొండ ప్రాజెక్టును జాతికి అంకితం చేశారని, కానీ ఆ రోజుకు ప్రాజెక్టులో కీలకమైన పనులన్నీ అసంపూర్తిగానే ఉన్నాయని నిమ్మల ఆరోపించారు. "ప్రాజెక్టు పూర్తయితే పండగ వాతావరణం ఉండాలి. కానీ, ఆనాడు 144 సెక్షన్ పెట్టి, రైతు నాయకులను, నిర్వాసితులను హౌస్ అరెస్టులు చేసి పోలీసు పహారా మధ్య ప్రారంభోత్సవం చేయడం, జగన్ ప్రభుత్వ మోసానికి నిలువెత్తు నిదర్శనం" అని ఆయన విమర్శించారు.

**పూర్తి కాని పనులు.. ప్రమాదకర స్థితి**

మంత్రి నిమ్మల ప్రాజెక్టులోని ప్రతి దశలోనూ వైసీపీ ప్రభుత్వం వదిలేసిన పనులను వివరంగా తెలియజేశారు.శ్రీశైలం నుంచి నీటిని టన్నెల్‌లోకి మళ్లించే హెడ్ రెగ్యులేటర్ వద్ద 4,300 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పని మిగిలి ఉండగానే ప్రాజెక్టును ప్రారంభించారని తెలిపారు. దానికి రక్షణగా ఉండే వింగ్స్, రిటర్న్స్ నిర్మించకపోవడంతో నీటిని వదిలితే మొత్తం నిర్మాణం కూలిపోయే ప్రమాదం ఉండేదని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఈ పనులను శరవేగంగా పూర్తి చేస్తున్నట్లు చెప్పారు.టన్నెల్ 1 & 2: టన్నెల్ 1లో 1.20 లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తొలగించాల్సి ఉందని, టన్నెల్ 2లో దాదాపు 7 కిలోమీటర్ల లైనింగ్, 4,924 మీటర్ల బెంచింగ్ పనులు పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. "లైనింగ్ చేయకుండా నీటిని వదిలితే సొరంగం కూలిపోయే ప్రమాదం ఉంది. వైకాపా ప్రభుత్వం ఐదేళ్లలో కేవలం 702 మీటర్ల లైనింగ్ చేస్తే, మేము 18 నెలల్లోనే 3,708 మీటర్ల పని పూర్తి చేశాం" అని ఆయన పోల్చి చెప్పారు.టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం): టన్నెల్ 2లో 11వ కిలోమీటరు వద్ద 600 అడుగుల పొడవైన భారీ టన్నెల్ బోరింగ్ మెషిన్ (టీబీఎం) చిక్కుకుపోయిందని, అది నీటి ప్రవాహాన్ని పూర్తిగా అడ్డుకుంటుందని తెలిపారు. దాన్ని తొలగించకుండా హైకోర్టు ఇచ్చిన స్టేను వెకేట్ చేయించడానికి కూడా గత ప్రభుత్వం ప్రయత్నించలేదని ఆరోపించారు.ఫీడర్ కెనాల్, నిర్వాసితులు: 11,500 క్యూసెక్కుల నీటిని తట్టుకోవాల్సిన 21 కిలోమీటర్ల ఫీడర్ కెనాల్, చిన్నపాటి వర్షానికే గండ్లు పడిన దారుణ స్థితిలో ఉందని ఫోటోలు చూపించారు. ఇప్పుడు రూ.456 కోట్లతో ఈ పనులను ప్రారంభించామని తెలిపారు. అత్యంత ముఖ్యంగా, ప్రాజెక్టు కోసం భూములు త్యాగం చేసిన నిర్వాసితులకు ఇవ్వాల్సిన రూ.900 కోట్ల ఆర్&ఆర్ ప్యాకేజీని గత ప్రభుత్వం చెల్లించలేదని, పునరావాస కాలనీల నిర్మాణం చేపట్టలేదని మండిపడ్డారు.

**పదేపదే తప్పుడు తేదీలు**

జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు 2020 నుంచి 2023 వరకు నాలుగుసార్లు వేర్వేరు తేదీల్లో ప్రాజెక్టును పూర్తి చేస్తామని చెప్పి, చివరకు ఏ పనీ చేయకుండా ఎన్నికల ముందు ప్రారంభోత్సవ నాటకమాడారని నిమ్మల విమర్శించారు. పూర్తికాని ప్రాజెక్టుకు బడ్జెట్‌లో నిధులు కావాలని వైకాపా ఎమ్మెల్యేలే అడగడం వారి మోసానికి సాక్ష్యమని అన్నారు. హంద్రీనీవా తరహాలోనే, వెలిగొండను కూడా 2026 నాటికి పూర్తి చేసి ప్రకాశం జిల్లా రైతుల దశాబ్దాల కలను నిజం

## డిప్యూటీ సీఎం అజిత్ పవార్ మృతి

**మొదటిపేజీ తరువాయి** - మహారాష్ట్రలో ఘోర విషాదం చోటుచేసుకుంది. రాష్ట్ర డిప్యూటీ సీఎం, ఎన్సీపీ అధినేత అజిత్ పవార్ ప్రయాణిస్తున్న విమానం బారామతి సమీపంలో కుప్పకూలింది. ఈ దుర్ఘటనలో అజిత్ పవార్‌తో పాటు మరో నలుగురు అక్కడికక్కడే మృతి చెందారు. విమానంలో ప్రయాణిస్తున్న ఐదుగురూ మరణించినట్లు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (డీజీసీఏ) అధికారికంగా ధ్రువీకరించింది.బుధవారం ఉదయం ముంబై నుంచి బయలుదేరిన విమానం, సుమారు 9 గంటల సమయంలో బారామతి వద్ద ల్యాండింగ్ అవుతుండగా అదుపుతప్పి కూలిపోయింది. ప్రమాద తీవ్రతకు విమానంలో మంటలు చెలరేగి, దట్టమైన పొగలు అలముకున్నాయి. విమాన శకలాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. జిల్లా పరిషత్, పంచాయతీ సమితి ఎన్నికల నేపథ్యంలో బారామతిలో



ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొనేందుకు ఆయన వెళ్తుండగా ఈ దుర్ఘటన జరిగింది.

**ప్రధాని మోదీ, మంత్రి అమిత్ షా దిగ్భ్రాంతి**

ఈ ఘటనపై ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారు వెంటనే మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు ఫోన్ చేసి ప్రమాద వివరాలను, తాజా పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాద వార్త తెలియగానే అజిత్ పవార్ కుటుంబ సభ్యులు హుటాహుటిన ఘటనా స్థలానికి బయలుదేరారు.సమాచారం అందుకున్న వెంటనే అత్యవసర సేవలు, భద్రతా బలగాలు సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టాయి. మూడు మృతదేహాలను బారామతి మెడికల్ కాలేజీకి తరలించామని, మృతుల గుర్తింపు ప్రక్రియ కొనసాగుతోందని పుణె ఎస్పీ తెలిపారు. డీజీసీఏ అధికారుల బృందం కూడా ప్రమాద స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించింది.

## రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై జనసేన చర్యలు

**మొదటిపేజీ తరువాయి** - కమిటీని నియమించింది. విచారణ పూర్తయ్యేంత వరకు శ్రీధర్‌ను పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని ఆదేశించింది.ఈ మేరకు జనసేన పార్టీ ఓ అధికారిక ప్రకటన విడుదల చేసింది. "తిరుపతి జిల్లా రైల్వే కోడూరు ఎమ్మెల్యే శ్రీ అరవ శ్రీధర్‌పై ప్రసార మాధ్యమాలలో వచ్చిన వార్తలు, ఒక మహిళ చేసిన ఆరోపణలపై విచారణ చేయాలని పార్టీ రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది" అని ప్రకటనలో పేర్కొంది. టి. శివశంకర్, తంబళ్లపల్లి రమాదేవి, టి.సి. వరుణ్‌లతో కమిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపింది.ఏడు రోజుల్లోగా కమిటీ ముందు హాజరై వివరణ ఇవ్వాలని ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌ను ఆదేశించారు. ఆరోపణల్లోని నిజానిజాలను విచారించి, వారం రోజుల్లోగా పార్టీకి నివేదిక సమర్పించాలని కమిటీకి సూచించారు. ఈ నివేదికను పరిశీలించిన తర్వాతే తుది నిర్ణయం ఉంటుందని, అప్పటివరకు శ్రీధర్ పార్టీ కార్యకలాపాల్లో పాల్గొనరాదని జనసేన స్పష్టం చేసింది.

## వికసిత్ భారత్‌కు 2026 పునాది సంవత్సరం

**మొదటిపేజీ తరువాయి** - చేసుకున్న వేడుకలను ఆమె గుర్తుచేశారు. శ్రీ గురు తేజ్ బహదూర్ జీ 350వ షహీదీ దివస్, బిర్సా ముండా, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతి ఉత్సవాలను ప్రస్తావించారు. దేశం తన పూర్వీకుల సేవలను గౌరవించుకున్నప్పుడు, యువతరంలో స్ఫూర్తి రగులుతుందని, అది అభివృద్ధి చెందిన భారత్ దిశగా దేశ ప్రయాణాన్ని వేగవంతం చేస్తుందని రాష్ట్రపతి తెలిపారు.కాగా, సమావేశాలకు ముందు రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన అఖిలపక్ష సమావేశం జరిగింది. సభా కార్యకలాపాలు సజావుగా సాగేందుకు సహకరిస్తామని నేతలు హామీ ఇచ్చారు. ఓట్ల దొంగతనం ఆరోపణలు, ఓటర్ల జాబితా సవరణ, ధాన్యం సేకరణ, ఉపాధి హామీ పథకం వంటి ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తామని కాంగ్రెస్ పార్టీ ఈ సమావేశంలో తెలిపింది.

## అమెజాన్‌లో మరో భారీ లేఆఫ్స్

**మొదటిపేజీ తరువాయి** - ప్రముఖ ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ మరోసారి భారీ సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా సుమారు 16,000 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు వెల్లడించింది. మూడు నెలల వ్యవధిలో కంపెనీ ఇంత పెద్ద మొత్తంలో ఉద్యోగాల కోత విధించడం ఇది రెండోసారి. సంస్థలో చేపడుతున్న అదనపు సంస్థాగత మార్పులలో భాగంగానే ఈ కఠిన నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ తెలిపింది.ఈ విషయంపై అమెజాన్ పీపుల్ ఎక్స్‌పీరియన్స్ అండ్ టెక్నాలజీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ బెత్ గెల్లెట్టి ఒక బ్లాగ్ పోస్ట్‌లో స్పందించారు. "ఇది కష్టమైన వార్త అని నాకు తెలుసు. సంస్థను బలోపేతం చేసేందుకు, అనవసరమైన లేయర్‌లను తగ్గించి, యాజమాన్య బాధ్యతను పెంచేందుకు అక్టోబర్‌లో ప్రారంభించిన ప్రక్రియను కొన్ని బృందాలు ఇప్పుడు పూర్తి చేశాయి" అని ఆమె వివరించారు. ఈ క్రమంలోనే సుమారు 16,000 ఉద్యోగాలపై ప్రభావం పడుతోందని ఆమె పేర్కొన్నారు.ఉద్యోగం కోల్పోయిన వారికి అండగా ఉంటామని అమెజాన్ హామీ ఇచ్చింది. అమెరికాలోని ఉద్యోగులకు కొత్త ఉద్యోగం వెతుక్కోవడానికి 90 రోజుల సమయం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఆ తర్వాత కూడా ఉద్యోగం దొరకని వారికి సెవరాన్స్ ప్యాకేజీ, ఆరోగ్య బీమా, ఔట్‌ప్లేస్‌మెంట్ సేవలు వంటి ప్రయోజనాలను అందిస్తామని స్పష్టం చేసింది.అయితే, ప్రతి కొన్ని నెలలకు ఇలాంటి లేఆఫ్‌లు ప్రకటించడం తమ ప్రణాళిక కాదని కంపెనీ స్పష్టం చేసింది. అదే సమయంలో తమ భవిష్యత్తుకు అవసరమైన వ్యూహాత్మక విభాగాల్లో పెట్టుబడులు, నియామకాలు కొనసాగిస్తామని బెత్ గెల్లెట్టి తెలిపారు. గతంలో ప్రకటించిన 14,000 ఉద్యోగాల కోతకు ఇది అదనం.

## బీఆర్ఎస్‌కు రాజీనామా చేయలేదు



**మొదటిపేజీ తరువాయి** - నేను బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేయలేదని, 2024 మార్చిలో వ్యక్తిగత హోదాలో కాంగ్రెస్ పార్టీ సమావేశానికి వెళ్లానని, దీంతో మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా నేను పార్టీ మారినట్లు బీఆర్ఎస్ భావిస్తోందని ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ స్పీకర్ ప్రసాద్ కుమార్ వద్ద అఫిడవిట్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ దాఖలు చేసిన అనర్హత పిటిషన్‌పై ఆయన ఈ అఫిడవిట్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపులకు పాల్పడ్డారన్న పిటిషన్‌ను కొట్టివేయాలని సభాపతిని కోరారు. 2023లో బీఆర్ఎస్ నుంచి పోటీ చేసి గెలిచానని, ఆ పార్టీకి తాను రాజీనామా చేయలేదని అఫిడవిట్‌లో పేర్కొన్నారు. పార్టీ నుంచి తనను సస్పెండ్ చేసిన విషయం కూడా తనకు తెలియదని అన్నారు. ఓసారి కాంగ్రెస్ సమావేశానికి వెళ్లినప్పటికీ వ్యక్తి గత హోదాలో వెళ్లానని పేర్కొన్నారు. ఆ పార్టీ అనర్హత పిటిషన్‌లోని అంశాలపై మాత్రమే వివరణ ఇస్తున్నట్లు తెలిపారు. గతంలో కోర్టు తీర్పులను అనుసరించి తన అనర్హత పిటిషన్ చెల్లుబాటు కాదని అన్నారు.అనర్హత పిటిషన్ తర్వాత పరిణామాలను అనుబంధ సమాచారంగా అంగీకరించవద్దని దానం నాగేందర్ తన అఫిడవిట్‌లో పేర్కొన్నారు. కాగా, ఈ నెల 30న విచారణకు హాజరు కావాలని దానం నాగేందర్‌కు స్పీకర్ ప్రసాద్ కుమార్ నోటీసులు జారీ చేశారు.

## ఇది మద్యం తయారీదారు ప్రభుత్వమా? రైతు ప్రభుత్వమా?

**మొదటిపేజీ తరువాయి** - ఈ మధ్య వార్తల్లో కూడా ఉన్నారని ఆరోపించారు. కారు నేరుగా ముఖ్య నేత ఇంట్లోకి వెళ్తుందని, ఈ మధ్య ఈ ముఖ్య నేత తిరుపతి వెళ్తే సదరు నేత నీడగా వెంటే ఉన్నాడని ఆరోపించారు. ఒక్కో బ్రేవరీకి 1.80 కోట్లుగా ధర నిర్ణయించారని ఇందులో రూ.ఒక్కటిన్నర కోటి ముఖ్యనేతకు, మిగతా రూ.30 లక్షలు తోడు నీడ కు అని ఆరోపించారు. 21 తోడు నీడ ఫైనల్ చేసుకుంటే 4 మంత్రి ఫైనల్ చేసుకున్నారన్నారు.

**లాటరీలు ఎందుకు తీయలేదు?:**

మైక్రో బేవరేజీల కోసం 110 అప్లికేషన్లు వచ్చాయని అంటున్నారని అలాంటప్పుడు వైన్స్ లకు లాటరీ తీసినట్టు వీటికి ఎందుకు లాటరీ తీయడం లేదని హరీశ్ రావు ప్రశ్నించారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడు లేనివిధంగా లిక్కర్ సరఫరా చేసే సంస్థలకు 4500కోట్లు బకాయిలు పడ్డారని, కొన్ని బకాయిలు 16 నెలలకు పైబడి ఉన్నాయన్నారు. గతంలో ఎన్నడు కూడా ఈ విధమైన పరిస్థితి లేదని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 15 రోజుల్లో చెల్లింపులు జరిగేవన్నారు. బకాయిల వల్ల సరఫరా ఆగిపోయిందని దీంతో చాలా షాప్‌లలో సరుకు అందుబాటులో లేకుండా పోతోందన్నారు. ఇతర మల్టీ నేషనల్ కంపెనీలు కూడా సరఫరా నిలిపివేస్తామని హెచ్చరిచాయని లేఖలు కూడా రాశాయన్నారు. వాటాల పంపకాల్లో తేడాతోనే బకాయిలు నిలిచిపోయాయని ఆరోపించారు. రానున్న రోజుల్లో మరికొన్ని బ్రాండ్స్ నిలిపివేసే పరిస్థితి ఉన్నదని దీనితో ప్రభుత్వం ఆదాయం పడిపోతోందన్నారు. ఇప్పటికే హోలోగ్రామ్ టెండర్లు విషయంలో ముఖ్య నేత అల్లుడుకి, మంత్రి కొడుక్కి కావాలని పట్టుపట్టారని ఆరోపించారు.

**బీర్ కంపెనీలకు ఉన్న ప్రాధాన్యత రైతులకు లేదు:**

ఈ ప్రభుత్వం బీర్ కంపెనీలకు ఇచ్చిన ప్రాధాన్యత రైతులకు ఇవ్వడం లేదని హరీశ్ రావు ఆరోపించారు. మీకు బీర్ల కంపెనీలు ముఖ్యమా... రైతులు ముఖ్యమా అంటే బీరు కంపెనీలే ముఖ్యం అంటున్నారని ధ్వజమెత్తారు. సంగారెడ్డి జిల్లా సింగూరు డ్యాం రిపేర్ పేరు మీద రైతులకు క్రాప్ హాలిడే ప్రకటించారని ఈ ప్రాజెక్టు కింద. 40వేల ఎకరాలకు సాగునీరు అందడం లేదన్నారు. మెదక్ జిల్లా ఘనపూర్ ఆయకట్ట కింద 30వేల ఎకరాలకు క్రాప్ హాలిడే ప్రకటించారన్నారు. ఇదే సంగారెడ్డి జిల్లాలో ఉన్న బీరు కంపెనీలకు మాత్రం ఎలాంటి ఆటంకం లేకుండా నీటి సరఫలా జరుగుతోందని ఇది మద్యం తయారీదారు ప్రభుత్వమా? లేక రైతు ప్రభుత్వమా? అని నిలదీశారు. అబ్కారీ శాఖ స్పెషల్ సీఎస్ సంగారెడ్డి జిల్లాకు వెళ్లి నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశమై రైతులకు నీటి సప్లై ఆపి బీర్ల కంపెనీలకు నీటి కొరత రాకుండా చూడండని ఆదేశించారని ఆరోపించారు.

## వైభవంగా మేడారం మహాజాతర

**మొదటిపేజీ తరువాయి** - పూజలందుకుంటున్న కోయ వీరుల చరిత్ర అది. వీరత్వమే దైవత్వంగా మారి ఆదివాసీలకు ఆరాధ్యులయ్యారు సమ్మక్క - సారక్కలు. ఆ వీర వనితల గురించి ఎంత చెప్పుకున్నా తక్కువే.ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన గిరిజన మేడారం జాతర ప్రారంభం వెనుక ఓ కథ ప్రచారంలో ఉంది. కొన్ని వందల ఏళ్ల క్రితం ప్రస్తుత మేడారం ప్రాంతాన్ని మేడరాజులు పరిపాలించేవారు. వారు కాకతీయులకు సామంతులుగా ఉండేవారు. ఐతే, మేడారానికి చెందిన కొందరు కోయదొరలు గోదావరీ తీరంలోని అడవికి వేటకు వెళ్లినప్పుడు అక్కడ ఒక పాప పులులతో ఆడుకోవడం గమనించారు. ఆ పాపను తీసుకొచ్చి మాఘశుద్ధ పౌర్ణమి రోజున ఆమెకు సమ్మక్క అని నామకరణం చేశారట. ఎప్పుడైతే ఆ పాప గ్రామంలోకి అడుగుపెట్టిందో అప్పటినుంచే అక్కడ సకల శుభాలు కలిగినట్లు చరిత్ర చెబుతోంది. తదనంతర కాలంలో సమ్మక్క, పగిడిద్ద రాజులకు వివాహం జరిగింది. ఆ దంపతులకు సారలమ్మ, నాగులమ్మ, జంపన్న అనే ముగ్గురు పిల్లలు జన్మించారు. గోవిందరాజుకు సారలమ్మను ఇచ్చి పెళ్లి చేశారు.కప్పం కట్టాలని కాకతీయరాజులు ఆదేశాలు : కొంతకాలం తర్వాత మేడారం ప్రాంతంలో కరవు కాటకాలు సంభవించి కోయగూడెం వాసులు తీవ్ర అవస్థలు పడ్డారు. ఐతే, తిండి దొరక్క అల్లాడుతున్న గిరిపుత్రులకు 'గోరు చుట్టుపై రోకటి పోటులాగా' కప్పం కట్టాలని కాకతీయరాజులు ఆదేశాలు జారీ చేశారు. దీనిని కోయదొరలు వ్యతిరేకించారు. తననే ధిక్కరిస్తున్నారనే కోపంతో కాకతీయ సామ్రాజ్యాధినేత ప్రతాపరుద్రుడు యుద్ధం ప్రకటించాడు. కరవు కాటకాలతో అల్లాడుతుంటే కప్పమెట్లా కట్టాలంటూ మొరపెట్టుకున్నా వినకుండా గిరిపుత్రులపైకి దండెత్తి వచ్చాడు. దీంతో గిరిజన ప్రజల్ని కాపాడుకునేందుకు కోయదొరలు కదన రంగంలోకి దూకారు. సమ్మక్క- సారక్కలతో పాటు పగిడిద్దరాజు, జంపన్న, నాగులమ్మ, గోవిందరాజులు కాకతీయులతో వీరోచిత పోరాటం చేశారు. గిరిజన జాతి విముక్తి కోసం కత్తిపట్టి శత్రుమూకను చీల్చి చెండాడారని కథ ప్రాచుర్యంలో ఉంది.గిరిజనులకు-కాకతీయ సేనలకు భీకర యుద్ధం : ఐతే, కాకతీయులు- వనదేవతల మధ్య ములుగు జిల్లా లక్నవరం సరస్సు వద్ద గిరిజనులకు-కాకతీయ సేనలకు భీకర యుద్ధం జరిగింది. సంప్రదాయ ఆయుధాలతో పగిడిద్ద రాజు, సారలమ్మ, నాగులమ్మ, జంపన్న, గోవింద రాజులు వీరోచితంగా పోరాడి నేలకొరిగారు. ఆ మరణ వార్త తట్టుకోలేక జంపన్న సంపెంగ



వాగులో దూకి ప్రాణాలు వదిలారు. వీరుడి ప్రాణత్యాగానికి గుర్తుగా సంపెంగ వాగు జంపన్న వాగుగా మారింది. ఈ పరిణామాలతో రగిలిపోయిన సమ్మక్క కాకతీయులు సైనికులపై కన్నెర్ర జేసింది. కాళికాదేవిలా మారి శత్రువుల శిరస్సులు ఖండించింది. చేతికందినవారిని అందినట్లే యమపురికి పంపించింది. ఆ ధాటికి తట్టుకోలేక శత్రువులు దొంగ దెబ్బతీశారు. సమ్మక్క ఒళ్లంతా గాయాలతో రక్తపు ధారలతోనే యుద్ధ భూమి నుంచి చిలుక గుట్టవైపు వెళుతూ మార్గ మధ్యలోనే అదృశ్యమైంది. సమ్మక్కను వెతుక్కుంటూ చిలుకల గుట్టకు వెళ్లిన గిరిజనులకు ఆ ప్రాంతంలో కుంకుమభరిణె రూపం కోయదొరల కంటపడినట్లు ఆదివాసీలు చెబుతారు. వీరోచితంగా పోరాడిన వీరవనితను వెన్నుపోటు పొడిచి గెలవడం నిజమైన విజయం కాదని ప్రతాపరుద్రుడు భావించాడు. పైగా యుద్ధరీతిని, యుద్ధ సమయంలో సైనికులు చేసిన తప్పిదాలను తెలుసుకున్నారు. కోయరాజులు కట్టాల్సిన కప్పాన్ని రద్దు చేసి, సమ్మక్క భక్తుడై కానుకలు సమర్పించారు. రెండేళ్లకోసారి జాతర నిర్వహించాలని ఆదేశాలు జారీ చేశారు. నాటి నుంచి ఆదివాసీల కోసం అమరులైన వనదేవతలకు రెండేళ్లకోసారి అంగరంగ వైభవంగా జాతర జరుగుతోంది.కుంకుమ భరిణెనే సమ్మక్కగా భావించి మాఘ శుద్ధ పౌర్ణమి ముందు వచ్చే బుధవారం నుంచి 4 రోజుల పాటు వనదేవతల జాతరను భక్తి శ్రద్ధలతో జరుపుకొనే సాంప్రదాయం కొనసాగుతోంది. గుడి లేకపోయినా సమ్మక్క, సారలమ్మల త్యాగాలను గుర్తించిన గూడెం ప్రజలు అమ్మవార్లను గుండెల్లో కొలువుంచి మొక్కులు చెల్లించుకుంటారు. అందుకే, పచ్చని అడవిలో జరిగే ఆ పవిత్ర జాతర జనసందోహంతో కిటకిటలాడుతుంది.

# సంపాదకీయం

## గ్రీన్‌లాండ్‌పై సైనిక చర్యకూ వెనుకాడబోం

గ్రీన్‌లాండ్‌ను పొందే విషయంలో వెనక్కి తగ్గని అమెరికా - ఐరోపా దేశాలు వ్యతిరేకించినా ఆ ద్వీపం తమకు కావాలంటున్న యూఎస్ - అవసరమైతే సైనిక చర్య చేపడుతామని స్పష్టం డెన్మార్క్ ఆధీనంలో ఉన్న గ్రీన్‌లాండ్ దక్కించుకోవడానికి అమెరికా అన్ని రకాల మార్గాలను అన్వేషిస్తోంది. ఈ క్రమంలో బుధవారం వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. అమెరికా జాతీయ భద్రతా ప్రయోజనాల దృష్ట్యా గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం తమకు అత్యంత అవసరమని పేర్కొన్నారు. అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనకాడబోమని ఆమె స్పష్టం చేశారు. గ్రీన్‌లాండ్‌అబశ్రీశ్రీ అంశం అమెరికా భద్రత విషయంలో చాలా కీలకమని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భావిస్తున్నారని చెప్పారు. ఆర్కటిక్ ప్రాంతంలో రష్యా, చైనా వంటి ప్రత్యర్థులను నిరోధించడానికి ఇది అత్యంత కీలకమన్నారు. కమాండర్ ఇన్ చీఫ్‌గా అధ్యక్షుడికి అందుబాటులో ఉన్న అన్ని మార్గాల్లో సైనిక చర్య కూడా కూడా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఆర్కటిక్ ప్రాంతంలో రష్యా, చైనా తమ సైనిక, వాణిజ్య ఉనికిని వేగంగా పెంచుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో గ్రీన్‌లాండ్ వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ప్రాంతంగా మారిందని అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు వ్యాఖ్యానించారు. ఆర్కటిక్‌లో భద్రతను బలోపేతం చేయడానికి గ్రీన్‌లాండ్‌పై నియంత్రణ అవసరమని అమెరికా భావిస్తోంది. "గ్రీన్‌లాండ్‌ను దక్కించుకోవడం అమెరికా జాతీయ భద్రతకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ప్రెసిడెంట్ ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఆర్కిటిక్ ప్రాంతంలో శత్రువులను నిరోధించడానికి ఇది ఎంతో కీలకం. ఈ విదేశీ విధాన లక్ష్యన్ని చేరుకోవడానికి అధ్యక్షుడు, ఆయన బృందం చర్చిస్తున్నారు. ఈ క్రమంలో, కమాండర్ ఇన్ చీఫ్ (అధ్యక్షుడు) అధికార పరిధిలో అమెరికా సైనిక బలగాలను ఉపయోగించే ఆప్షన్ ఆయనకు ఉంది" గ్రీన్‌లాండ్ స్వాధీనం చేసుకుంటామని అమెరికా పదే పదే చేస్తున్న వ్యాఖ్యలపై యూరోపియన్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం యూరోప్ దేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఆర్కటిక్ ప్రాంత భద్రతను ఒక దేశం నిర్ణయించలేదని, నాటో మిత్రదేశాల సహకారంతో, ఐక్యరాజ్యసమితి ఛార్టర్ సూత్రాలకు అనుగుణంగా సమిష్టిగా పరిష్కరించాల్సిందేనని స్పష్టం చేశారు. అంతేకాకుండా, గ్రీన్‌లాండ్ అనేది అక్కడి ప్రజలదని తేల్చి చెప్పారు. 'గ్రీన్‌లాండ్ అక్కడి ప్రజలది. డెన్మార్క్, గ్రీన్లాండ్‌కు సంబంధించిన అంశాలపై నిర్ణయం తీసుకునే హక్కు వారికే మాత్రమే ఉంది" - యురోపియన్ నేతలు వెనిజువెలా ప్రెసిడెంట్ నికోలాస్ మదురోను అరెస్టు చేసిన తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్‌లాండ్ స్వాధీనంపై వ్యాఖ్యలు చేయడం అంతర్జాతీయంగా చర్చకు దారితీసింది. అంతకుముందు కూడా ట్రంప్ పలు సందర్భాల్లో గ్రీన్‌లాండ్ అమెరికాకు కావాలని బహిరంగంగానే ప్రకటించారు. ఇటీవల కూడా ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణిస్తున్న సమయంలో మీడియాతో మాట్లాడిన ట్రంప్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'మాకు గ్రీన్‌లాండ్ అవసరం. ప్రస్తుతం అది అత్యంత వ్యూహాత్మక ప్రాంతం. అక్కడ రష్యా, చైనా నౌకలు విస్తృతంగా ఉన్నాయి. జాతీయ భద్రత కోణంలో గ్రీన్‌లాండ్ చాలా ముఖ్యం. డెన్మార్క్ ఒంటరిగా దీనిని నిర్వహించలేరు' అని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో యూరప్ దేశాలు కూడా తనకు మద్దతు ఇస్తున్నాయని ట్రంప్ పేర్కొనడం గమనార్హం. ట్రంప్ కామెంట్స్ తర్వాత యూరోపియన్ నేతలు స్పందించారు. ట్రంప్ మాటలకు బిన్నంగా ప్రకటన విడుదల చేశారు. ఆర్కటిక్ ప్రాంతం సైనిక, ఆర్థిక, వ్యూహాత్మకంగా ప్రాధాన్యత పెరిగిన నేపథ్యంలో గ్రీన్‌లాండ్‌పై అమెరికా వ్యాఖ్యలు అంతర్జాతీయ రాజకీయాల్లో కొత్త ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. ఇదిలా ఉండగా, ఒకవైపు అమెరికా 'సైనిక చర్య' అని హెచ్చరిస్తుండగా, మరోవైపు ఐరోపా దేశాలు 'అంతర్జాతీయ చట్టాలను' ప్రస్తావిస్తున్నాయి. ఈ వివాదం అమెరికా-ఐరోపా మధ్య ఉన్న మిత్ర బంధాన్ని బలహీనపరుస్తుందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# సంక్షమం... అభివృద్ధి... జోడెద్దులైతేనే పురోగతి!



ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్- సమీప భవిష్యత్తులోనే మూడో స్థానాన్ని అందుకోనుంది. ప్రస్తుతం మన దేశం అధిక వృద్ధి, అల్ప ద్రవ్యోల్బణంతో కూడిన అనుకూల పరిస్థితుల గుండా పయనిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక పెట్టుబడి వ్యయం చేస్తున్నందున ఈ బంగారు కాలం కొనసాగుతుంది. కాబట్టి, ఇండియా తన ఆర్థిక ప్రస్థానాన్ని సింహావలోకనం చేసుకుని 'వికసిత్ భారత్' సాధనకు ఉన్న అవకాశాలను పరిశీలించడానికి ఇదే సరైన సమయం క్రీ.శ. 1700లో ప్రపంచ జీడీపీలో 25శాతం వాటాతో భారత్ అగ్రస్థానంలో నిలవగా, 22.5శాతంతో చైనా రెండో స్థానంలో ఉండేది. అప్పట్లో బ్రిటన్, అమెరికా, జపాన్, జర్మనీల వాటా అయిదు శాతం లోపే. స్వతంత్ర భారతం సామ్యవాద సిద్ధాంతాలకు పెద్దపీట వేసి భారీ పరిశ్రమలకు అగ్ర ప్రాధాన్యమిచ్చింది. కార్మికుల అవసరం ఎక్కువగా ఉండే చిన్న పరిశ్రమలను నిర్లక్ష్యం చేసింది. విద్యావైద్యాల పట్లా అదే వైఖరిని ప్రదర్శించింది. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత మూడున్నర దశాబ్దాల వరకు ఇండియా జీడీపీ కేవలం 3.5శాతం వృద్ధి రేటునే నమోదు చేసింది. 1970దశకంలో తూర్పు ఆసియా, ఆగ్నేయాసియా దేశాలు ఆర్థిక సరళీకరణ విధానాలను చేపట్టి ముందుకు దూసుకుపోయాయి. భారత్ మాత్రం చాలా ఆలస్యంగా 1991లో అటువంటి విధానాలను చేపట్టింది. ఇక అక్కడి నుంచి భారత్ వృద్ధిరేటు 6-6.5శాతానికి పెరిగింది. 2008నాటి ఆర్థిక సంక్షభంలోనూ, ఇటీవలి కొవిడ్ సంక్షభంలోనూ భారత్ తన వృద్ధిరేటును నిలబెట్టుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతదేశ జీడీపీ 7.3 నుంచి 7.5శాతం వరకు ఉండవచ్చు. ద్రవ్యోల్బణం రెండు శాతానికి పడిపోవచ్చు. కృత్రిమ మేధలో భారీ పెట్టుబడుల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ కూడా అధిక వృద్ధిని అందుకోనుంది. ఏఐ మూలంగా ప్రపంచ సరకు వాణిజ్యం 0.9శాతం నుంచి 2.4శాతం వరకు వృద్ధిని సాధించనుంది. మన దేశంలోనూ ఆదాయపన్ను, జీఎస్టీ రేట్లలో సంస్కరణల వల్ల వస్తుసేవల వినియోగం పెరగనుంది. రిజర్వు బ్యాంకు వడ్డీరేట్లను తగ్గించి, అనేక విధానపరమైన మార్పులు చేపట్టడమూ జీడీపీ బలోపేతానికి ఊతమిస్తుంది.

ప్రైవేటు పెట్టుబడులూ ముఖ్యమే...

అమెరికా అధిక వాణిజ్య సుంకాలను విధించడంతో భారత్ తన వాణిజ్యాన్ని వైవిధ్యీకరించింది. ఇతర దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడాన్ని ముమ్మరం చేసింది. రకరకాల సరకులు, సేవలను వేర్వేరు దేశాలకు పెద్దయెత్తున ఎగుమతి చేస్తోంది. అందుకే వాణిజ్య లోటు అదుపులో ఉంది. 2026-27లో భారత్‌లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్‌డీఐలు), భారతీయ స్టాక్ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత పెట్టుబడులు(ఎఫ్ఐఐ) పెరగనున్నాయి. ఫలితంగా రూపాయి విలువ స్థిరపడుతుంది. ఇలా అధిక పెట్టుబడులు, అధిక వినియోగం వల్ల 2027లో జీడీపీ వృద్ధిరేటు 6.5శాతం నుంచి 7శాతం వరకు ఉంటుందని అంచనా. ద్రవ్యోల్బణం 4 నుంచి 4.5 శాతంగానే ఉండవచ్చు. 2047నాటికి దేశాన్ని సుసంపన్నంగా నిలపాలని ప్రభుత్వం ఆశిస్తోంది. ఆ 'వికసిత్ భారత్' స్వప్నం సాకారమవ్వాలంటే జీడీపీ వృద్ధిరేటు 7-8 శాతాన్ని అందుకోవాలి. ప్రస్తుతం 30-31 శాతంగా ఉన్న పెట్టుబడుల రేటు 34-35 శాతానికి పెరగాలి. పొదుపు, మదుపును ఇతోధికం చేసుకోవాలి. దేశంలో స్థూల పెట్టుబడులు పెరగడానికి ప్రైవేటురంగ మదుపూ ముఖ్యమే. ప్రస్తుతం అనేక ప్రైవేటు కంపెనీలు రుణ భారం వదిలించుకుని, చేతిలోని నగదును బాగా పెంచుకున్నాయి. కాబట్టి, వాటి పెట్టుబడులు పెరిగే అవకాశముంది. నిరుడు ఏప్రిల్-డిసెంబరు కాలంలో ప్రైవేటు రంగం చేసిన పెట్టుబడి ప్రతిపాదనలు గడచిన దశాబ్దంలోనే అత్యధికంగా రూ.26.6లక్షల కోట్లకు చేరుకున్నాయని 'సీఎంఐఈ' వెల్లడించింది. అందులో 25శాతం వాటాను ఆంధ్రప్రదేశ్ దక్కించుకుంది. ఆ తదుపరి స్థానాల్లో ఒడిశా(13.1శాతం), మహారాష్ట్ర(12.8), తెలంగాణ(10శాతం) నిలిచాయి. కేంద్ర ప్రభుత్వం ఆదాయపన్ను, జీఎస్టీ సంస్కరణలతోపాటు కార్మిక కోడ్‌లను, నాణ్యతా ప్రమాణాలను తీసుకొచ్చింది. బీమా రంగంలో నూరు శాతం ఎఫ్‌డీఐలనూ, అణుశక్తి రంగంలో ప్రైవేటు పెట్టుబడులనూ అనుమతించింది. వ్యాపార సౌలభ్యాన్ని పెంచింది. సెబీలోనూ సంస్కరణలు తీసుకొచ్చింది. ఇవన్నీ ప్రైవేటు పెట్టుబడులు పెరగడానికి ఊతమిచ్చేవే. అందుకే భారత్‌లో గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి.

రాష్ట్రాలపై సమ బాధ్యత...

కేంద్ర ప్రభుత్వం పరిశోధన, అభివృద్ధి, నవీకరణలను ప్రోత్సహించడానికి లక్ష రూపాయల నిధిని ఏర్పాటుచేసింది. దీనివల్ల కృత్రిమ మేధ(ఏఐ), బయోటెక్, డీప్‌టెక్ రంగాల్లో ప్రైవేటు పెట్టుబడులకు ఊతం లభిస్తుంది. నగరాలూ పట్టణాల్లో రహదారులు ఫ్లైఓవర్లు వంటి మౌలిక వసతుల నిర్మాణం జీడీపీ వృద్ధికి ఊతమిస్తుంది. మహిళా భాగస్వామ్యమూ దేశార్థికానికి తోడవుతుంది. మేకిన్ ఇండియా, పీఎల్ఐ పథకాలు దేశార్థికంలో సేద్యరంగం వాటాను తగ్గించి, పరిశ్రమల వాటా పెరగడానికి తోడ్పడతాయి. ప్రస్తుతం జీడీపీలో 17శాతంగా ఉన్న పారిశ్రామిక రంగం వాటాను 25శాతానికి పెంచడానికి ఆత్మనిర్భర్, స్వదేశీ విధానాలు ప్రాధాన్యమిస్తున్నాయి. ఈ క్రమంలో 2045 నాటికి ప్రపంచ జీడీపీలో భారత్ వాటా 25శాతానికి చేరుతుందన్న అంచనాలు వినవస్తున్నాయి. చాలా రాష్ట్రాలు కూడా తమ జీడీపీనీ, ప్రజల తలసరి ఆదాయాలనూ పెంచడానికి కంకణం కట్టుకోవడం శుభ పరిణామం. అయితే, కొన్ని రాష్ట్రాలు ఉచితాలకు పెద్దపీట వేసి... విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పన వంటి రంగాలను అలక్ష్యం చేస్తున్నాయి. సంక్షమానికీ, అభివృద్ధికీ సమ ప్రాధాన్యమివ్వాలని ఈ రాష్ట్రాలు గుర్తించాలి. జీడీపీ పెంపునకు కేంద్రం చేపట్టిన విధానాలు ఫలించాలంటే, రాష్ట్రాలు సైతం సమ బాధ్యత తీసుకోవాలి.

# భారత క్రీడా రంగానికి 'క్రికెట్ గ్రహణం



భారత క్రీడా రంగానికి 'క్రికెట్ గ్రహణం పట్టుకున్నది. ఈ ఒక్క ఆటకు ఉన్న క్రేజ్.. దేశంలో ఇతర క్రీడల అస్తిత్వాన్నే ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. పత్రికలు, న్యూస్ టీవీ చానల్స్, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ చానల్స్.. సోషల్ మీడియా.. దశాబ్దాల కాలంగా ఏ వేదిక చూసినా.. క్రికెట్ జపమే తప్పా.. ఇతర ఆటలకు కనీస స్థానం దక్కడం లేదు. కార్పొరేట్ మార్కెటింగ్ మాయాజాలం వల్ల భారతదేశ 140 కోట్ల జనాభాలో అధిక శాతం ఉన్న యూత్ లో క్రికెట్ కే క్రేజ్ ఎక్కువగా ఉంటున్నది. బ్యాడ్మింటన్, టెన్నిస్, చెస్, ఫుట్ బాల్ వంటి క్రీడలకు ఇప్పుడిప్పుడే దేశంలో కాస్త ఆదరణ దక్కుతున్నా.. ప్రపంచవ్యాప్తంగా ఆ ఆటలకు ఉన్న ఆదరణతో పోల్చుకుంటే చాలా తక్కువ. ఈ స్థితి నుంచి బయట పడాలంటే ఇంకో అర శతాబ్దం పట్టేలా ఉన్నది.

హక్కుల అణచివేతపై.. ప్రశ్నిస్తున్న గొంతులు - రాఘవ

### డజను దేశాలకే ఐసీసీ పూర్తిస్థాయి సభ్యత్వం

దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక భారత్ లో హాకీ, ఫుట్ బాల్ కు కూడా కాస్త ఆదరణ ఉండేది. అయితే 1983లో కపిల్ దేవ్ సారథ్యంలోని భారత జట్టు వరల్డ్ కప్ గెలిచాక.. ఇక్కడ క్రీడారంగం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. క్రికెట్ కు ఫుల్ క్రేజ్ ఏర్పడి క్రికెటర్లు 'దేవుళ్లు'గా మారిపోయారు. మార్కెటింగ్ మాయాజాలంలోని వెలుగు జిలుగుల వెనక.. ఇతర క్రీడలు చీకట్లో ఉండిపోయాయి. అసలు ప్రపంచవ్యాప్తంగా క్రికెట్ ఆడే దేశాల సంఖ్య చాలా తక్కువ. ప్రపంచవ్యాప్తంగా 200కు పైగా దేశాలు ఉంటే.. ఐసీసీలో పూర్తిస్థాయి సభ్యత్వం కలిగినవి డజను దేశాలు మాత్రమే. అంటే ఇతర దేశాల్లో క్రికెట్ కు ఏ మేరకు ఆదరణ ఉన్నదో అర్థం చేసుకోవచ్చు.

### గ్రూప్-2 తీర్పు చరిత్రాత్మకం..

### ఇతర క్రీడలకు ప్రోత్సాహం కరువు..

క్రికెట్ మోజులో ఇతర క్రీడలకు లభించాల్సినంత ప్రోత్సాహం లభించడం లేదు. ఫుట్ బాల్ అసోసియేషన్ అయిన ఫిఫాలో 211 దేశాలకు సభ్యత్వముండగా.. అందులో భారత ర్యాంక్ 142. ఇప్పటికీ ప్రపంచకప్ నకు అర్హత సాధించలేకపోతున్నది. మరోవైపు ప్రతి నాలుగేళ్లకోసారి వచ్చే ఒలింపిక్స్ లో చైనా, అమెరికాలు పతకాల పంట పండిస్తే.. ఒకటీ, రెండు మెడల్స్ తోనే ఇండియా సరిపెట్టుకోవాల్సి వస్తున్నది. ఏ క్రీడాకారుడైనా వ్యక్తిగత కృషితో పతకం తెస్తే.. దేశమంతా పండుగ చేసుకోవాల్సిన పరిస్థితి ఉన్నది. టెన్నిస్, షటిల్, బ్యాడ్మింటన్ వంటి ఆటల్లో సైనా నెహ్వాల్, పీవీ సింధు, సానియా మిర్జా, పుల్లెల గోపీ చంద్ వంటి వారు అంతర్జాతీయ స్థాయిలో మెరిసినా.. అవి వ్యక్తిగత విజయాలే తప్పా.. వ్యవస్థాగత విజయాలు కావనేది అందరికీ తెలిసిందే. క్రికెట్ ఉన్న మీడియా కవరేజీలో కనీసం పది శాతం కూడా ఇతర క్రీడలకు దక్కడం లేదు. ఈక్రికెట్ మేనియాలో జాతీయ క్రీడగా చెప్పుకుంటూ.. ఎన్నో స్వర్ణ పతకాలు సాధించిన హాకీ సైతం ప్రస్తుతం ఉనికి కోసం పోరాడాల్సిన పరిస్థితి నెలకొన్నది.

### అటు మౌనం.. ఇటు దూకుడు.. రెండూ ప్రమాదమే!

### కార్పొరేట్ స్పాన్సర్... ప్రధాన కారణం

భారతదేశంలో ఇతర క్రీడల వెనకబాటుకు ప్రధాన కారణం కార్పొరేట్ స్పాన్సర్స్ షిప్స్ అనేది విశ్లేషకుల అభిప్రాయం. క్రికెట్ మ్యాచ్ జరుగుతుంటే టీవీల్లో వచ్చే రేటింగ్స్, యాడ్స్ ద్వారా వచ్చే పబ్లిసిటీ కార్పొరేట్ సంస్థలను ఆకర్షిస్తుంది. దీంతో కంపెనీలు తమ ప్రధాన ప్రచార వనరుగా క్రికెట్, క్రికెటర్లనే ఎంచుకుంటున్నాయి. దీంతో ఇతర క్రీడలకు నిధుల కొరత ఏర్పడుతున్నది. ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్ వంటి క్రీడల్లో గ్రామీణ క్రీడాకారులకు అపారమైన ప్రతిభ ఉన్నా.. సరైన శిక్షణ, పౌష్టికాహారం లేక.. వారు అంతర్జాతీయస్థాయికి ఎదగలేక మరుగునపడిపోతున్నారు.

### ఆరావళి పర్వత శ్రేణులు.. మన అంతరాత్మకు పరీక్ష

### కచ్చితంగా మారాల్సిందే..

క్రికెట్ ను ఆదరించడం తప్పు కాదు. అయితే క్రికెట్ మాత్రమే ఆట అనుకోవడం తప్పిదమే అవుతుంది. భారత్ నిజంగా క్రీడా శక్తిగా మారాలంటే విధానపరమైన మార్పులు అవసరం. పాఠశాల స్థాయి నుంచే అన్ని క్రీడలకు సమ ప్రాధాన్యమివ్వాలి. స్థానికస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలి. క్రీడాకారులకు ఆర్థిక భద్రత కల్పించాలి. మీడియా సైతం బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి. ఇవన్నీ కలిస్తేనే భారత క్రీడా రంగంలో మార్పు వస్తుంది. క్రికెట్ తోపాటు హాకీ, ఫుట్ బాల్, అథ్లెటిక్స్, ఇతర క్రీడలు కూడా తమ స్థానాన్ని సంపాదించుకోగలుగుతాయి. అప్పుడే భారత్ క్రికెట్ కింగ్ గా మాత్రమే కాకుండా నిజమైన క్రీడాదేశంగా ఎదుగుతుంది.

# హక్కుల అణచివేతపై.. ప్రశ్నిస్తున్న గొంతులు - రాఘవ

రాజ్యాంగం కల్పించిన కనీస ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతోంది. ప్రశ్నించిన వారిని నిరంకుశ చట్టాల కింద అరెస్టు చేస్తున్నారు. ప్రజలహక్కుల కోసం పోరాడే వారిని జైళ్లలో నిర్బంధిస్తున్నారు.

హక్కుల అణచివేతపై.. ప్రశ్నిస్తున్న గొంతులు - రాఘవ

రాజ్యాంగం కల్పించిన కనీస ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతోంది. ప్రశ్నించిన వారిని నిరంకుశ చట్టాల కింద అరెస్టు చేస్తున్నారు. ప్రజలహక్కుల కోసం పోరాడే వారిని జైళ్లలో నిర్బంధిస్తున్నారు. ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతోంది. ఈ దేశాన్ని లౌకిక, ప్రజాతంత్ర రాజ్యంగా నిర్మించి, పరిరక్షించుకోవాలంటే, ప్రజాతంత్ర వాదులంతా పౌర, ప్రజాస్వామిక హక్కుల అణచివేతకు వ్యతిరేకంగా గొంతెత్త వలసిన సమయం ఆసన్నమైంది. ఎన్నికల సంఘాన్ని కేంద్రప్రభుత్వం తన గుప్పెట్లో పెట్టుకుని, 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ల(ఎస్ ఐ ఆర్) పేరుతో తమకు ఇష్టం లేని వారి ఓటు హక్కును తొలగించేస్తోంది. 'మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం' పేరులో గాంధీజీ పేరును తొలగించేశారు. జాతిపితని చంపిన గాడ్సేను దేశభక్తుడిగా కేంద్రంలోని పాలకపార్టీ సోదర సంస్థ భజరంగ్ నేతలు కొనియాడుతున్నారు. దేశంలో రాజ్యాంగాన్ని అనుసరించి కాకుండా, ఆర్ ఎస్ ఎష్ ఆలోచనకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నారు.

### వేలాదిగా విచారణకు నోచుకోకుండా..

వివిధ రాష్ట్రాల్లో అనేక మంది ఖైదీలు విచారణకు నోచుకోకుండా, కనీసం బెయిల్ దొరక్కుండా, ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్నారు. పార్కిన్ సన్ తో బాధపడుతూ, స్ట్రా గ్లాసుక్కూ డా నోచుకోని స్టాన్ స్వామి జైల్లోనే మరణించాడు. బీమా కోరే గాన్ కేసులో అరెస్టయిన ప్రజాన్యాయవాది సురేంద్ర గాడ్గింగ్ పోలీసు కస్టడీలో ఉండగానే గుండెపోటుకు గురయినా, బెయిల్ ఇవ్వకుండా ఏడేళ్ళకు పైగా జైల్లోనే నిర్బంధించారు. తొంభైశాతం వికలాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబాను అయిదు సంవత్సరాలకు పైగా జైల్లో నిర్బంధించారు. నిర్దోషిగా విడుదలైనప్పటికీ, జైల్లో పెట్టిన బాధల వల్ల ఆరు నెలలకే ఆయన మృతి చెందారు. జేఎన్ యూ విద్యార్థి నాయకుడు ఉమర్ ఖలీద్ కూడా అయిదు సంవత్సరాలుగా బెయిల్ దొరకకుండా జైల్లోనే ఉన్నాడు. ప్రభుత్వ వాదనలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని, ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్న అనేక మంది ఖైదీలకు బెయిల్ ఇవ్వడానికి న్యాయస్థానాలు నిరాకరిస్తున్నాయి.




అటు మౌనం.. ఇటు దూకుడు.. రెండూ ప్రమాదమే!

### కార్టూన్‌లు వేస్తే అరెస్టు

ఉత్తర్ ప్రదేశ్ లోని ఉన్నవ్ గ్రామంలో పదిహేడేళ్ల బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారం చేసిన బీజేపీ ఎమ్మెల్యే కులదీప్ సింగ్ సెగార్ కు ట్రయల్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఇతనికి మాత్రం ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయ వ్యవస్థ పరువు నిలబెట్టు కోవడానికి సుప్రీం కోర్టు అతని బెయిల్ ను రద్దు చేసింది. ప్రధాన మంత్రిపైన వ్యంగ్య చిత్రం వేసిన ఒక కార్టూనిస్టును కూడా అరెస్టు చేసి, బెయిల్ ఇవ్వకుండా జైల్లో పెట్టారు. న్యాయస్థానాలు ఎంత స్వతంత్రంగా వ్యవహరిస్తున్నాయో వీటిని బట్టి అర్థమవుతోంది. అడవుల నుంచి ఆదివాసీలను తరిమేస్తున్న కేంద్ర ప్రభుత్వం, దేశంలోని అడవులు, కొండలు, గనులు వంటి సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పగించేస్తోంది. మైనింగ్ జరుపుతున్న కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ఆదివాసీలపై పోలీసు బలగాలతో విరుచుకుపడుతోంది. ఈ దుర్మార్గాన్ని వ్యతిరేకిస్తున్న మావోయిస్టుల తలలకు వెలకడుతూ, 'కగార్ణ పేరుతో వారిని చంపేస్తోంది. మావోయిస్టులతో చర్చలు జరపండని పౌర, ప్రజాస్వామిక వాదులు చేసిన విజ్ఞప్తులను పెడచెవిన పెడుతోంది. ఇప్పటికే వందలాది మందిని చంపేసిన కేంద్ర ప్రభుత్వం, జనవరి చివరి కల్లా మావోయిస్టులను తుడిచివేస్తామని డెడ్ లైన్ కూడా పెట్టింది.

ఆరావళి పర్వత శ్రేణులు.. మన అంతరాత్మకు పరీక్ష

### ప్రభుత్వాలే రియల్ ఎస్టేట్‌గా మారితే..

ఆంధ్రప్రదేశ్ లో పరిస్థితుల ఇందుకు ఏమాత్రం భిన్నంగా లేవు. ప్రభుత్వ భూములను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా అప్పగించేస్తున్నారు. అమరావతిలో వ్యవసాయ భూములనే కాకుండా, ఇళ్లను కూడా స్వాధీనం చేసుకుని, రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఒడిగట్టింది. దీంతో భూములు కోల్పోయిన అన్నదాతలు గుండెపగిలి చచ్చిపోతున్నారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వాలపై ప్రజల్లో అసంతృప్తి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ అసమ్మతిని అణచివేయడానికి దేశంలో ఉన్న హక్కుల కార్యకర్తలను, మేధావులను, రచయితలను, జర్నలిస్టులను, కళాకారులను ఏళ్ల తరబడి నిర్బంధిస్తోంది. 'ఉపా' చట్టానికి మరింత పదును పెట్టి ప్రయోగిస్తోంది. రాజకీయ ప్రత్యర్థులపైన ఎన్ ఐ ఏ, సీబీఐ, ఈడి వంటి దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోంది.

### గొంతెత్తవలసిన సమయం

ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రాథమిక హక్కులకు ఇలా భంగం వాటిల్లుతోంది. ఈ దేశాన్ని లౌకిక, ప్రజాతంత్ర రాజ్యంగా నిర్మించి, పరిరక్షించుకోవాలంటే, ప్రజాతంత్ర వాదులంతా పౌర, ప్రజాస్వామిక హక్కుల అణచివేతకు వ్యతిరేకంగా గొంతెత్త వలసిన సమయం ఆసన్నమైంది. ఈ నేపథ్యంలో తిరుపతిలోని గంధమనేని శివయ్య భవన్ లో ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం రాష్ట్ర మహాసభలకు సన్నద్ధమవుతున్నారు. ఈ సభల్లో రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్, పౌరహక్కుల నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్ , సామాజిక ఉద్యమకారిణి బేలాబాటియా, ప్రముఖ గాంధేయవాది హిమాంశుకుమార్ తదితరులు పాల్గొననున్నారు.

## స్టాక్ మార్కెట్ పతనమైనా పతంజలికి లాభాలు ఇన్వెస్టర్లను ధనవంతులను చేసింది!




స్టాక్ మార్కెట్లో మొత్తం పెట్టుబడిదారులు మూడు రోజుల్లో నష్టాలను చవిచూడగా, మరోవైపు పతంజలి తన పెట్టుబడిదారులకు 1,000 కోట్ల రూపాయలకు పైగా సంపాదించిపెట్టింది. రాబోయే రోజుల్లో పతంజలి షేర్లు మరింత తగ్గవచ్చని నిపుణులు భావిస్తున్నారు. క్షీణిస్తున్న స్టాక్ మార్కెట్లో పతంజలి ఫుడ్స్ షేర్లు ఎలా పనిచేశాయో తెలుసుకుందాం. స్టాక్ మార్కెట్ స్థిరమైన క్షీణతను ఎదుర్కొంటున్నప్పటికీ గత వారం వరుసగా మూడు ట్రేడింగ్ రోజులు పతంజలి ఫుడ్స్ షేర్లు లాభాలను ఆర్జించాయి. ముఖ్యంగా మూడు ట్రేడింగ్ రోజులలో కంపెనీ షేర్లు సుమారు 2 శాతం పెరిగాయి. సెన్సెక్స్, నిఫ్టీ 0.70 శాతం క్షీణించాయి. స్టాక్ మార్కెట్లో మొత్తం పెట్టుబడిదారులు మూడు రోజుల్లో నష్టాలను చవిచూడగా, మరోవైపు పతంజలి తన పెట్టుబడిదారులకు 1,000 కోట్ల రూపాయలకు పైగా సంపాదించిపెట్టింది. రాబోయే రోజుల్లో పతంజలి షేర్లు మరింత తగ్గవచ్చని నిపుణులు భావిస్తున్నారు. క్షీణిస్తున్న స్టాక్ మార్కెట్లో పతంజలి ఫుడ్స్ షేర్లు ఎలా పనిచేశాయో తెలుసుకుందాం.

**పతంజలి షేర్లు పెరిగాయి:**


గత వారం చివరి మూడు ట్రేడింగ్ రోజుల్లో పతంజలి ఫుడ్స్ షేర్లు బాగా పెరిగాయి. జనవరి 20న కంపెనీ స్టాక్ రూ.502 వద్ద పడిపోయిందని డేటా చూపిస్తుంది. ఆ తర్వాత జనవరి 21, 22, 23 తేదీల్లో కంపెనీ షేర్లు లాభాలను ఆర్జించి రూ.511.80 వద్ద ముగిశాయి. అయితే శుక్రవారం కంపెనీ స్టాక్ రూ.515 గరిష్ట స్థాయికి చేరుకుంది. స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ షేర్లు స్వల్ప లాభంతో ముగిశాయి.వరుసగా మూడు ట్రేడింగ్ రోజులు లాభాలు ఆర్జించడంతో కంపెనీ వాల్యుయేషన్ పెరిగింది. జనవరి 20న కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.54,608.98 కోట్లకు చేరుకుందని డేటా చూపిస్తుంది. జనవరి 23న అది పెరిగింది. స్టాక్ మార్కెట్ ముగిసే సమయానికి కంపెనీ వాల్యుయేషన్ రూ.55,675.05 కోట్లకు చేరుకుంది. అంటే మూడు రోజుల్లో కంపెనీ వాల్యుయేషన్ రూ.1,066.07 కోట్లు పెరిగింది. ఈ ట్రేడింగ్ రోజుల్లో సెన్సెక్స్, నిఫ్టీ గణనీయమైన క్షీణతను చవిచూశాయి. జనవరి 20న సెన్సెక్స్ 82,180.47 పాయింట్ల వద్ద ఉంది, జనవరి 23న 81,537.70కి పడిపోయిందని డేటా చూపిస్తుంది. అంటే ఈ కాలంలో సెన్సెక్స్ 0.78 శాతం క్షీణించింది. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ ప్రధాన సూచిక అయిన నిఫ్టీ, జనవరి 20న 25,232.50 వద్ద ఉంది. జనవరి 23న 0.73 శాతం తగ్గి 25,048.65 వద్ద ముగిసింది.

## చిన్న వ్యాపారులకు పెద్ద ఆఫర్ ఇస్తున్న అమెజాన్.. అదేంటో తెలుసా..




వ్యాపారులకు అమెజాన్ బిజినెస్ ఆఫర్ అందిస్తోంది. ఇంటి నుంచి పని చేస్తూ తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించుకునేందుకు అమెజాన్ చిన్న వ్యాపారులకు తోడ్పాటును అందిస్తోంది. ఇలాంటి వారి కోసం అమెజాన్ ఒక పెద్ద ఆఫర్ తో.. మీరు సొంతంగా వస్తువులను ఉత్పత్తి చేయడానికి స్థానికంగా ఉన్న వినియోగదారులకు మీ ఉత్పత్తులను అందుబాటులో ఉంచుతున్నారా లేదా సొంతంగా ఈ--కామర్స్ విధానంలో వస్తువుల, సేవలను కొనుగోలు చేయటం అమ్మకాలు జరపటం వంటి కార్యకలాపాలు చేస్తుంటారా ఇలాంటి వారి కోసం అమెజాన్ ఒక పెద్ద ఆఫర్ తో ముందుకు వచ్చింది. ఈ కామర్స్ బిజినెస్ లోని ఇండిపెండెంట్ విక్రేతలకు సరికొత్త అవకాశాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. ఎలాంటి కోడింగ్ పరిజ్ఞానం లేక పోయినా సొంతంగా ఎవరికి వారు స్వంత వెబ్ సైట్లు ఉచితంగా తయారు చేసుకుని విలు కల్పించింది. ఇందుకోసం 'స్మార్ట్ బిజ్' అనే టూల్ ను అందుబాటులోకి తీసుకుని వచ్చింది. దీని ద్వారా వస్తు, సేవల విక్రేతలు తమ తమ ఉత్పత్తులను నేరుగా వినియోగదారులకు విక్రయించేందుకు ప్రత్యేక వెబ్ సైట్ ను రూపొందించుకోవచ్చు. కరోనా తరువాత చాలా మంది ఇంటి నుంచి పని చేయటం ప్రారంభించారు. చేతి వృత్తి కళాకారులు పలు రకాల వస్తువులను తయారు చేస్తున్నారు. పెయింటింగ్స్ నుంచి ఆహారపదార్థాల వరకు చాలా మంది స్థానిక బ్రాండ్స్ తో పరిమితమైన ప్రాంతానికే తమ తమ కార్యకలాపాలను కొనసాగిస్తున్నారు. ఇప్పుడు ఇలాంటి వారు తమ పరిధిని విస్తరించటానికి ముఖ్యంగా స్టార్ట్ అప్ తో ముందుకు వచ్చే వారికి మేలు జరిగే అవకాశం ఉందని మేకెట్ వర్గాలు భావిస్తున్నాయి. ఏం ఎస్ ఎం ఈ లతో పాటు చిన్న చిన్న వ్యాపారులు డైరెక్ట్--టు--కస్టమర్ (d2a) మోడల్ తోకి ప్రవేశించే అవకాశం కలుగుతుంది. ఇది మంచి సేవలు బాటుగా ఉంటుంది. వెబ్ సైట్లు హోస్టింగ్, పేమెంట్లు , వస్తువుల ఆర్డర్ల నిర్వహణతో పాటు కీలకమైన లాజిస్టిక్ సపోర్ట్ దొరుకుతుంది.

## మతిపోగొట్టే బిజినెస్ ఐడియా.. వీటిని సాగు చేస్తే ఇంత లాభమా? లక్షల్లో ఆదాయం



జాతీయ మిషన్ కింద చిన్న రైతులకు మొక్కకు రూ.120 వరకు సబ్సిడీ లభిస్తుంది. సాగు ఖర్చులో 50 శాతం వరకు ప్రభుత్వం సహాయం అందిస్తుంది. దీనిని మూడు వార్షిక వాయిదాలలో చెల్లిస్తారు. ఫ్లైవుడ్ తయారీ, హస్తకళలు, గృహాలంకరణ, ఇథనాల్.. పెరుగుతున్న ధరలను ఎదుర్కొంటూ అదనపు ఆదాయం ఎలా సంపాదించాలో ఆలోచిస్తున్నారా? మీరు కష్టపడి పనిచేయడానికి సిద్ధంగా ఉంటే వ్యవసాయం దీనికి ఉత్తమ మార్గం. వెదురు సాగు కేవలం వాతావరణానికి అత్యంత అనుకూలమైన పంటలలో ఒకటి. అలాగే ఒకసారి నాటిన తర్వాత దీర్ఘకాలిక ఆదాయాన్ని అందిస్తుంది. పేపర్ మిల్లులు, ఫర్నిచర్ పరిశ్రమ, అగర్బత్తి తయారీ వంటి అనేక రంగాలలో వెదురుకు భారీ డిమాండ్ ఉంది.

**వెదురు సాగు -- లాభం ఎలా పొందాలి**

ఒక ఎకరంలో 500 వెదురు మొలకలను నాటవచ్చు. ఒక్కో మొలక ధర నాణ్యతను బట్టి రూ.25 నుండి రూ.100 వరకు ఉంటుంది. మొదటి సంవత్సరం మొలకల కొనుగోలు, ఎరువులు, నీటిపారుదల, భూమి తయారీకి దాదాపు రూ.2.16 లక్షలు ఖర్చవుతుంది. ఐదు సంవత్సరాలలో మొత్తం ఖర్చు దాదాపు రూ. 5.84 లక్షలు అవుతుంది. ఈ ఖర్చులలో చాలా వరకు ఒకేసారి ఉంటాయి. వెదురు మొలకలు కోతకు సిద్ధంగా ఉండటానికి దాదాపు ఐదు సంవత్సరాలు పడుతుంది. మీరు 500 వెదురు మొలకలను నాటినప్పటికీ, ఐదు సంవత్సరాల తర్వాత అవి 25,000 నుండి 35,000 వరకు పెరుగుతాయి. ఒక వెదురు సగటు ధర రూ.50కి అమ్మితే, అది రూ.15 లక్షల ఆదాయాన్ని ఇస్తుంది. ఖర్చును భరించిన తర్వాత, ఐదు సంవత్సరాలలో దాదాపు రూ.9.16 లక్షల లాభాన్ని ఇస్తుంది. మొదటి పంట తర్వాత ఆదాయం మళ్ళీ పెరుగుతుంది. తదుపరిసారి ఒక ఎకరం నుండి 50,000 నుండి లక్ష వెదురు రెమ్మలను పొందే అవకాశం ఉంది.

# భారత్ కు కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ..

## కెనడాకు వచ్చిన అతిపెద్ద ప్రమాదం ఏమిటి



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపుల కారణంగా కెనడా కొత్త దారులు వెతుకుతోంది. ఏకంగా తన విదేశాంగ విధానంలో పెద్ద మార్పు చేయాల్సి వచ్చింది. కెనడా ఇప్పుడు భారతదేశాన్ని తన కీలక వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామిగా చూస్తోంది. ఈ నేపథ్యంలోనే కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ త్వరలో భారతదేశాన్ని సందర్శించవచ్చని తెలుస్తోంది.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బెదిరింపుల కారణంగా కెనడా కొత్త దారులు వెతుకుతోంది. ఏకంగా తన విదేశాంగ విధానంలో పెద్ద మార్పు చేయాల్సి వచ్చింది. కెనడా ఇప్పుడు భారతదేశాన్ని తన కీలక వ్యూహాత్మక, ఆర్థిక భాగస్వామిగా చూస్తోంది. ఈ నేపథ్యంలోనే కెనడా ప్రధానమంత్రి మార్క్ కార్నీ త్వరలో భారతదేశాన్ని సందర్శించవచ్చని తెలుస్తోంది. రెండు సంవత్సరాలకు పైగా సంబంధాలు దెబ్బతిన్న తర్వాత, కెనడా ప్రధానమంత్రి ప్రతిపాదిత పర్యటన రెండు దేశాల మధ్య వాణిజ్యాన్ని వేగంగా పెంచడం లక్ష్యంగా పెట్టుకున్నారు. 'జస్టిన్ ట్రూడో యుగం' దౌత్యపరమైన చేదు జ్ఞాపకాలను మిగిల్చింది. తాజాగా ట్రంప్ రక్షణవాద విధానాలతో కెనడా సార్వభౌమత్వాన్ని రక్షించడానికి చేసిన ప్రయత్నంలో ఇది ఒక భాగం.

ఫిబ్రవరి 1న భారత బడ్జెట్ సమర్పించిన తర్వాత, బహుశా మార్చి మొదటి వారంలో కెనడా ప్రధాని పర్యటన ఉండే అవకాశం ఉందని భారత హైకమిషనర్ దినేష్ పట్నాయక్ తెలిపారు. ప్రధానమంత్రి నేతృత్వంలోని కెనడా ప్రతినిధి బృందం యురేనియం, ఇంధనం, ఖనిజాలు, కృత్రిమ మేధస్సు పై కీలక ఒప్పందాలపై సంతకం చేస్తారని వెల్లడించారు. ట్రంప్ విధించిన అధిక సుంకాల భారాన్ని ఎదుర్కొంటున్న భారతదేశానికి కూడా ఈ పరిస్థితి ప్రయోజనకరంగా ఉంటుంది. ముఖ్యంగా భారతదేశం ఇటీవల యూరోపియన్ యూనియన్ తో ఒక ప్రధాన వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసినందున, కెనడా మొగ్గు భారతదేశానికి బోనస్ గా భావిస్తున్నారు. భారతదేశం 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్, భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సుదీర్ఘ చర్చలు జరిపారు. కృత్రిమ మేధస్సు, ఆర్థిక భాగస్వామ్యాలను బలోపేతం చేయడం గురించి ఇద్దరు నాయకులు చర్చించారు. ట్రంప్ బెదిరింపులకు కెనడా భయపడదని, రాబోయే 10 సంవత్సరాలలో అమెరికాయేతర ఎగుమతులను రెట్టింపు చేస్తుందని కెనడా విదేశాంగ మంత్రి అనితా ఆనంద్ స్పష్టం చేశారు. అందుకే కెనడా ప్రధానమంత్రి చైనాను సందర్శించారని, ఇప్పుడు భారతదేశాన్ని సందర్శిస్తున్నారని, తద్వారా కెనడా ఏ ఒక్క దేశంపై పూర్తిగా ఆధారపడదని ఆమె అన్నారు.


ఈ పరిణామానికి మూల కారణం ఉత్తర అమెరికాలో పెరుగుతున్న వాణిజ్య ఉద్రిక్తతలు. కెనడా -- చైనా ఎగుమతులకు ప్రవేశ ద్వారంగా మారితే కెనడా వస్తువులపై 100% సుంకం విధిస్తామని అధ్యక్షుడు ట్రంప్ బెదిరించారు. ఆహార వాణిజ్య రాయితీలకు బదులుగా ఏటా 49,000 చైనీస్ ఎలక్ట్రిక్ వాహనాలను అనుమతించడానికి కెనడా ఒప్పందం కుదుర్చుకున్న తర్వాత ఈ హెచ్చరిక వచ్చింది. భారతదేశం -- కెనడా రెండూ ట్రంప్ ప్రభుత్వం నుండి ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. భారతదేశం 50% సుంకాన్ని, కెనడా 35% సుంకాన్ని ఎదుర్కొంటున్నాయి. ఈ ఒత్తిడి రెండు దేశాలను 2030 నాటికి ద్వైపాక్షిక వాణిజ్యాన్ని 50 బిలియన్ డాలర్లకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్న సమగ్ర ఆర్థిక భాగస్వామ్య ఒప్పందం (జఇభాగా) వైపు నెట్టివేసింది. కెనడాలో ఈ మార్పు వాణిజ్యానికే పరిమితం కాలేదు, జాతీయ మనుగడ గురించి కూడా ఆందోళనలను రేకెత్తిస్తోంది. ట్రంప్ కెనడాను యునైటెడ్ స్టేట్స్ లో భాగంగా "51వ రాష్ట్రం"గా పదేపదే ప్రస్తావించారు. ఇది అక్కడ భయానక వాతావరణాన్ని సృష్టిస్తోంది. కెనడియన్ సైన్యం ఖా దండయాత్రకు నమూనాలను కూడా సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. అయితే, నిజమైన ముప్పు సైనిక చర్య కాదు, ఆర్థిక బలవంతం, కెనడాలోని నీరు, శక్తి , ఖనిజాలను యాక్సెస్ చేయాలనే ఖా వ్యూహం పన్నుతున్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. కెనడా కొత్త వ్యూహం భారతదేశం చైనా కంటే దీర్ఘకాలికంగా మరింత స్థిరమైన, ప్రజాస్వామ్య భాగస్వామిగా చూస్తుంది. ఇంకా, భారతదేశంతో రక్షణ సంబంధాలను విస్తరించడం వల్ల అమెరికా ఆధిపత్యాన్ని సమతుల్యం చేయవచ్చు. 2025 ఆగస్టులో రాయబారులను తిరిగి ఇచ్చేయడం, దౌత్య సిబ్బందిని పెంచడం అనే ఒప్పందం, ఖలిస్తానీ వేర్పాటువాద నాయకుడి హత్యపై వివాదాన్ని వెనుకకు నెట్టి, రెండు దేశాలు ముందుకు సాగడానికి సిద్ధంగా ఉన్నాయని సూచిస్తుంది. కీలకమైన ఖనిజాలు, యురేనియం, లపై ఒప్పందాలను చర్చించడానికి కెనడా ఇంధన మంత్రి టిమ్ హాడ్జ్సన్ కూడా రాబోయే రోజుల్లో గోవాలో పర్యటించనున్నారు. అమెరికాతో సంబంధాలు బలంగా ఉన్నాయని మంత్రి అనితా ఆనంద్ స్పష్టం చేసినప్పటికీ, ఉత్తర అమెరికా సంబంధాలలో విచ్ఛిన్నం కెనడా వంటి చిన్న ఆర్థిక వ్యవస్థకు గణనీయమైన ప్రమాదాలను కలిగిస్తుందని నిపుణులు భావిస్తున్నారు.

# రైలు ఆలస్యం కారణంగా పరీక్ష మిస్.. విద్యార్థికి రూ.9 లక్షల పరిహారం.. కోర్టు సంచలన తీర్పు




రైల్ల ఆలస్యం అనేది సర్వసాధారణం. ప్రతి రైలు కూడా సమయానికి వచ్చిందే ఉండదు. కొన్ని రైళ్లు నిమిషాల పాటు ఆలస్యమైతే.. మరి కొన్ని రైలు గంటల తరబడి ఆలస్యమవుతుంటాయి. అయితే రైలు ఆలస్యంగా నడిచినందుకు ఓ విద్యార్థినికి రూ.9 లక్షల పరిహారం ఇవ్వాలని రైల్వేకు కోర్టు ఆదేశించింది.. భారత రైల్వేలో ఏ ఒక్క రైలు కూడా సమయానికి వచ్చింది ఉండదు. అది సూపర్ ఫాస్ట్ అయినా ఇంకేదైనా కొన్ని నిమిషాల పాటు ఆలస్యంగా నడుస్తుంటాయి. కొన్ని రైళ్లు మాత్రం గంటలకొద్దిగానే ఆలస్యంగా వస్తుంటాయి. అయితే ప్రస్తుతం రైళ్ల ఆలస్యంగా నడవడం సర్వసాధారణంగా మారిపోయింది. కానీ ఓ రైలు ఆలస్యంగా వచ్చినందుకు ఓ విద్యార్థిని పరీక్ష మిస్? అయ్యింది. రైలు ఆలస్యంగా కారణంగా తాను పరీక్ష రాయడం మిస్? అయ్యానని ఆ సదరు విద్యార్థిని పోరాటం కొనసాగించింది. ఎట్టకేలకు పోరాటంలో గెలిచింది. ఆమె కోర్టు ద్వారా దావా వేసి భారీ జరిమానా విధించాలని డిమాండ్ చేసింది. వివరాలకి విద్యార్థిని విజయం సాధించారు.వివరాల్లోకి వెళితే.. ఉత్తరప్రదేశ్ లోని బస్తీ జిల్లాలో ఈ సంఘటన చోటు చేసుకుంది. రైలు ఆలస్యం కారణంగా ఒక విద్యార్థి పరీక్ష రాయలేకపోయింది. రైలు మిస్? కావడం వల్ల ఆమె మొత్తం సంవత్సరం వృధా అయింది. బాధిత విద్యార్థిని తన న్యాయవాది ద్వారా రైల్వేలకు గుణపాఠం చెప్పడానికి జరిమానా విధించాలని కోరింది. చాలా సంవత్సరాలుగా సాగిన కేసు తర్వాత వినియోగదారు ఫోరం కోర్టు విద్యార్థి ఆరోపణలు నిజమని నిర్ధారించి రైల్వేలకు గణనీయమైన జరిమానా విధించింది.నిజానికి కొత్వాలి పోలీస్ స్టేషన్ ప్రాంతంలోని పికోరా బక్ష్ మొహల్లా నివాసి అయిన సమృద్ధి అనే విద్యార్థిని బయోటెక్ లో బీఎస్సీ కోసం సిద్ధమవుతోంది. ఆమె పరీక్షా కేంద్రం లక్నోలోని జయనారాయణ్ పీజీ కళాశాలకు కేటాయించారు. పరీక్ష రాయడానికి విద్యార్థిని బస్తీ నుండి ఇంటర్ సిటీ సూపర్ ఫాస్ట్ రైలు బుక్ చేసుకుంది. రైలు ఉదయం 11 గంటలకు లక్నోకు చేరుకోవాల్సి ఉండి. కానీ ఆలస్యం కారణంగా రైలు షెడ్యూల్ కంటే రెండున్నర గంటలు ఆలస్యంగా వచ్చింది. అయినప్పటికీ ఆమె పరీక్ష కేంద్రానికి మధ్యాహ్నం 12:30 గంటలకు చేరుకుంది. ఫలితంగా ఆమె పరీక్షకు దూరమైంది.బాధిత విద్యార్థి ఈ విషయాన్ని వినియోగదారుల కమిషన్ కు తీసుకెళ్లింది. రైల్వేలు దాని పరిణామాలను అనుభవించాల్సి వచ్చింది. జిల్లా వినియోగదారుల కమిషన్ చైర్మన్/న్యాయమూర్తి అమర్ జీత్ వర్మ, సభ్యులు అజయ్ ప్రకాష్ సింగ్ రైల్వేలకు జరిమానా విధించి, విద్యార్థికి 910,000 రూపాయల పరిహారం చెల్లించాలని ఆదేశించారు. రైల్వేలు పరిహారం చెల్లించడంలో ఆలస్యం చేస్తే చెల్లింపులో 12 శాతం వడ్డీగా చెల్లించాల్సి ఉంటుందని కూడా కోర్టు పేర్కొంది.సమృద్ధి న్యాయవాది ప్రభాకర్ మిశ్రా మాట్లాడుతూ.. ఆమె మే 7, 2018న తన బీఎస్సీ బయోటెక్ పరీక్ష రాయడానికి లక్నో వెళ్లిందని వివరించారు. అయితే రైలు ఆలస్యం కారణంగా ఆమె పరీక్షకు హాజరు కాకపోవడంతో ఆమె మొత్తం సంవత్సరం వృధా అయింది. ఆమె జిల్లా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్ లో దావా వేసింది. రైల్వే మంత్రిత్వ శాఖ, జనరల్ మేనేజర్, స్టేషన్ సూపరింటెండెంట్ లకు నోటీసులు పంపినట్లు చెప్పారు. కానీ ఎటువంటి స్పందన రాకపోవడంతో సెప్టెంబర్ 11, 2018న కోర్టులో దావా వేసినట్లు చెప్పారు.ఈ కేసు ఏడు సంవత్సరాలకు పైగా కొనసాగింది. కమిషన్ రెండు పక్షాల వాదనలు విన్నది. రైల్వేలు రైలు ఆలస్యానికి కారణమని అంగీకరించాయి. కానీ ఆలస్యానికి కారణాన్ని వివరించలేదు. కోర్టు జరిమానా విధించి, రైల్వేలను 45 రోజుల్లోపు 9 లక్షల 10 వేల రూపాయలు చెల్లించాలని ఆదేశించింది. ఈ మొత్తాన్ని నిర్ణీత సమయంలోపు వినియోగదారునికి చెల్లించకపోతే వినియోగదారుకు మొత్తానికి 12 శాతం వడ్డీని చెల్లించాల్సి ఉంటుందని ఆయన అన్నారు.

## అసలు కేంద్ర బడ్జెట్ ను ఎలా తయారు చేస్తారో తెలిస్తే ఆశ్చర్యపోవాల్సిందే







కేంద్ర వార్షిక బడ్జెట్ తయారీ అంటే సులభం కాదు. ఎన్నో సమావేశాలు.. ఎన్నో కసరత్తులు.. ఎన్నో లెక్కలు.. ఇలా ఒక్కటేమిటి బడ్జెట్ కు గత ఐదారు నెలల ముందు నుంచి కసరత్తు జరుగుతుంది. మరి మొత్తం వార్షిక బడ్జెట్ ను కేంద్రం ఎలా తయారు చేస్తుందో వివరంగా తెలుసుకుందాం.. బడ్జెట్ అనగానే చాలామంది లెక్కల చిట్టాలే అనుకుంటారు. కానీ ఈ మాటల వెనుక చాలా శ్రమ దాగివుంటుంది. ఎంతో కసరత్తు..లెక్కలు మించి ఫీలింగ్.. ఎంతో రహస్యం.. అబ్బో చాలా తతంగమే ఉంటుంది. మరీ ఇంత బడ్జెట్ ను కేంద్ర ప్రభుత్వం ఎలా తయారు చేస్తుంది. ఎలా లెక్కలేస్తారు.. ఏ వర్గానికి ఎంత బడ్జెట్ కేటాయిస్తారని చాలా మందికి వచ్చే అనుమానం. ఆ అనుమానమేంటో తేల్చేద్దాం..!సెప్టెంబర్ నెలలో..రానున్న ఆర్థిక సంవత్సరంలో ఏయే రంగానికి ఎంత ఖర్చు పెట్టాలన్న కసరత్తు ప్రారంభమవుతుంది. దేశంలో మొత్తం జనాభా తమ ఇంటి కోసం ఏదాదికి ఎంత ఖర్చు చేస్తున్నారో దాదాపు అంత మొత్తాన్ని ప్రభుత్వం బడ్జెట్ కు కేటాయిస్తుం అక్టోబర్ లో..తమకు కావాల్సిన నిధులపై వివిధ మంత్రిత్వ శాఖల ఉన్నతాధికారులు ఆర్థికశాఖతో చర్చలు జరుపుతాయి. ఏ శాఖలో ఏ రంగానికి ఎంత నిధులు కేటాయించాలనే దానిపై తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు.జనవరి..పారిశ్రామిక, బ్యాంకింగ్ రంగాలకు చెందిన వివిధ సంఘాల ప్రతినిధులు ఆర్థికమంత్రిని కలిసి తమ సమస్యలను సలహాలను, సూచనలను అందజేస్తారు. ఈ సందర్భంగా ఆర్థికమంత్రి ఆరా వాదనలు వింటారుగానీ ఎవరికీ నిర్దిష్టమైన హామీ ఇవ్వరు. ఎలాంటి సమస్యలు ఉన్నాయో వివరిస్తారు.ఫోన్ ట్యాపింగ్:బడ్జెట్ ప్రతిపాదనలు ఏమాత్రం బయటకు లీక్ కాకుండా చూసే బాధ్యతను ఇంటెలిజెన్స్ విభాగం చూసుకుంటుంది. ఇందుకు కొందరు ఉన్నతాధికారుల ఫోన్లను సైతం ట్యాప్ చేస్తుంటుంది. బడ్జెట్ ప్రతిపాదనలపై గట్టి నిఘా ఉంటుంది.ముద్రణ ప్రక్రియ:బడ్జెట్ కు సంబంధించిన అన్ని వివరాలను అత్యంత రహస్యంగా ఉంచేందుకు జనవరి నుంచి ఆర్థికమంత్రిత్వ శాఖ కార్యాలయాల్లోకి జర్నలిస్టుల ప్రవేశాన్ని నిషేధిస్తారు. పకడ్బందీ నిఘా ఉంటుంది.సీసీటీవీల ద్వారా ఎప్పటికప్పుడు నిఘా..ఆర్థిక శాఖ కార్యాలయానికి వచ్చే సందర్శకులపై సీసీటీవీ కెమెరాల ద్వారా ఎప్పటికప్పుడు నిఘా ఉంటుంది. ఈ కెమెరాల పరిధిని దాటి వారు కనీసం కుర్చీలపై కూర్చోవడానికి కూడా అనుమతి ఉండదు.

**1950లో బడ్జెట్ లీక్ కావడంతో..**

పరీక్ష పేపర్లే కాదు.. బడ్జెట్ పేపర్లు కూడా లీకైన సంఘటనలు ఉన్నాయి. ఈ బడ్జెట్ లీక్ సంఘటన1950లో చోటుచేసుకుంది. అప్పట్లో బడ్జెట్ పత్రాల్ని రాష్ట్రపతి భవన్ లో ముద్రించేవారు. 1950లో ఈ పత్రాలు లీక్ కావడంతో అప్పటి నుంచి మింటో రోడ్ లోని సెక్యూరిటీ ప్రెస్ కు వేదికను మార్చారు. 1980 నుండి ఢిల్లీలోని నార్త్ బ్లాక్ లో బడ్జెట్ పత్రాల్ని ముద్రిస్తున్నారు.

## రాజ్యాంగం ఇచ్చిన ప్రతిఫలాలను సుదీర్ఘకాలం బీసీలు పొందలేకపోయారు...

### తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి...



హైదరాబాద్/: రాజ్యాంగం ఇచ్చిన ప్రతిఫలాలను సుదీర్ఘకాలం బీసీలు పొందలేక పోయారని తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి అన్నారు. ఈనెల 29న కేంద్ర ప్రభుత్వం చేపట్టబోయే జనగణన పై నిర్వహించే రౌండ్ టేబుల్ సమావేశంపై తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. 45 ఏళ్లు పోరాటం చేస్తే మండల్ కమిషన్ వచ్చాక బీసీలకు రిజర్వేషన్లు వచ్చాయి. ఆ తర్వాత అంత పెద్ద స్థాయిలో బీసీల కోసం జరుగుతున్న కార్యక్రమం బీసీ కులగణన. ఎంతో మంది బీసీ నాయకులు విస్తృతంగా ఉద్యమాలు చేస్తే కేంద్రం బీసీ కులగణనకు అంగీకరించింది. కేంద్రం చేపట్టబోయే 33 అంశాల్లో కులగణనన కూడా ఒక అంశంగా ఉందన్నారు. ఐతే తెలంగాణలో మాత్రమే కాకుండా మొత్తం దేశ వ్యాప్తంగా ఉన్న ఓబీసీలకు న్యాయం జరగాల్సిన అవసరముందని, ఏ కులానికి కూడా అన్యాయం జరగకుండా పకడ్బందీగా కులగణన జరపాలన్నారు. గతంలో ఒకసారి కులగణన చేపట్టినప్పటికీ అది బయటకు కూడా రాలేదు. దేశ వ్యాప్తంగా ఒకే కులానికి చెందిన వారు చాలా పేర్లతో ఉంటారు. కులగణన చేపట్టేందుకు వెళ్లిన వారికి అవగాహన లేకుంటే ఆయా కులాలకు అన్యాయం జరుగుతుంది. ఒక రాష్ట్రం నుంచి ఇంకో రాష్ట్రానికి వలస వచ్చిన కులాలకు కూడా న్యాయం జరగాలి. ఒక సామాజిక పరిస్థితులుంటే కులాలపై అధ్యయనం చేసి వారిని గ్రూప్ గా చేయాలి. వీటన్నింటినీ సక్రమంగా నిర్వహించాలంటే సమగ్రంగా ఒక విధానాన్ని రూపొందించాల్సి ఉందన్నారు. బీసీల ఆకాంక్షలకు అనుగుణంగా మొదటిసారి కులగణనన జరుగుతుంది.కనుక బీసీ మేధావులు, ప్రొఫెసర్లు, కుల సంఘాల నాయకులు, మేధావులు ఈ కులగణన సక్రమంగా జరిగేలా తమ అభిప్రాయాలు చెప్పాల్సి ఉంది. ఈ నెల 29 న కవిత గారి ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నాం. చాలా మంది బీసీ నాయకులు, కుల సంఘాలు, ప్రొఫెసర్లు, రీసెర్చ్ విద్యార్థులను ఆహ్వానించాం. ప్రజాస్వామ్యంపై నమ్మకం ఉన్న ప్రతి ఒక్కరూ ఈ సమావేశానికి హాజరుకావాలని ఆయన విజ్ఞప్తి చేసారు.

## అబద్ధాలుమోసాలకు కెరాఫ్ కాంగ్రెస్ పార్టీ

### కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలి...

### మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కోరుకంటి చందర్...




గోదావరిఖని//: పెద్దపల్లి జిల్లా రామగుండంలో అబద్ధాలు, మోసాలకు కాంగ్రెస్ పార్టీ కేరాఫ్‌గా మారిందని, ఎన్నికల సమయంలో అడ్డగోలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చేయకుండా ప్రజలను వంచించిందని మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ తీవ్రస్థాయిలో విమర్శించారు. మంగళవారం స్థానిక కళ్యాణ్ నగర్, లక్ష్మి నగర్ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీ "బాకీ కార్డులు" ప్రజలకు పంపిణీ చేస్తూ ఆయన మాట్లాడారు.ఎన్నికల వేళ అభయహస్తం కార్డు పేరుతో ప్రతి ఇంటికి వెళ్లి హామీలపై ప్రత్యక్షంగా సంతకాలు చేసి నమ్మబలికి, గెలిచిన తర్వాత ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయకపోవడం కాంగ్రెస్‌కు పరిపాటిగా మారిందన్నారు. 420 హామీలు, ఆరు గ్యారంటీలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం రెండు సంవత్సరాలు గడిచినా వాటి ఊసే ఎత్తడం లేదని దుయ్యబట్టారు. వృద్ధులు,వితంతువులు, బీడీ కార్మికులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు కళాశాలలకు వెళ్లే బాలికలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యాభరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి హామీల్లో ఏ ఒక్కటీ పూర్తి స్థాయిలో అమలు కాలేదన్నారు.



ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షల ఆర్థిక సాయం ఇస్తామని నమ్మించి మోసం చేశారని ఆరోపించారు. రాజీవ్ యువకిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని ఇప్పుడు వాటి సంగతి పట్టించుకోవడం లేదని విమర్శించారు.కాంగ్రెస్ పార్టీ మోసాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కాంగ్రెస్ పార్టీ బాకీ కార్డు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని, పార్టీ కార్యకర్తలు గడపగడపకూ వెళ్లి బాకీ కార్డులు పంపిణీ చేస్తూ ప్రజలను చైతన్యం చేయాలని కోరారు. కాంగ్రెస్ పాలనపై విసుగుచెందిన అన్ని వర్గాల ప్రజలు తిరిగి కేసీఆర్ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని, మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు మూల విజయ్ రెడ్డి, గోపు అయ్యలయ్య యాదవ్, పర్లపల్లి రవి, నారాయణదాసు, మారుతి, చెలకలపల్లి శ్రీనివాస్, కల్వచర్ల కృష్ణవేణి, బాదే అంజలి, ముద్దసాని సంధ్యారెడ్డి, బోడ్డుపల్లి శ్రీనివాస్, మేడి సదానందం, ఆర్శనపల్లి శ్రీనివాస్ కుమార్ నాయక్, కరవేద శ్రీనివాస్ రెడ్డి, పిల్లి రమేష్, జిట్టవేణ ప్రశాంత్ కుమార్, బస్వరాజ్, గంగరాజ్, కిరణ్ జీ, కనకలక్ష్మి, గుర్రం పద్మ, అవునూరి వెంకటేష్, పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

## మెదడు సామర్థ్యాన్ని పెంచే ఆహారాలు.. రోజంతా యాక్టివ్‌గా ఉండాలంటే కావాల్సింది ఇవే..



మనం ఏ పని చేయాలన్నా ముందు ఆరోగ్యంగా, ఎనర్జిటిక్‌గా ఉండాలంటారు నిపుణులు. శరీర భాగాలతోపాటు మెదడు సామర్థ్యం చాలా ముఖ్యమని, అప్పుడే రోజంతా యాక్టివ్‌గా ఉండగలమని, సమర్థవంతంగా పనిచేయగమని చెబుతుంటారు. అయితే అందుకోసం కొన్ని రకాల ఆహారాలు తప్పక తీసుకోవాలని సూచిస్తుంటారు. ఎందుకంటే ఆహార నాళానికి, మెదడుకు మధ్య అనుసంధాన వ్యవస్థ ఉంటుంది. కాబట్టి మెదడుకు మేలు ఆహార పదార్థాలు అందుకు దోహదం చేస్తాయని అమెరికాలోని హార్వర్డ్ మెడికల్ కాలేజ్‌కు చెందిన న్యూట్రీషనల్ సైకియాట్రిస్టుల అధ్యయనం పేర్కొన్నది. పైగా మెదడు, పేగులు ఒకే ఎంబ్రియానిక్ కణాల నుంచి తయారవడం కూడా ఇందుకు కారణంగా పేర్కొంటున్నారు. వీటిమధ్య సమాచార మార్పిడి కొన్ని రసాయనిక చర్యలపై ఆధారపడి జరుగడంవల్ల ఇక్కడ ఆహారాలు కీలకపాత్ర పోషిస్తాయి. లివాస్తవానికి ఆకలి నియంత్రణ, శరీరంలోని వివిధ జీవక్రియలకు సంబంధించిన 90 శాతం సెరోటోనిన్ హార్మోన్ పేగుల్లో ప్రొడ్యూస్ అవుతుంది. ఆరోగ్యకరమైన ఆహారాలవల్లే ఇది సాధ్యమౌతుంది. కాబట్టి హెల్తీ ఫుడ్స్ మోస్ట్ ఇంపార్టెంట్ అంటున్నారు నిపుణులు. ఒకవేళ ఆహారం ఆరోగ్యకరమైనది కాకపోతే పేగుల్లో మంటతోపాటు డిప్రెషన్, యాంగ్జైటీ వంటి సమస్యలకు దారితీసే అవకాశం ఉంటుంది. అందుకే మెదడు సామర్థ్యం పెరగాలంటే.. మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడే ఆహారపు అలవాట్లు కలిగి ఉండాల్సిందే. లిముఖ్యంగా విటమిన్ బి, బి-12, బి-9, బి-1 ఇందుకు దోహదం చేస్తాయి. ఆకు కూరలు, గ్రీన్ కలర్ ఉండే దాదాపు అన్ని రకాల కూరగయాల్లో ఇవి లభిస్తాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు కూడా పుష్కలంగా ఉంటాయి. వీటితోపాటు పసుపు, కుంకుమ పువ్వు, వివిధ సుంగధ ద్రవ్యాలు కూడా తరచుగా ఆహారంలో భాగంగా తీసుకోవడం మంచిది. యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్లకు మూలం కాబట్టి, వాల్ నట్స్, డార్క్ చాక్లెట్ కూడా మేలు చేస్తాయి. జ్ఞాపకశక్తి పెంచుతాయి. అలాగే అవకాడో, తృణ ధాన్యాలు, పచ్చి బఠానీలు, చిక్కుళ్లు, ఆకు కూరలు, పాలు, పెరుగు వంటి ఆహారాలు కూడా మెదడు సామర్థ్యాన్ని, జ్ఞాపక శక్తిని పెంచడంలో సహాయపడతాయి. లిగమనిక : పైవార్తలోని సమాచారం ఇంటర్నెట్ ఆధారంగా సేకరించబడింది. అనుమానాలు ఉంటే నిపుణులను సంప్రదించగలరు.


## ఈ అలవాట్లు మీలో ఉన్నాయా..? మార్చుకోకపోతే జరిగే నష్టాలివే..!



మీరేదైనా ఒక లక్ష్యం సాధించాలంటే.. ముందుగా అందుకు తగిన మెంటల్ ప్రిపరేషన్‌తో పాటు మీ అలవాట్లను కూడా మార్చుకోవాలని మానసిక నిపుణులు సూచిస్తుంటారు. అలా చేయకపోతే సాధించాల్సిన అంశాలపై మనసు కేంద్రీకరించలేకపోవచ్చునని చెబుతుంటారు. పైగా లక్ష్యానికి అనుగుణంగా హాబిస్‌ను, ఆలోచనలను మార్చుకోకపోతే మీ పర్సనల్ గ్రోత్ ఆగిపోతుంది. అనేక విషయాల్లో వెనుక బడటానికి, పలు సందర్భాల్లో వైఫల్యం చెందడానికి ఇది కారణం అవుతుంది. అందుకే వాటిని గుర్తించి అధిగమిస్తే సక్సెస్ సాధించడం చాలా ఈజీ. అవేమిటి? ఎలా అధిగమించాలో చూద్దాం. నెగెటివ్ సెల్ఫ్ టాక్స్ సామర్థ్యమున్నప్పటికీ పలు విషయాల్లో చాలామంది విఫలం కావడానికి గల ప్రధానమైన బలహీనతల్లో నెగెటివ్ సెల్ఫ్ టాక ఒకటి. అంటే వ్యక్తులు తమను తామే తామే స్వీయ ప్రతికూల భావాల్లోకి నెట్టుకుంటారు. క్రమంగా ఇది సెల్ఫ్ క్రిటిసిజం, సెల్ఫ్ డౌట్, సెల్ఫ్ డిప్రెషన్‌తో నిండిన ఇంటర్నల్ డైలాగ్‌లతో కూడిన ఒక సాధారణ అలవాటుగా మారుతుంది. ఇది వ్యక్తుల్లో అంతర్గత సమస్యలను, లోపాలను మరింత పెంచుతుంది. తమకు తాము బలహీనులుగా భావించేలా, ఇతరుల్లో చులకన అయ్యేలా చేస్తుంది. ఈ విధమైన ప్రతికూల స్వీయ మానసిక ధోరణి కాలక్రమేణా ఆత్మగౌరవాన్ని, ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీస్తుంది. లక్ష్య సాధనకు ఆటంకంగా మారుతుంది. మీలో గనుక ఈ అలవాటు ఉంటే వెంటనే మార్చుకోండి అంటున్నారు నిపుణులు. లఎదుర్కొనే మార్గమిదే.. స్వీయ ప్రతికూల భావాలను ఎదుర్కోవాలంటే.. సెల్ఫ్ అవేర్‌నెస్ ప్రాక్టీస్ చేయడం చాలా ముఖ్యం. అందుకోసం మీ ఆలోచనలపై శ్రద్ధ వహించండి. ఒక విషయం గురించి ప్రతికూలంగా ఆలోచించే ముందు ఇది నిజంగా అవసరమా? లేదా ఇది శాస్త్రీయమా లేదా విశ్వాసాల ఆధారంగా ఉందా? అనేది మీకు మీరే ప్రశ్నించుకోండి. అప్పుడు మీ మనసులోని ప్రతికూల చర్చను సానుకూల దృక్పథంతో పోగొట్టుకోవడానికి ప్రయత్నించండి. అవసరమైతే మీరు సాధించిన సక్సెస్ గురించి, సంతోషకరమైన విషయాల గురించి ఆలోచించండి. ఇతరులతో చెప్పండి. మీపట్ల మీరు దయ, కరుణ, జాలి వంటి భావాలతో మసలు కోండి. పర్ఫెక్షన్ జోలికి వెళ్లకండి కొందరు ప్రతీది పర్ఫెక్ట్‌గా చేయాలనే ఆలోచనలతో, ఆరాటంతో సతమతమౌతుంటారు. చివరికి ఏదీ చేయలేక ఇబ్బంది పడుతుంటారు. కారణం.. పర్ఫెక్షనిజం. దీనిని కొందరు పాజిటివ్ లక్షణంగా చెబుతుంటారు. నిజానికిది బెడిసి కొడుతుంది. పర్ఫెక్షనిజంపై ఎక్కువగా ఆధారపడటం, ఎక్కువగా ఆలోచించడం వంటివి వైఫల్యానికి దారితీయవచ్చు. అయితే ఆరోగ్యకరమైన కృషి, అన్ హెల్తీ పర్ఫెక్షనిజం మధ్య ఇక్కడ తేడా ఉంటుందని గుర్తుంచుకోండి. పరిపూర్ణవాదులు చాలా వరకు వాస్తవ విరుద్ధమైన ప్రమాణాలను ఏర్పర్చుకుంటూ ఉంటారు. దీనివల్ల వైఫల్యం చెందుతూ, అసమర్థ భావాలతో పోరాడుతూ ఉంటారు. ఒక విధంగా చెప్పాలంటే పర్ఫెక్ట్ కోసం చేసే ఆలోచనలు స్వీయ మానసిక ధోరణికి, వైఫల్యానికి దారితీస్తుంటాయి. పరిపూర్ణతకంటే.. పురోగతి ముఖ్యం అనుకున్నది సాధించాలంటే.. పర్ఫెక్షనిజాన్ని పారదోలే ప్రయత్నం చేయాలంటున్నారు నిపుణులు దీనిని అధిగమించడానికి, రియలిస్టిక్ గోల్స్‌ను చేరుకోవడానికి, వాస్తవిక లక్ష్యాలను, అంచనాలను సెట్ చేయడం చాలా ముఖ్యం. తప్పులు, పొరపాట్లు జీవితంలో సహజం అని గుర్తించి, మరోసారి అలా జరగకుండా వాటిని మీ అభివృద్ధికి అవకాశాలుగా మల్చుకోండి. పరిపూర్ణతకంటే పురోగతిపై ఫోకస్ పెట్టండి. ఆ తర్వాత మీ సక్సెస్‌ను సెలబ్రేట్ చేసుకునే రోజు తప్పక వస్తుంది. ఇతరులతో పోలిక వద్దు సోషల్ మీడియా యుగంలో చాలామంది ఎదుర్కొంటున్న సమస్య తమను ఇతరులతో పోల్చుకొని ఇబ్బంది పడటం. కానీ ఇది మనల్ని బలహీనులుగా మార్చవచ్చు. ఎందుకంటే తరచుగా ఇతరుల జీవితాలకు సంబంధించి క్యూరేటెడ్ హైలైట్ రీల్స్ చూడటం, ఇతరులు మీకంటే సంతోషంగా, సంతృప్తిగా ఉన్నారని భావించడం, నమ్మడం చేస్తుంటారు. దీంతో ఇతరులతో పోల్చినప్పుడు తాము సంతోషంగా లేమని బాధపడుతుంటారు. నిజానికి ఇటువంటి ఆలోచనలు, అలవాట్లు మీలో అసమర్థతకు, స్వీయ సందేహాలకు ఆజ్యం పోస్తాయి అంటున్నారు నిపుణులు. కాబట్టి ఏ విషయంలోనూ ఇతరులతో పోల్చుకోకండి. పోలిక భావాల నుంచి బయటపడటానికి కృతజ్ఞత, స్వీయ ప్రశంసలను ప్రాక్టీస్ చేయండి. మీ బలాలు, విజయాలు, యునిక్ క్వాలిటీస్‌ని క్రమం తప్పకుండా గుర్తించండి. ఇతరులతో పోల్చుకోవడంకంటే మీ పర్సనల్ గ్రోత్ అండ్ ప్రోగ్రెస్‌పై దృష్టి పెట్టండి. మీరు ఆన్‌లైన్‌లో చూసేవన్నీ నిజ జీవితానికి వర్తించవని గుర్తుంచుకుంటే చాలు. ముందస్తు భయం వదిలేయండి..

ఏదైనా ఒక పని ప్రారంభించకముందే వైఫల్యం చెందుతామన్న భయం కొందరిని వెంటాడుతూ ఉంటుంది. ఇదే సగం వైఫల్యానికి దారితీస్తుంది. ఎందుకంటే ప్రతికూల ఆలోచనే అతిపెద్ద మానసిక అవరోధం అంటున్నారు నిపుణులు. వ్యక్తులు తమ ప్రయత్నాలు చేయకుండా అడ్డుకోడంలో ఇది కీ రోల్ పోషిస్తుంది. మానసిక సామర్థ్యాన్ని దెబ్బతీస్తుంది. తరచుగా స్వీయ పరిమితి నమ్మకాలు, తమ సామర్థ్యాలపై తమకు విశ్వాసం లేకపోవడంవల్ల ఈ భయం ఏర్పడుతుంది. ఎప్పుడైతే మీరు వైఫల్యం చెందుతామనే ముందస్తు

## లోన్లీనెస్‌తో తగ్గుతున్న దీర్ఘాయుష్షు.. మహిళలపైనే ప్రభావం ఎక్కువ!



లోన్లీనెస్.. ప్రస్తుతం అనేకమందిని వేధిస్తున్న సైలెంట్ కిల్లర్ ఇది. వ్యక్తిగత సమస్యలు, సామాజిక అంశాలు, ఆర్థిక పరిస్థితులు, అనారోగ్యాలు వంటివి ఇందుకు కారణం అవుతుంటాయి. ఏది ఏమైనా ఒంటరి తనం మనిషిని మానసికంగా కృంగదీస్తుంది. చాలామంది కొంతకాలానికి రియలైజ్ అవుతుంటారు. కానీ ఇది దీర్ఘకాలికంగా కొనసాగితే మాత్రం ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుంది. ముఖ్యంగా దీర్ఘాయుష్షను తగ్గిస్తుంది. పురుషులకంటే ఈ ప్రభావం మహిళలపై ఎక్కువగా ఉంటోందని జర్నల్‌లో పబ్లిషైన అధ్యయనం పేర్కొంటున్నది. డీఎన్ఏలో మార్పు కూడా.. కేవలం మానసిక బాధ మాత్రమే కాదు. లోన్లీనెస్ శరీరంలోని డీఎన్ఏ ను నేరుగా దెబ్బతీస్తుంది. ముఖ్యంగా మహిళల్లో ఈ ప్రభావం చాలా తీవ్రంగా ఉంటుంది. శాస్త్రీయ అధ్యయనాల ప్రకారం.. దీర్ఘకాలిక ఒంటరితనం ఉన్న స్త్రీల శరీరంలోని కణాల చివర ఉండే 'టెలోమియర్స్' అంటే డీఎన్ఏలోని రక్షణ కవచం లాంటి కణాలు చాలా త్వరగా కుంచించకుపోతాయి. ఇవి ఎంత ఎక్కువ కాలం ఆరోగ్యంగా ఉంటే, శరీరం అంత యవ్వనంగా, ఆరోగ్యంగా ఉంటుంది. ఎప్పుడైతే అవి కుంచించుకుపోవడం లేదా తగ్గిపోవడం ప్రారంభమైతే అప్పుడు వృద్ధాప్యం వేగంగా వచ్చేస్తుంది. అంటే ఒంటరితనం అక్షరాలా మహిళల జీవిత కాలాన్ని తగ్గిస్తుందన్నమాట! మహిళలపై అధిక ప్రభావం లోన్లీనెస్ ప్రభావం పురుషులకంటే మహిళలపై ఎందుకు ఎక్కువగా ఉంటుంది అంటే.. సహజంగానే మహిళలు సంబంధాల భావోద్వేగా సంబంధాలపై. పైగా ఇక్కడ ఆక్సిటోసిన్ హార్మోన్ కీ రోల్ పోషిస్తుంది. అదే విధంగా జీవితంలో హార్మోన్ల అసమతుల్యత, గర్భధారణ, పిల్లల పెంపకం వంటి బాధ్యతల విషయంలో గృహిణులైనా, ఉద్యోగస్తులైనా ఎక్కువగా మహిళలే సఫర్ అవుతుంటారు. స్ట్రెస్ హార్మోన్లు పెరిగి, రోగ నిరోధక శక్తి తగ్గి, టెలోమియర్స్ కణాలు త్వరగా క్షీణిస్తాయి. కాబట్టి లోన్లీనెస్ మహిళలను ఎక్కువ ప్రభావితం చేస్తుందని నిపుణులు అంటున్నారు. పరిష్కారం ఏమిటి? మానసిక ఒత్తిడికి, ఒంటరి తనానికి దారితీసే పరిస్థితుల నుంచి బయటపడటమే చక్కటి పరిష్కారం. అర్థం చేసుకునే కుంటుంబం, స్నేహితులు, సామాజిక పరిస్థితులు మరింత మేలు చేస్తాయి. సంతోషంగా గడిపే ప్రతీ క్షణం టెలోమియర్స్‌ను కాపాడుతుంది. బయోలాజికల్ ఏజింగ్‌ను నెమ్మదిస్తుంది. అందుకే స్నేహం, ప్రేమ, ఎమోషనల్ సపోర్ట్ అందించే కుటుంబం చాలా ముఖ్యం. పురుషులకంటే మహిళలకు ఇవి ఇంకా ముఖ్యం అంటున్నారు నిపుణులు. ఇది కేవలం మనసుకు ఆనందం ఇచ్చే

## మీ ఆరోగ్యం కోసం ఈ రాగాన్ని ఆలపించండి - కీలక సూచనలు చేస్తున్న నిపుణులు!

### - మీకోసం మీరు సమయం కేటాయించుకోవాలని సూచన - పలు సింపుల్ టిప్స్ సూచిస్తున్న ఎక్స్?పర్ట్స్?



జీవితం మొత్తం కుటుంబం కోసం కష్టపడటంతోనే సరిపోతోందని మెజారిటీ జనం ఆవేదన చెందుతుంటారు. ఆఫీసు వర్క్?, దాంపత్యం, పిల్లల పెంపకం వంటివన్నీ నిర్వహించడానికి విశ్వప్రయత్నాలు చేస్తుంటారు. అయితే.. ఈ సమస్యల్లో పడి వ్యక్తిగతానికి టైమ్ కేటాయించులేకపోతున్నారు. ఇది చాలా ముఖ్యమన్న సంగతే మర్చిపోతున్నారు. వర్క్, కుటుంబంతోపాటు, వ్యక్తిగత సమతౌల్యం కూడా చాలా అవసరమంటున్నారు నిపుణులు. ఇందుకోసం పలు సూచనలు చేస్తున్నారు. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! ఆయుష్ష పెరగాలా? - జపనీస్ టెక్నిక్ సూచిస్తున్న నిపుణులు!

2024లో 'మైండ్ ఇండియా' సంస్థ.. 18-35 ఏళ్లలోపు యువతలో "అసెస్‌మెంట్ ఆఫ్ సెల్ఫ్ కేర్ ప్రాక్టీసెస్ అమాంగ్ యంగ్ అడల్ట్స్" పేరిట ఓ అధ్యయనం నిర్వహించింది. 'లో నివేదిక ప్రచురితమైంది. యువతలో సెల్ఫ్?కేర్ మరీ అంత గొప్పగా లేదని, మధ్యస్థంగా ఉందని ఈ రిపోర్టు పేర్కొంది. వర్క్-లైఫ్ బ్యాలెన్స్ సరిగా లేదని, సోషల్ మీడియా ఒత్తిడి అధికంగా ఉందని వెల్లడించింది. మనదేశంలో మహిళలు, ఉద్యోగులు తమ కోసం తాము సమయం కేటాయించుకోవట్లేదని తెలిపింది. ఇలా చేస్తే సమాజం "స్వార్థపరులు"గా చూస్తుందేమోననే ఒత్తిడిని ఎదుర్కొంటున్నారని పేర్కొంది. ఇలాంటి కారణాలతో భావోద్వేగాలను బ్యాలెన్స్ చేసుకోవడంలో, మానసిక ప్రశాంతతను పొందడంలో మనవాళ్లు వెనుకబడే ఉన్నారని చెబుతోంది. శరీరం: శారీరక సౌందర్యం కోసమే కాకుండా.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడంపైనా దృష్టిపెట్టాలని నిపుణులు సూచిస్తున్నారు. సమతులాహారం, తగినంత నిద్ర, వ్యాయామం వంటివి ముఖ్యమని చెబుతున్నారు. ప్రాసెస్డ్ ఫుడ్, తీపి, ఫ్రైడ్ ఆహారాన్ని మితంగా తీసుకోవాలంటున్నారు. 7-8 గంటల నిద్ర మానసిక స్థిరత్వానికి కీలకమని చెబుతున్నారు. రోజూ నడక లేదా యోగా చేయడం మన శరీరాన్ని బలోపేతం చేస్తాయని పేర్కొంటున్నారు. ఒక గ్లాస్ స్మూతీ తాగాలని లేదా ఆరోగ్యకరమైన స్నాక్స్ తినాలని తెలియజేస్తున్నారు. ఇవి శక్తిని పెంచి, ఒత్తిడిని తగ్గిస్తాయని వివరిస్తున్నారు. శారీరక వ్యాయామం ఒత్తిడిని తగ్గించడానికి, మానసిక స్థితిని పెంచడానికి, అభిజ్ఞా పనితీరును మెరుగుపరచడానికి ఒక గొప్ప మార్గం అని అధ్యయనం పేర్కొంది. భావోద్వేగాలు: మనలోని భావాలను అర్థం చేసుకోవడం, వాటిని వ్యక్తపరచడం చాలా ముఖ్యమంటున్నారు నిపుణులు. దీనికోసం రోజూ ఓ 5 నిమిషాలు డైరీ రాయడాన్ని అలవాటు చేసుకోవాలని సూచిస్తున్నారు. స్నేహితులతో గడపాలని చెబుతున్నారు. ఇవి మన మానసిక ఆరోగ్యాన్ని రక్షిస్తాయని, భావోద్వేగపరంగా సమస్థితిని ఇస్తాయని చెబుతున్నారు. స్వీయ సంరక్షణ అంటే కేవలం లగ్జరీ జీవితం గడపడం, అందానికి ప్రాధాన్యమివ్వడం మాత్రమే కాదు. అది మన జీవనశైలితో ముడిపడి ఉంది. ఆరోగ్యకరమైన జీవితానికి ఇది చాలా అవసరం. ఉదయం లేవగానే ఒక గ్లాస్ నీళ్లు తాగడం, మధ్యాహ్నం 5 నిమిషాలు డీప్ బ్రీతింగ్, సాయంత్రం మనకు ఇష్టమైన హాబీలో 10 నిమిషాలు గడపడం... ఇలాంటి చిన్న చిన్న విషయాలే మనల్ని సంతోషంగా, ఆరోగ్యంగా ఉంచుతాయి. స్వీయ సంరక్షణ అనేది మన లైఫ్?లో ఒక ఆహ్లాదకరమైన రాగం.దాన్ని ఆలపిస్తూ, ఆస్వాదించాలి -డాక్టర్ ప్రసాదరావు, సీనియర్ మానసిక వైద్య నిపుణులు మనసు: మన మనసును హాయిగా ఉంచుకోవాలి. ఇందుకోసం పుస్తకాలు చదవడం, పజిల్స్ సాల్వ్ చేయడం లేదా మెడిటేషన్ చేయడం వంటివి చేయాలంటున్నారు నిపుణులు. కొత్త నైపుణ్యం నేర్చుకోవడం చాలా ఉపకరిస్తుందని చెబుతున్నారు. మానసిక ఒత్తిడి తీవ్రంగా ఉంటే కౌన్సెలింగ్ లేదా థెరపీని పొందొచ్చని సూచిస్తున్నారు. మాజం: తోటి వాళ్లతో సత్సంబంధాలను కొనసాగించాలి. అదే సమయంలో ఆరోగ్యకరమైన హద్దులను ఏర్పాటు చేసుకోవడం మంచిదంటున్నారు నిపుణులు. నెగెటివ్ ప్రభావాల నుంచి దూరంగా ఉండటం, టెక్నాలజీ విరామం తీసుకోవాలని చెబుతున్నారు. రోజులో కనీసం ఒక గంట ఫోన్‌కు దూరంగా ఉండాలని సలహా ఇస్తున్నారు. వారంలో ఒక రోజు కుటుంబంతో లేదా స్నేహితులతో కాఫీ షాప్‌లో గడపాలని పేర్కొంటున్నారు. ధ్యాత్మికత: మన అంతరంగాన్ని అన్వేషించడం చాలా మేలు చేస్తుంది. ప్రార్థన, మెడిటేషన్ లేదా ప్రకృతితో సమయం గడపడం మంచిదని సూచిస్తున్నారు నిపుణులు. రోజూ కాస్తంత సమయం తీసుకుని మనతో మనం గడపాలని అంటున్నారు. సూర్యోదయం చూడడం, ఇష్టమైన, నచ్చిన వ్యక్తులు, సంఘటనల గురించి రాసుకోవడం... ఇవన్నీ మనల్ని తాజాగా ఉంచుతాయని వెల్లడిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

# నామినేటెడ్ పాలకవర్గంతో.. రైతులకు మేలు జరిగేనా..?

**సహకార సంఘాలలో ఎన్నికలను రద్దు చేస్తూ నామినేటెడ్ పదవుల నియామకానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. ఇంతకుముందు వ్యవసాయ సహకార సంఘానికి ఎన్నికలు నిర్వహించి డైరెక్టర్ల మద్దతుతో చైర్మన్ పదవి దక్కుతుండేది.**



నామినేటెడ్ పాలకవర్గంతో.. రైతులకు మేలు జరిగేనా.

సహకార సంఘాలలో ఎన్నికలను రద్దు చేస్తూ నామినేటెడ్ పదవుల నియామకానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న విషయం తెలిసిందే. ఇంతకుముందు వ్యవసాయ సహకార సంఘానికి ఎన్నికలు నిర్వహించి డైరెక్టర్ల మద్దతుతో చైర్మన్ పదవి దక్కుతుండేది. కానీ ప్రభుత్వం ప్రస్తుతం డైరెక్టర్లను, చైర్మన్, వైస్ చైర్మన్‌లను నామినేటెడ్‌గా నియమిస్తే సంఘంలో ఇబ్బందులు ఏర్పడే అవకాశం లేకపోలేదు. రైతుల ఓట్లతో ఎన్నుకున్న పాలకవర్గానికి తెలియకుండా కొందరు చైర్మన్లు అవకతవకలకు పాల్పడినట్టు ఆరోపణలు ఉన్నాయి.. అలాంటిది ఎలాంటి ఎన్నికలూ లేకుండా నామినేటెడ్ పోస్టులు చేస్తే రైతులకు న్యాయం జరుగుతుందా? అనే సందేహాలు రైతులలో నెలకొన్నవి. రైతులచే ఎన్నుకోబడే చైర్మన్‌లను నామినేటెడ్‌గా ప్రకటించే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుంటే రైతులు ఆందోళన చెందుతున్నారు.

## రైతులకు పదవులు దక్కేనా

సొసైటీలో ప్రభుత్వం నామినేటెడ్‌గా పదవులు భర్తీ చేస్తే అందులో ఏ పార్టీకి చెందని రైతులకు ఆ పదవులు దక్కుతాయా అనే సందిగ్ధత నెలకొంది. ప్రభుత్వానికి అనుకూలంగా ఉన్న పార్టీకి చెందిన చైర్మన్, వైస్ చైర్మన్, డైరెక్టర్లు ఉంటారు అందులో ఒకవేళ చైర్మన్ అవకతవకలకు పాల్పడితే చైర్మన్‌ను ఎవరు ప్రశ్నిస్తారు. అంతా ఒక గూటికి చెందిన నాయకులే కనుక ప్రశ్నించే అవకాశం అక్కడ ఉండదు.. సొసైటీలో 13 మంది డైరెక్టర్లు ఉండగా, ఏడుగురితో చైర్మన్ పదవి కైవసం చేసుకోవచ్చు. కొన్ని సొసైటీలలో రెండు పార్టీలకు చెందిన డైరెక్టర్లు చెరో సగం విజయం సాధిస్తే అక్కడ సొసైటీ పాలక వర్గంలో తీసుకునే నిర్ణయాలన్నిటిలోనూ ప్రతిపక్ష డైరెక్టర్‌లకు వివరించాల్సి ఉంటుంది గనుక అక్కడ అవకతవకలకు తక్కువ అవకాశాలు ఉంటాయి.

## సహకార సంఘాల ఏర్పాటు ముఖ్య ఉద్దేశం

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు 01 ఆగస్టు 1964 నుండి ఒక ప్రత్యేక చట్టం ద్వారా అమలు చేయబడ్డాయి. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువులు, పంట రుణాలు రైతుల వద్దకు నేరుగా చేరేందుకు ఒక గొప్ప ఆలోచనతో సహకార సంఘాలు అప్పట్లో ఏర్పాటు చేయబడ్డాయి. సహకార సంఘ చట్టంలో సభ్యులుగా చేరిన రైతులకు ఓటు హక్కు కల్పించారు. సంఘానికి ఎన్నికలు జరిగే సమయంలో అందులో సభ్యత్వం ఉన్న ప్రతి రైతు ఓటు హక్కును వినియోగించుకోవచ్చు. రైతులు తమ ఓటు హక్కును వినియోగించుకోకుండానే పాలకవర్గాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని ప్రతిపాదనలు ఉన్నాయి.

## నామినేటెడ్ పదవులకు ఖర్చు ఉండదా


తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల ఖర్చులు తగ్గించాలని సొసైటీ ఎన్నికలు నిర్వహించకుండా నామినేటెడ్‌గా నియమించాలని భావిస్తోంది. కానీ నామినేటెడ్‌గా పదవులు దక్కితే వాళ్లకు ఖర్చులు ఉండవా? అనేది ప్రశ్నతకంగా మారింది. నామినేటెడ్ పదవుల విపరీతమైన డిమాండ్ ఉంది. పదవి పొందిన వారు రాజకీయ పార్టీల మీటింగ్‌లు పెడితే దాని ఖర్చు వారు భరిం చాల్సిందే. లేదా పార్టీకి ఫండింగ్ ఇయ్యాల్సిందే. ఇది ముందు నుంచి అనేక నామినేటెడ్ పదవులలో జరుగుతున్న తంతే...

## ఎన్నికల ఖర్చులే కారణం అయితే...

ఎన్నికలు నిర్వహించేందుకు అయ్యే ఖర్చులే నామినేటెడ్‌కు కారణమైతే ప్రాథమిక సహకార సంఘ ఎన్నికలలో సంఘం మొత్తానికి కలిపి ఒకే పోలింగ్ బూత్‌లో ఎన్నికలు నిర్వహిస్తారు. దానికి అయ్యే ఖర్చు చాలా తక్కువ. అదే గ్రామపంచాయతీ ఎన్నికలలో ప్రతి గ్రామంలో పోలింగ్ బూతులు నిర్వహిస్తారు వీటికి ఖర్చు చాలా ఎక్కువ. రెండిటినీ పోలిస్తే గ్రామపంచాయతీ ఎన్నికల ఖర్చు వ్యయం ఎక్కువే అవుతుంది. రాబోయే రోజులలో ఎన్నికల ఖర్చులు తగ్గించాలంటే సర్పంచ్, పాలకవర్గం, ఎంపీపీ, పాలకవర్గం, జడ్పీటీసీ పాలకవర్గాలను కూడా నామినేటెడ్ పదవులుగా ప్రకటించాలి కదా..

# సమన్వయంతో పనిచేస్తే పీపీపీ గేమ్ చేంజర్!

**పబ్లిక్-ప్రైవేటు (పీపీపీ) భాగస్వామ్యంతో కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల స్థాపనపై జరుగుతున్న చర్చ ప్రభుత్వానికి, ప్రతిపక్షానికి మధ్య జరుగుతున్న సాధారణ వివాదంలా కనిపించినా, పరిమిత ఆర్థిక వనరులున్న ప్రభుత్వం వైద్యవిద్యారోగ్య రంగాన్ని దాని మౌలిక స్వభావాన్ని కోల్పోకుండా విస్తరింపచేయడం ఎలా అనేదే అసలు సమస్య..**




పబ్లిక్-ప్రైవేటు (పీపీపీ) భాగస్వామ్యంతో కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల స్థాపనపై జరుగుతున్న చర్చ ప్రభుత్వానికి, ప్రతిపక్షానికి మధ్య జరుగుతున్న సాధారణ వివాదంలా కనిపించినా, పరిమిత ఆర్థిక వనరులున్న ప్రభుత్వం వైద్యవిద్యారోగ్య రంగాన్ని దాని మౌలిక స్వభావాన్ని కోల్పోకుండా విస్తరింపచేయడం ఎలా అనేదే అసలు సమస్య.. ఈ వివాదం సమకాలీన భారత దేశంలో సిద్ధాంతం, పాలనా సామర్థ్యం, ఆర్థిక పరిమితుల మధ్య ఉన్న లోతైన విభజనను స్పష్టంగా వెలికితీస్తున్న అరుదైన విధాన చర్చకు దారితీస్తోంది. పెరుగుతున్న జనాభానుగుణంగా దేశంలో నాణ్యమైన వైద్య విద్యను విస్తరించడానికి, ఆరోగ్య సేవలను మెరుగుపరచడానికి పీపీపీ విధానంలో కొత్త వైద్య కళాశాలలను ఏర్పాటు చేయాలన్న నీతి ఆయోగ్ భావనకు అనుగుణంగా ఒక్క వైద్య కళాశాల కూడా లేని జిల్లాలలో అప్పటికే ఉన్న జిల్లా లేదా రిఫరల్ ప్రభుత్వ ఆసుపత్రులకు జత చేసి 157 కొత్త వైద్య కళాశాలలను కేంద్ర ప్రాయోజిత పథకం కింద ఏర్పాటు చేయడానికి కేంద్ర ప్రభుత్వం అనుమతించింది.

## పీపీపీతో జవాబుదారీతనం, పారదర్శకత..

వైద్యవిద్యారోగ్య రంగంలో నిధుల సమీకరణ, నైపుణ్యం, సృజనాత్మకత పరంగా పీపీపీ చాలా లాభదాయకమైనదని, దీని వలన ప్రాజెక్టుల స్థిరాభివృద్ధి సాధ్యమై జవాబుదారీతనం, పారదర్శకత ఇనుమడించి గ్రామీణ భారతంలో ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని కేంద్ర ప్రభుత్వం పేర్కొంది. పీపీపీ ప్రాజెక్టులను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం వయబులిటీ గ్యాప్ ఫండింగ్ (వి.జి.ఎఫ్) కింద ప్రత్యేక ఆర్థిక సహాయాన్ని అందిస్తోంది. మూల ధన వ్యయంలో 30 నుంచి 40శాతం ( పైలట్ ప్రాజెక్టులకు 80 శాతం వరకు), నిర్వహణ ఖర్చుల్లో మొదటి ఐదేళ్లకు 50 శాతం గ్రాంట్ రూపంలో ఇస్తారు. వీజీఎఫ్ వ్యయంలో కేంద్ర, రాష్ట్రాలు చెరి సగం భరిస్తారు. ఇరవై రాష్ట్రాలలో పీపీపీ విధానంలో నిర్వహిస్తున్న 919 డయాలిసిస్ కేంద్రాలకు కేంద్రం 80శాతం వరకు వీజీఎఫ్ ఇస్తోందని, వైద్య కళాశాలలు, ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ కేంద్రాలు, అత్యవసర వైద్య సేవలు, వైద్య పరికరాల ఏర్పాటు వంటి మౌలిక ప్రాజెక్టులకు ఇది గొప్ప అవకాశమని, రాష్ట్రాలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కేంద్ర మంత్రి విజ్ఞప్తి చేస్తున్నారు. వైద్య విద్య ఖర్చు విపరీతంగా పెరిగిపోతున్న క్రమంలో 2029 నాటికి మరో 75,000 మెడికల్ సీట్లు అందుబాటులోకి రావాలంటే పీపీపీ తప్ప మరో ప్రత్యామ్నాయం లేదని విభిన్న పార్టీల ఎంపీలతో కూడిన పార్లమెంటరీ స్థాయీ సంఘం కూడా స్పష్టం చేసింది.

## దేశమంతటా ఒప్పు.. ఇక్కడ తప్పా?

తన హయాంలో రూ.8,480 కోట్ల అంచనా వ్యయంతో గ్రామీణ ప్రాంతాల్లో 17 వైద్య కళాశాలలను నిర్మించి 2250 ఎంబీబీఎస్ సీట్లు అందుబాటులోకి తేవాలని తలపెట్టిన వైఎస్ జగన్మోహన్ రెడ్డి రూ.1,550 కోట్ల ఖర్చుతో కేవలం ఐదు మెడికల్ కాలేజీల నిర్మాణాన్ని అరకొరగా మాత్రమే పూర్తి చేయగలిగారనేది వాస్తవం. అందుకే నిధుల కొరతతో సుదీర్ఘ కాలం పాటు నిర్మాణాలు కొనసాగే దుస్థితికి చరమగీతం పాడి వైద్యారోగ్య సేవలను గ్రామీణ ప్రాంతాలకు వేగంగా విస్తరించడం కోసం మౌలిక సదుపాయాల కల్పనలో విజయవంతమైన పీపీపీ విధానాన్ని అనుసరించాలని ఏపీ ప్రభుత్వం ఆలోచన. అయితే వైద్యారోగ్య విషయంలో పీపీపీతో ప్రభుత్వ సొమ్మును ప్రైవేటు వారికి దోచి పెడుతున్నారని, ప్రభుత్వ కళాశాలలను ప్రైవేటైజ్ చేస్తున్నారని విపక్షం ఆరోపిస్తోంది. నిజానికి ఒక్క ఏపీలోనే కాదు వీజీఎఫ్ ద్వారా దేశంలోని వివిధ జిల్లాలలో పీపీపీ ప్రాజెక్టులకు కేంద్ర మంత్రి జెపి నడ్డా శంకుస్థాపన చేశారు.

## వైసీపీ ద్వంద వైఖరి..

పీపీపీ విధానంలో రిజర్వేషన్లు ఉండవని, పేద విద్యార్థులకు వైద్య విద్య దుర్లభం అవుతుందనే విమర్శలు నిరాధారం. నిజానికి జీవో నెం 107,108, 133, 204 ద్వారా కొత్త ప్రభుత్వ వైద్య కళాశాలల్లోని మొత్తం సీట్లలో 15శాతం ఆలిండియా కోటా పోగా మిగిలిన సీట్లలో సగం జనరల్ విభాగం (రూ.15,000), 35శాతం సెల్ఫ్ ఫైనాన్స్ (రూ.12,00,000), 15శాతం ఎన్నారై (రూ.20,00,000) కోటాగా నిర్ధారించి ప్రభుత్వ వైద్య విద్యను వ్యాపారీకరణ చేసిందే వైసీపీ ప్రభుత్వం. పీపీపీ విధానంలో జనరల్ విభాగంలో 110 (7.5శాతం), మిగతా విభాగాల్లో 110 మెడికల్ సీట్లు అదనంగా లభించడం వలన స్థానిక విద్యార్థులకు మరింత మేలు చేకూరుతుందని ప్రభుత్వం చెబుతోంది. పీపీపీ అంటే ప్రయివేటీకరణ కాదని, ప్రభుత్వ పర్యవేక్షణలో ప్రైవేటు రంగ సామర్థ్యాన్ని వినియోగించు కోవడమేనని, యాజమాన్య హక్కు ప్రభుత్వానిదేనని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పష్టత ఇచ్చాయి. పీపీపీ ద్వారా నిర్మించినా అవి ప్రభుత్వ మెడికల్ కళాశాలలుగానే కొనసాగుతాయని, ప్రభుత్వ కోటాలో సీట్లు, రిజర్వేషన్లు, నిబంధనలు, ప్రవేశాలు, ఫీజు నియంత్రణ అన్నీ ఎన్ఎంసీ, రాష్ట్ర ప్రభుత్వ నియంత్రణలోనే ఉంటాయి.

## గ్రామీణ భారతంలో కార్పొరేట్ వైద్యం..

ప్రభుత్వ వైద్య కళాశాలలు, ఆసుపత్రుల నిర్మాణం కాదు, నిర్వహణే అసలు సమస్య. ఈ పరిస్థితిని అధిగమించాలంటే పీపీపీనే అనుసరణీయం అనేది నిష్ఠుర సత్యం. వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న ఆసుపత్రులలో ఇప్పుడున్నట్లే ఓపి సేవలు ఉచితంగా అందించడంతో పాటు ఒక్కో కాలేజీ ఆసుపత్రిలో 70శాతం పడకలు ఉచిత వైద్యానికి కేటాయిస్తారు. అత్యాధునిక వైద్య సౌకర్యాలు, ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్యసేవా పథకం క్రింద యూనివర్సల్ హెల్త్ పాలసీతో పాటు సూపర్ స్పెషలిస్ట్ డాక్టర్ల సేవలు అందుబాటులో ఉండటం వలన పేదలకు కార్పొరేట్ వైద్యం ఉచితంగా అందుతుందని కూటమి ప్రభుత్వం చెబుతోంది. గతంలో పేదలకు కార్పొరేట్ వైద్యం అంటూ ఆరోగ్యశ్రీ ని పొగిడిన మేధావులు ఇప్పుడు పేదలకు అదే కార్పొరేట్ వైద్యం పీపీపీ ద్వారా లభిస్తుంటే విమర్శించడం విచారకరం. వాస్తవంలో పేదలకు వైద్యఆరోగ్య రంగంలో నాణ్యమైన వైద్య సేవలు అందే విధంగా ప్రభుత్వం, ప్రైవేటు భాగస్వాములు సమన్వయంతో పనిచేస్తే ఆరోగ్య రంగంలో కూడా పీపీపీ గేమ్ చేంజర్‌గా మారే అవకాశం ఉంది.

# ఖీచలికాలంలో "గుండెపోటు"కు కారణాలివే! - వైద్య నిపుణులు ఏం చెప్తున్నారంటే!

**ఈ సీజన్‌లో రోగనిరోధక శక్తి తక్కువ - ఎండకు తిరగడంతో పాటు ఏం చేయాలో తెలుసా?**

వాతావరణంలో ఉష్ణోగ్రతలు తగ్గి, వెన్నులో వణుకు పుట్టించే చలితో పిల్లలు, వృద్ధులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. చిన్నారులకు ముక్కులో నుంచి రక్తం కారడం, చంటి పిల్లల్లో న్యుమోనియా, పెద్దల్లో ఆస్తమా పెరుగుతున్నాయి. గుండె సంబంధిత రుగ్మతలున్న వారికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఈ క్రమంలో రోజురోజుకూ పెరుగుతున్న చలి కారణంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని అంటున్నారు నిపుణులు. మరి, అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం! శీతాకాలంలో జీర్ణశక్తి మందగిస్తుంది. శరీరానికి ఎండ సరిగ్గా తగలక విటమిన్ డి లోపం తలెత్తి, రోగనిరోధక శక్తి క్షీణించే అవకాశం ఉంటుందని నిపుణులు చెబుతున్నారు. ఫలితంగా వివిధ రకాల అనారోగ్యాలు చుట్టుముడతాయని అంటున్నారు. మరి, ఈ సమస్యల్ని నివారించాలంటే ఈ కాలంలో లభించే కొన్ని ఆహారం, వ్యాయామాలతో పాటు కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

## ఈ జాగ్రత్తలు తప్పనిసరి :

చలి తీవ్రత పెరగడంతో అనేక లక్షణాలతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా జలుబు, దగ్గు, గొంతునొప్పి, ఒళ్లు నొప్పులు, జ్వరంతో బాధపడే వారి సంఖ్య క్రమంగా పెరుగుతుందంటున్నారు నిపుణులు. ఈ కాలంలో చిన్నారుల్లో తీవ్రమైన జ్వరాలు కనిపిస్తుంటాయని చెబుతున్నారు. ఊపిరితిత్తుల ఇన్‌ఫెక్షన్లు ఎక్కువగా సోకుతుంటాయని పేర్కొంటున్నారు. ముఖ్యంగా న్యుమోనియా సోకకుండా జాగ్రత్తపడాలని తెలియజేస్తున్నారు. అలాగే, అనేక రకాల అలర్జీలు, చర్మ సంబంధిత సమస్యలూ పిల్లలపై దాడి చేస్తుంటాయని పేర్కొంటున్నారు. నెలలోపు వయసున్న పసిపిల్లల్లో 'హైపోథర్మియా' వచ్చే అవకాశం ఉందంటున్నారు నిపుణులు. అంటే శరీర ఉష్ణోగ్రత తగ్గిపోయి వారి శరీరం చల్లబడుతుందని పేర్కొంటున్నారు. ఇది చాలా ప్రమాదకరమని హెచ్చరిస్తున్నారు. కాబట్టి పసిపిల్లల్ని వెచ్చగా ఉంచాలని సూచిస్తున్నారు. అలాగే, పొడి



వాతావరణం వల్ల ముక్కు ఎండిపోయి లోపల నుంచి రక్తస్రావం జరుగుతుందని పేర్కొంటున్నారు. జలుబు తీవ్రంగా ఉండడం వల్ల ఎక్కువసార్లు ముక్కు చీదినా, లోపల తరచూ వేలు పెట్టినా రక్తం వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. శీతల వాతావరణం గుండె సమస్యలున్న వారికి ప్రమాదకరం. రక్తనాళాలు సంకోచించడం వల్ల హైబీపీకి దారితీస్తుంది. తద్వారా గుండెపై ఒత్తిడి పెరుగుతుంది. చల్లని వాతావరణం వల్ల రక్తం చిక్కుబడి క్లాట్స్ ఏర్పడే ప్రమాదం ఉంది. శ్వాసకోశ సంబంధిత సమస్యల వల్ల గుండెకు సరఫరా అయ్యే ప్రాణవాయువు శాతం తగ్గడంతో దాని పనితనం దెబ్బతింటుంది. చలిగా ఉందని చాలా మంది శారీరక శ్రమ లేదా వ్యాయామం తగ్గిస్తారు. దీనివల్ల గుండె సమస్యలు అధికమయ్యే ప్రమాదం ఉంది. ఇప్పటికే గుండె సంబంధిత సమస్యలున్న వారు, వృద్ధులు జాగ్రత్తలు పాటించాలి. ఉదయం కాస్త ఎండ వచ్చాక వ్యాయామం కొనసాగించాలి. జన సమూహంలోకి వెళ్లినపుడు మాస్కులు ధరించాలి.

కొవ్వు పదార్థాలను తినకూడదు. చక్కెర ఎక్కువ కలిగిన ఆహారాన్ని నిషేధించాలి. ఏదైనా ఇబ్బంది కలిగితే వైద్యులను వెంటనే సంప్రదించాలి. డాక్టర్ అజయ్, గుండె వైద్యుడు, కిమ్స్ ఆసుపత్రి, హైదరాబాద్ ఆహారం, వ్యాయామం : ఈ సీజన్‌లో వ్యాధుల బారిన పడకుండా నిపుణుల సూచనలు అనారోగ్యకరమైన చిరుతిళ్లు జోలికి వెళ్లకుండా వేడి ఆహారాన్ని, ముఖ్యంగా ఆకుకూరలను భోజనంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. నూనెలు ఎక్కువగా ఉండే వేపుళ్లు, పిండి వంటలను కట్టిడి చేయాలని పేర్కొంటున్నారు. వేడివేడి సూప్‌లను ఆహారంలో భాగం చేసుకోవాలని సూచిస్తున్నారు. ఈ కాలంలో దాహం లేదని పిల్లలు మంచి నీళ్లు ఎక్కువగా తాగరు. దీనివల్ల చర్మం, పెదవులు పొడిబారి రక్తస్రావం జరుగుతుందని తెలియజేస్తున్నారు. కాబట్టి దాహంగా అనిపించకున్నా నీళ్లు తాగుతూ ఉండాలని సూచిస్తున్నారు. రోజుకు కనీసం రెండు, మూడు సార్లు చర్మానికి మాయిశ్చరైజర్లు రాసి పొడిబారకుండాచూసుకోవాలంటున్నారు. చలి ఎక్కువగా ఉంటే వ్యాయామం ఇంటి లోపల చేయొచ్చని చెబుతున్నారు. కాస్త ఎండ వచ్చాక నడక, ఇతర శారీరక శ్రమ కలిగించే ఎక్సర్‌సైజ్‌లు తప్పనిసరంటున్నారు. ఉన్ని దుస్తులతో చలి తగలకుండా వెచ్చగా ఉండడం అందరికీ మేలని సూచిస్తున్నారు. ఇక్కడ మీకు అందించిన సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

### తొలి కారును ఆవిష్కరించిన

# టయోటా..ఏకంగా 543 కిమీ

**అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా పేరుతో ఈ కారును తీసుకువచ్చారు.**




ఇండియన్ మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం విపరీతంగా పెరిగిపోయిన సంగతి తెలిసిందే. మోడీ సర్కార్ అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెరిగాయి. దాని ఫలితంగా ఎలక్ట్రిక్ వాహనాల వినియోగం కూడా క్రమక్రమంగా పెరుగుతోంది. కస్టమర్లు ఎలక్ట్రిక్ వాహనాలు కొంటున్న నేపథ్యంలో, తక్కువ ధరలో ఎక్కువ మైలేజ్ ఇచ్చే వాహనాలను కూడా కంపెనీలు తీసుకువస్తున్నాయి. డిమాండ్ కు తగ్గట్టు ప్రొడక్షన్ కూడా అవుతోంది. ఇలాంటి నేపథ్యంలోనే టయోటా తన తొలి ఎలక్ట్రిక్ వాహనాన్ని ఆవిష్కరించింది. అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా పేరుతో ఈ కారును తీసుకువచ్చారు. ఈ మేరకు అధికారిక ప్రకటన చేసింది కంపెనీ. దీంతో ఈ కొత్త కారు ఫోటోలు వైరల్ గా మారాయి.

## తొలి ఎలక్ట్రిక్ అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా కారు ఫీచర్లు ఇవే

టయోటా తీసుకువచ్చిన మొదటి ఎలక్ట్రిక్ వెహికల్ అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా కారు 543 కిలోమీటర్ల వరకు మైలేజ్ ఇస్తుందట. 61 న్ఙష్ట్ర బ్యాటరీ ఉన్న కారు ఈ రేంజ్ లో మైలేజ్ ఇస్తుందని కంపెనీ వెల్లడించింది. అలాగే 49 న్ఙష్ట్ర ఉన్న ఎలక్ట్రిక్ కారు 440 కిలోమీటర్ల మైలేజ్ ఇస్తుందని వివరించింది. అంటే బ్యాటరీ సామర్థ్యాన్ని బట్టి మైలేజ్ లో తేడా ఉంటుంది. అలాగే 360 డిగ్రీ కెమెరా, వైర్లెస్ చార్జర్, పవర్డ్ డ్రైవర్ సీట్ కూడా అందిస్తున్నారు. ఇంటీరియర్ లో సన్ రూఫ్ కూడా కంపెనీ అందిస్తోంది. ఎల్ఈడి ఱ=ా, హెడ్ లాంప్స్, అందిస్తున్నారు. ఈ కారు ఒకసారి ఫుల్ చార్జింగ్ కావాలంటే దాదాపు 7 గంటల సమయం పడుతుంది. 189 అఎ టార్క్ కూడా రిలీజ్ కానుంది. ఇక అర్బన్ క్రూయిజర్ ఎబెల్లా కారు ధర ఇంకా ప్రకటించలేదు కంపెనీ. కానీ ఈ కారు ధర రూ.18 లక్షల నుంచి రూ.25 లక్షల మధ్య ఉండే ఛాన్సు ఉంది.

# ప్రైవసీ.. ప్రాధాన్యతలు..! యువతలో మారుతున్న ధోరణి

**స్మార్ట్‌ఫోన్‌లలో నిమగ్నమై సెర్చ్ చేస్తున్నప్పుడు, సోషల్ మీడియాలో స్క్రోల్ చేస్తున్నప్పుడు, వివిధ యాప్‌లలో మాట్లాడుతున్నప్పుడు మనకు తెలియకుండానే మన సమాచారాన్ని సేకరించే టెక్నాలజీ ఇప్పుడు అందుబాటులో ఉంది.**


ప్రైవసీ ప్రతీ వ్యక్తి గోప్యత వంటివి వ్యక్తుల జీవితంలో ఒక ముఖ్యమైన భాగం. వ్యక్తిగత జీవితం, అభిప్రాయాలు, కుటుంబ వ్యవహారాలు, అలవాట్లు వంటి విషయాల్లో చాలా మంది సరిహద్దులు పాటించేవారు. కొన్ని విషయాలను బయటకు చెప్పకపోయేవారు. కానీ ఆధునిక సాంకేతికత అందుబాటులోకి రావడం, సోషల్ మీడియా హవా పెరగడంతో ప్రైవసీలోనూ సడలింపులు స్టార్ట్ అయ్యాయి. ఒకప్పటితో పోలిస్తే ఇప్పుడు చాలా తక్కువ మంది అనేక విషయాల్లో గోప్యత అంత ముఖ్యమైందని భావించడం లేదు. అత్యంతక వ్యక్తిగతమైన విషయాల్లో తప్ప అన్నింటిలోనూ గోప్యతను పాటించాలని చాలామంది అనుకోవడం లేదు. ఆధునిక యువతలో ధోరణి క్రమంగా పెరుగుతోంది. - దిశ, ఫీచర్స్

## అంతా ఆటోమేటిక్

ప్రైవసీ ఇప్పుడు పూర్తిగా అంతర్ధానం కాలేదు. కానీ ఆటోమేటిక్‌గా మారిపోయింది. మనం స్మార్ట్‌ఫోన్‌లలో స్క్రోల్ చేస్తూ, స్వైప్ చేస్తూ, స్మార్ట్ డివైస్‌లతో మాట్లాడుతుండగా, టెక్నాలజీ మన గురించి మనకు తెలియకుండానే ఎక్కువ సమాచారాన్ని సేకరిస్తోంది. ప్రస్తుతం ఇది యాక్టివ్‌గా ఉందని నిపుణులు అంటున్నారు. ఇలాంటి ట్రాకింగ్ కొన్ని సార్లు డిస్టోపియన్ నవలలాగా అనిపిస్తుంది. రోజువారీ జీవితంలో మనల్ని ట్రాక్ చేసే 10 నిజమైన మార్గాలు ఉన్నాయి. ఇవి సోషల్ మీడియా, సెర్చ్ ఇంజిన్‌లు, ఈమెయిల్‌లు, యాప్‌లు, కుకీలు, మొబైల్ డివైస్‌లు, వై-ఫై, సర్వైలెన్స్ కెమెరాలు, ఆన్‌లైన్ షాపింగ్, హోమ్ డివైస్‌లు వంటివి.

## సెర్చ్ ఇంజిన్ల కీ రోల్

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల విషయానికి ఫేస్‌బుక్ సహా పలు ఇతర వేదికలు కూడా మన రాజకీయ ఆలోచనలు, వయసు, స్నేహితుల లోకేషన్లు, ఉపయోగిస్తున్న డివైస్‌లు వంటి సమాచారాన్ని ట్రాక్ చేసి, వ్యక్తిగతీకరించిన (్రావతీంశీఅఖశ్రీఱఓవం)యాడ్‌లు చూపిస్తాయి. సెర్చ్ రిజల్ట్‌లలో గూగుల్ వంటి ఇంజిన్‌లు మన సెర్చ్ క్వైరీలు, క్లిక్ చేసిన యాడ్‌లు, వీడియోలు, ఇమేజ్‌లు, లింక్‌లను స్టోర్ చేస్తాయి. అయితే అన్నీ ట్రాక్ చేస్తాయని కాదిక్కడ. సోషల్ మీడియా వేదికల్లో ప్రైవసీ ఉంటుందని గుడ్డిగా నమ్మాల్సిన అవసరం లేదనే



విషయాన్ని గుర్తించాలి. ఈమెయిల్‌లలో థర్డ్-పార్టీ కంపెనీలు/యాప్‌లు అంతర్లీనంగా ఉంటాయని నిపుణులు అంటున్నారు. ఎప్పుడు ఏం క్లిక్ చేశాం. ఏం ఓపెన్ చేశాం. ఏ డివైస్ ఉపయోగించాం విషయాలను మన స్థానాన్ని ట్రాక్ చేస్తాయి. యెల్ప్, టిండర్, స్నాప్‌చాట్ వంటివి యాప్‌లు ఇందుకు చక్కటి ఉదాహరణ. ఇవి లొకేషన్ యాక్సెస్ అడిగినప్పుడు ఏం అవుతుందిలే అని అందరూ యాక్సెస్ చేస్తుంటారు. కానీ అవి మనం ఎక్కడున్నామో తెలుసుకుంటాయి. కుకీలు సైట్‌లు మన మునుపటి విజిట్‌లు, ప్రాధాన్యతలు గుర్తుంచుకుని యాడ్‌లు టార్గెట్ చేస్తాయి. అయితే బ్రౌజర్‌లలో వీటిని డిసేబుల్ చేయవచ్చు కూడా.

## హ్యాకర్లు యాక్సెస్ చేయొచ్చు

మొబైల్ డివైస్‌లు సెన్సార్‌ల ద్వారా ఫిజికల్ ఉపయోగాలు లైట్, టెంపరేచర్ వంటి పర్యావరణ కారకాలు, కాల్ రికార్డులు, జీపీఎస్ ద్వారా లొకేషన్‌ను ట్రాక్ చేయడం వంటివి చేస్తాయి. పబ్లిక్ వై-ఫైలు అన్‌సెక్యూర్డ్‌గా ఉంటే హ్యాకర్లు మన డివైస్‌లను యాక్సెస్ చేసి సోషల్ సెక్యూరిటీ, క్రెడిట్ కార్డ్ వివరాలు తీసుకోవచ్చు. సర్వైలెన్స్ కెమెరాలు ప్రపంచవ్యాప్తంగా 245 మిలియన్లు ఇన్‌స్టాల్ అయి మానిటరింగ్ చేస్తున్నాయి. ఆన్‌లైన్ షాపింగ్ మన షాపింగ్ హ్యాబిట్‌ల ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని రివీల్ చేసి టార్గెటెడ్ యాడ్‌లను ఆన్‌లైన్ వేదికల్లో ప్రదర్శిస్తుంది. హోమ్ డివైస్‌లు గూగుల్ హోమ్, అలెక్సా వంటివి క్వైరీలు, సంభాషణలను రికార్డ్ చేస్తాయి. వీటిని యాక్సెస్ చేసి డిలీట్ చేయవచ్చు. డిలీట్ చేయకుంటే ప్రైవసీ రిలేటెడ్ ఇష్యూస్ కూడా తలెత్తవచ్చు. మొత్తానికి ఆధునిక సాంకేతికతను ఉపయోగిస్తున్న ఈ రోజుల్లో ప్రైవసీ గురించి పెద్దగా పట్టింపులు లేకపోవడం, నార్మలైజ్ అనుకోవడం వంటి అభిప్రాయంతో ఉన్నవారికి సమస్య ఏం లేదు. ప్రతీ విషయాన్ని గోప్యతగా భావించేవారికి మాత్రం స్మార్ట్ ఫోన్లు, సోషల్ మీడియా వేదికలు కూడా భద్రతను కల్పించలేవమో!!

# మర్రిముచ్చాల పాఠశాలకు భద్రతా కవచం..

## ప్రహరీ గోడ పనులకు శ్రీకారం...



కొమురవెల్లి//**ఆకాంక్ష జనవరి 28:**మర్రిముచ్చాల: గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రూప్) ఆవరణలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రహరీ గోడ నిర్మాణ పనులకు గ్రామ సర్పంచ్ జంగని రవి సోమవారం శ్రీకారం చుట్టారు. ఉపాధి హామీ పథకం (వీ+బీ=జు+గా) నిధులు రూ.7 లక్షలతో ఈ ప్రహరీ గోడను నిర్మించనున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ జంగని రవి మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల రక్షణ ప్రభుత్వ ప్రథమ ప్రాధాన్యమని స్పష్టం చేశారు. గ్రామంలోని విద్యా సంస్థలకు మౌలిక వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రహరీ గోడ నిర్మాణంతో పాఠశాల ఆవరణకు పూర్తి భద్రత కలగడంతో పాటు విద్యార్థులు నిశ్చింతగా చదువుకునే వాతావరణం ఏర్పడుతుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా విద్య, ఆరోగ్య రంగాల్లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బద్దిపడగ రఘుపతి రెడ్డి, పాఠశాల నిర్వహణ కమిటీ (గావీజ) చైర్మన్ తురాయి సంగీత నవీన్, మాజీ సర్పంచ్ పుల్లం బిక్షపతి గౌడ్, వార్డు సభ్యులు రాజు, నవీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు. అలాగే గ్రామ ప్రముఖులు వంగ రఘుపతి రెడ్డి, రాజిరెడ్డి, బాపు రెడ్డి, శివారెడ్డి, నర్సింలు, ఐలెన్ గౌడ్ తదితరులు హాజరై పనుల ప్రారంభాన్ని అభినందించారు. పాఠశాల అభివృద్ధి దిశగా తీసుకున్న ఈ చర్యపై గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తూ, విద్యార్థుల భవిష్యత్తుకు ఇది ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.

# "సీఎం కప్" కోసం విస్తృత సాధన




కొమురవెల్లి//**ఆకాంక్ష జనవరి 28:**ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ పోటీల్లో భాగంగా కొమురవెల్లి మండలం తపాస్ పల్లి గ్రామ యువకులు విస్తృత సాధన చేస్తున్నారు. గ్రామ స్థాయిలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మండల స్థాయికి ఎంపిక చేశారు. మరో ఒకటి రెండు రోజుల్లో కొమురవెల్లిలో మండల స్థాయి పోటీల్లో తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలోని గ్రౌండ్ లో క్రీడాకారులు ప్రాక్టీస్ చేస్తున్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయిలో అడటమే లక్ష్యమని వారు పేర్కొన్నారు

# సిద్దిపేట జిల్లా కొమురవెల్లిలో పోక్సో కేసు తీర్పు...

## మైనర్ బాలికపై అత్యాచారం....

## నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్ష, రూ.2 లక్షల జరిమానా...

కొమురవెల్లి//**ఆకాంక్ష జనవరి 28:**సిద్దిపేట జిల్లా కొమురవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పోక్సో కేసులో న్యాయస్థానం కీలక తీర్పు వెలువరించింది. మైనర్ బాలికపై అత్యాచారం చేసిన నేరం రుజువు కావడంతో నిందితుడికి 20 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2 లక్షల జరిమానా విధిస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. జరిమానా మొత్తంలో రూ.1,90,000ను బాధితురాలికి పరిహారంగా, రూ.10,000ను ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశించింది. కొమురవెల్లి పోలీస్ స్టేషన్‌లో నేర సంఖ్య 149/2024, బిఎన్ఎస్ సెక్షన్ 65(2) కింద ఈ కేసు నమోదు కాగా, నిందితుడిగా గురువన్నపేట గ్రామానికి చెందిన దూదేకుల శరిఫుద్దిన్ (తండ్రి: బడేసాబ్, వయసు 19 సంవత్సరాలు 2024 నాటికి)పై అభియోగాలు నమోదయ్యాయి. ఇంట్లో ఎవరు లేని సమయంలో పక్కింట్లో నివసించే నిందితుడు మైనర్ బాలికపై అత్యాచారం చేశాడని బాధితురాలి తండ్రి ఫిర్యాదు మేరకు అప్పటి కొమురవెల్లి ఎస్ఐ ఎల్. రాజు కేసు నమోదు చేశారు. అప్పటి చేర్యాల సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎల్. శ్రీను దర్యాప్తు చేపట్టి నిందితుడిని అరెస్టు చేసి న్యాయమూర్తి ముందు హాజరుపర్చి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపించారు. అనంతరం దర్యాప్తు పూర్తిచేసి చార్జిషీట్ దాఖలు చేయగా, ఈ కేసుపై సిద్దిపేట ఫస్ట్ అడిషనల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టులో విచారణ కొనసాగింది. ఇరువురి వాదనలు విన్న అనంతరం ఫస్ట్ అడిషనల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జి శ్రీ జయప్రసాద్ నేరం రుజువైందని నిర్ధారించి నిందితుడికి 20 ఏళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.2 లక్షల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష పడేలా స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎస్. ఆత్మారాములు సమర్థవంతంగా వాదనలు వినిపించారు. కొమురవెల్లి ఎస్ఐ ఎల్. రాజు, ప్రస్తుత ఎస్ఐ మహేష్, అప్పటి చేర్యాల సీఐ ఎల్. శ్రీను, కోర్టు మానిటర్ అధికారులు, కోర్టు విధులు నిర్వహించిన హెడ్ కానిస్టేబుల్ కిష్టయ్య, కోర్టు లైజనింగ్ హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఈ సందర్భంగా కేసు దర్యాప్తు చేపట్టిన పోలీస్ అధికారులు, పబ్లిక్ ప్రాసిక్యూటర్, కోర్టు విధులు నిర్వహించిన అధికారుల సిబ్బందిని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎస్. రష్మీ పెరుమాళ్, ఐపీఎస్ అభినందించారు.

# మున్సిపల్ ఎన్నికల నామినేషన్ సెంటర్లను సందర్శించిన ,ఎసిపి గోదావరిఖని ఎం. రమేష్,..



గోదావరిఖని//**ఆకాంక్ష జనవరి 28:**మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఐదు నామినేషన్ కేంద్రాలను బుధవారం గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రాసేనా రెడ్డి తో కలిసి సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్, ఎన్నికల సిబ్బందితో మాట్లాడి భద్రతా చర్యలు, శాంతియుత వాతావరణంలో నామినేషన్ ప్రక్రియ నిర్వహణపై సూచనలు చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. 100 మీటర్స్ దూరం లోనే అందరి ఆపివేయాలని, నామినేషన్ సెంటర్ లోకి అభ్యర్థి తో పాటు ఇద్దరు వ్యక్తులను మాత్రమే అనుమతించాలని, ఎన్నికల నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలని సూచించారు.

# పర్వత ప్రాంత జీవనోపాధికి ఉపాధి హామీ పథకమే రక్ష పసుల చంటి



వేసవికాలంలో పర్వత ప్రాంతాల్లో నివసించే పేద కుటుంబాలకు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమే జీవనాధారమని, ఈ పథకం కొనసాగితేనే వలస జీవనాలు అడ్డుకట్ట పడతాయని కాంగ్రెస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధికార ప్రతినిధి పసుల చంటి అన్నారు. బోథ్ మండలంలోని నాగపూర్, జైనూరు పల్లె గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలతో కలిసి నిర్వహించిన 'మన్రేగా బచావో సంగ్రామ్' సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్త చట్టం పేరుతో ప్రవేశపెట్టిన సాంకేతిక విధానాలు గ్రామీణ కూలీలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రోజూ రెండుసార్లు ఫోటోలు తీయడం, డిజిటల్ మాస్టర్ల విధానం అమలు చేయడం వల్ల సాధారణ కూలీలకు తమ హాజరు నమోదైందో లేదో కూడా తెలియని పరిస్థితి ఏర్పడుతోందన్నారు. ఐరిష్ విధానం, యుక్తదార విధానం వంటి కొత్త ప్రయోగాలను వెంటనే ఉపసంహరించి, పాత పద్ధతిలోనే పనులు కొనసాగించాలని డిమాండ్ చేశారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకలాంటిదని, రాజకీయ ప్రయోజనాల కోసం పథకాల పేర్లు మారుస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేయడం సరికాదని పసుల చంటి స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలస్యం లేకుండా నిధులు విడుదల చేసి, ఉపాధి పనులు నిరంతరంగా సాగేటట్లు చూడాలని ఆయన కోరారు. లేనిపక్షంలో పర్వత ప్రాంతాల నుంచి వలసలు పెరిగి కుటుంబాలు ఛిన్నాభిన్నం అవుతాయన్నారు. ఈ సమావేశంలో నాగపూర్ సర్పంచ్ సిడాం దేవరావు, దన్నూర్ బి గ్రామ సర్పంచ్ ఎల్మా రోహిణి వినయ్ రెడ్డి, ఉప సర్పంచ్ ప్రభాకర్, గ్రామ పటేళ్లు, యువకులు, పెద్ద సంఖ్యలో ఉపాధి హామీ కూలీలు పాల్గొని తమ సమస్యలను నాయకులకు వివరించారు.

# కాంగ్రెస్ మోసాలను మున్సిపల్ ఎన్నికల్లో నిలదీయాలి...

## రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్...




గోదావరిఖని//**ఆకాంక్ష జనవరి 28:**గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని, ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో ఓట్లు అడిగేందుకు వస్తే కాంగ్రెస్ నాయకులను ప్రజలు నిలదీయాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే, పెద్దపల్లి జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ పిలుపునిచ్చారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రతీ ఇంటికి అభయహస్తం కార్డు పేరిట సంతకాలు చేసి హామీలు ఇచ్చి,అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా మర్చిపోయిందని మండిపడ్డారు. అబద్ధాలకు, మోసాలకు కాంగ్రెస్ పార్టీ కేరాఫ్‌గా మారిందని విమర్శించారు. 20 హామీలు, ఆరు గ్యారెంటీలు ఇచ్చి 100 రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం, రెండేళ్లు గడుస్తున్నా వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, దివ్యాంగులకు డబుల్ పెన్షన్లు, ఆడబిడ్డల వివాహానికి తులం బంగారం, పాఠశాలలు కళాశాలలకు వెళ్లే బాలికలకు సైకిళ్లు, స్కూటీలు, రైతులకు రుణమాఫీ, నిరుద్యోగ యువతకు జాబ్ క్యాలెండర్, విద్యాభరోసా, ఉచిత కరెంట్, గ్యాస్ వంటి పథకాల్లో ఒక్కటైనా సక్రమంగా అమలు చేయలేదని ఆరోపించారు. ఉద్యమ కారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం, రూ.5 లక్షలు ఇస్తామని నమ్మించి మోసం చేశారని, రాజీవ్ యువకిరణాల పేరుతో నాలుగుసార్లు దరఖాస్తులు తీసుకుని ఇప్పుడు వాటి జాడే లేదన్నారు. ఎన్నికల సమయంలో దొంగ హామీలు ఇవ్వడం, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని మర్చిపోవడం కాంగ్రెస్‌కు పరిపాటిగా మారిందని తీవ్రంగా విమర్శించారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నప్పటికీ మున్సిపల్ సిబ్బంది బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీలను మాత్రమే తొలగించి, కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీలను తొలగించక పోవడం ఏమిటని ప్రశ్నించారు. అధికార పార్టీకి ఎన్నికల కోడ్ వర్తించదా అని నిలదీశారు. మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పార్టీ సర్వే సమన్వయ కమిటీలే ఎంపిక చేస్తాయని సోషల్ మీడియాలో తామే టికెట్ పొందినట్లు ఎలాంటి ప్రచారాలు చేయవద్దని సూచించారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పని చేసి రామగుండం మేయర్ పీఠంపై గులాబీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు మూల విజయరెడ్డి, నడిపెల్లి అభిషేక్‌రావు, గోపు అయిలయ్య యాదవ్, నారాయణదాసు మారుతి, చింటూ, శాంతలక్ష్మి, ఆవునూరి వెంకటేష్, బచ్చాల రాములు, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి...




నాగర్ కర్నూల్//**ఆకాంక్ష జనవరి 28:** ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా జరగనున్న సార్వత్రిక సమ్మెను కార్మిక వర్గం సమిష్టిగా పాల్గొని జయప్రదం చేయాలని సీఐటీయూ, ఏఐటీయూసీ నాయకులు పిలుపునిచ్చారు. కార్మిక వ్యవస్థను పూర్తిగా విచ్చిన్నం చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరించి కొనసాగించాలని, వీ రామ్ జి (వీరాంజీ) చట్టాన్ని ఉపసంహరించుకోవాలని, జాతీయ విత్తన బిల్లును రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 12న నిర్వహించనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 13 సంవత్సరాల కాలంలో దేశంలో కార్మిక ఉద్యమాల ద్వారా సాధించుకున్న 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్స్‌ను తీసుకురావడం జరిగిందన్నారు. ఈ లేబర్ కోడ్స్ ద్వారా కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసుకునే హక్కును కాలరాస్తూ, ఈఎస్ఐ, పీఎఫ్, కనీస వేతనాలు వంటి మౌలిక సౌకర్యాలను బలహీనపరుస్తూ, పూర్తిగా పెట్టుబడి దారులకు అనుకూలంగా చట్టాలు రూపొందించారని తీవ్రంగా విమర్శించారు. కనీస వేతనాలు అమలు చేయకుండా కార్మికులతో వెట్టి చాకిరీ చేయిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూపీఏ ప్రభుత్వ హయాంలో వామపక్షాల పోరాటాల ఫలితంగా సాధించుకున్న మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నీరుగార్చే కుట్రకు కేంద్ర ప్రభుత్వం పాల్పడుతోందని వారు ఆరోపించారు. గతంలో 90 శాతం నిధులు ఇచ్చిన కేంద్రం ప్రస్తుతం కేవలం 60 శాతం మాత్రమే ఇస్తామని, మిగిలిన 40 శాతం రాష్ట్రాలే భరించాలని చెప్పడం ద్వారా పథకం నుంచి తప్పించుకోవాలని చూస్తోందన్నారు. గాంధీని చంపిన గాడ్సే వారసులు దేశాన్ని పాలిస్తున్నారని, అందుకే మహాత్మా గాంధీ పేరును తొలగించి వీరాంజీ పేరును తీసుకురావడం జరిగిందని విమర్శించారు. మల్టీనేషనల్ కంపెనీల లాభాల కోసమే జాతీయ విత్తన బిల్లును తీసుకువచ్చారని, అలాగే విద్యుత్ సవరణ బిల్లు ద్వారా రైతులకు, గృహ వినియోగదారులకు అందుతున్న సబ్సిడీలను ఎత్తివేసే ప్రయత్నం జరుగుతోందని తెలిపారు. రాష్ట్రాల హక్కులను హరించేందుకు కేంద్రం కుట్ర చేస్తోందని ఆరోపించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తూ కార్మిక చట్టాలను పూర్తిగా చిన్నాభిన్నం చేయడానికి పూనుకుందని, కార్మిక వ్యవస్థను విచ్ఛిన్నం చేసిన ఏ ప్రభుత్వం కూడా ఎక్కువ కాలం అధికారంలో నిలవలేదని, ఇదే గతి ప్రస్తుత ప్రభుత్వానికి కూడా తప్పదని హెచ్చరించారు. నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య, ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నపాగ శ్రీనివాసులు, ఏఐటీయూసీ జిల్లా హమాలి యూనియన్ నాయకులు గొర్ల సత్యం, శ్రీనివాసులు, సిద్దేశ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లలు దాటేలా ఏడుపాయల వనదుర్గా మాత జాతర....

## నిర్వహణకు పకడ్బందీ చర్యలు...






మెదక్, **ఆకాంక్ష జనవరి 28:**పవిత్ర ఏడుపాయల వనదుర్గా మాత జాతరను రాష్ట్ర సరిహద్దులు దాటేలా ఘనంగా నిర్వహించాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అధికారులను ఆదేశించారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు సమన్వయంతో పూర్తి చేయాలని సూచించారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో గురువారం జిల్లా అదనపు ఎస్పీ మహేందర్, జిల్లా అదనపు కలెక్టర్ నగేష్, నర్సాపూర్ ఆర్డీవో మైపాల్ రెడ్డి, డీఎస్పీ ప్రసన్నకుమార్‌తో పాటు వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ, ఏడుపాయల వనదుర్గా మాత జాతర సందర్భంగా భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు పార్కింగ్ సదుపాయాలు, విద్యుత్, తాగునీరు, బార్కెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతర పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా పారిశుధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని, మరుగుదొడ్లు, చెత్త సేకరణ, బ్లీచింగ్ పౌడర్ వినియోగం, దోమల నివారణకు ఫాగింగ్ వంటి కార్యక్రమాలు ఎప్పటికప్పుడు నిర్వహించాలని సూచించారు. భక్తుల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, అవసరమైన చోట్ల సైన్‌బోర్డులు ఏర్పాటు చేయాలని, అంబులెన్సులు, వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో ఉంచాలని తెలిపారు. వ్యాధుల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, కోవిడ్-19 దృష్ట్యా జాగ్రత్తలు పాటించాలని అధికారులకు సూచించారు. రవాణా సౌకర్యాలు, బస్సులు, వాహనాల నియంత్రణ, గజ ఈతగాళ్ల ఏర్పాటు, అన్ని కీలక ప్రాంతాల్లో సీసీ కెమెరాలు, పోలీస్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. భక్తుల దర్శనానికి క్యూలైన్‌లు సక్రమంగా ఏర్పాటు చేసి, అగ్ని ప్రమాదాల నివారణకు అగ్నిమాపక యంత్రాలు సిద్ధంగా ఉంచాలని తెలిపారు. స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల విక్రయానికి ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. జాతరలో అధిక ధరలకు వస్తువులు విక్రయించకుండా కఠిన చర్యలు తీసుకోవాలని, తినుబండారాలలో రంగులు కలపకుండా పర్యవేక్షణ చేయాలని, 18 సంవత్సరాలు నిండని వారికి ఎలాంటి మత్తు పదార్థాలు విక్రయించరాదని స్పష్టం చేశారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో జాతరను విజయవంతంగా నిర్వహించాలని, క్షేత్రస్థాయిలో ఏడుపాయలకు వెళ్లి పరిస్థితులను పరిశీలించి శనివారం వరకు జాతరకు సంబంధించిన యాక్షన్ ప్లాన్ రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ సంరక్షణకు శాస్త్రీయంగా మైనింగ్ మూసివేత......

## కేంద్ర గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి...




పెద్దపల్లి//**ఆకాంక్ష జనవరి 28:**పర్యావరణాన్ని కాపాడే దిశగా ఖనిజాల మైనింగ్ ముగిసిన అనంతరం మైనింగ్ మూసివేత కార్యక్రమాలు శాస్త్రీయంగా నిర్వహించాలని కేంద్ర గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. మైనింగ్ కార్యకలాపాల వల్ల పర్యావరణం, అడవులు దెబ్బతింటున్నాయనే ప్రజల్లో ఉన్న అపోహలను తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని ఆయన అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్లతో కేంద్ర గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మైనింగ్ శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఈ సమీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ మైనింగ్ క్లోజర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్లు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆదేశించారు. మైనింగ్ మూసివేతకు ముందు, తర్వాత పరిస్థితుల్లో ఉన్న మార్పులు స్పష్టంగా కనిపించేలా ఫోటోగ్రాఫిక్ రికార్డు నిర్వహించాలని సూచించారు. మైనింగ్ కార్యకలాపాలు ముగిసిన ప్రాంతాలు మళ్లీ పూర్వ స్థితికి చేరుకునేలా అన్ని రకాల పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని అన్నారు. మైనింగ్ క్లోజర్ అనంతరం ఆ ప్రాంతాల్లో స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లు, పారిశ్రామిక వార్డులు, వాణిజ్య సముదాయాలు, గ్రీన్ ఫీల్డ్ ఎనర్జీ ప్రాజెక్టులు, పర్యాటక కేంద్రాల అభివృద్ధి వంటి అంశాలపై అవకాశాలు పరిశీలించాలని అన్నారు. ఈ పనుల కోసం డి.ఎం.ఎఫ్.టి నిధులను వినియోగించాలని స్పష్టం చేశారు. మైనింగ్ ప్రభావిత ప్రాంతాల్లో కనెక్టివిటీ పెంపుదల, స్థానిక ప్రజలకు మెరుగైన విద్యా, వైద్య సదుపాయాల కల్పనకు డి.ఎం.ఎఫ్.టి నిధులు ఉపయోగించాలని మంత్రి ఆదేశించారు. ఛత్తీస్‌గఢ్‌లోని ఒక జిల్లాలోనే 3,480 కోట్ల రూపాయల డి.ఎం.ఎఫ్.టి నిధులు ఉన్నాయని పేర్కొంటూ, ఈ నిధులను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మైనింగ్ క్లోజర్‌ను శాస్త్రీయంగా అమలు చేస్తున్న వివరాలను సామాజిక మాధ్యమాలు, మీడియా ద్వారా ప్రజలకు తెలియ జేయాలని అన్నారు. మైనింగ్ వల్ల ప్రభావితమైన గ్రామాల్లో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కింద ప్రజల ఇళ్లపై సోలార్ విద్యుత్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని మంత్రి ఆదేశించారు. లబ్ధిదారుల వాటా కోసం డి.ఎం.ఎఫ్.టి నిధులు వినియోగించేందుకు ప్రభుత్వం మార్గదర్శకాలు జారీ చేసిందని తెలిపారు. కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి మైనింగ్ ప్రభావిత గ్రామాల్లో ప్రజలకు ఉచిత విద్యుత్తు సోలార్ ప్యానెల్స్ అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇకపై నూతన మైనింగ్ ప్రణాళికలు రూపొందించే దశలోనే మైనింగ్ క్లోజర్, పర్యాటక ప్రాంతాలుగా అభివృద్ధి చేసే కార్యాచరణను కూడా సిద్ధం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. మైనింగ్ ద్వారా వచ్చే ఆదాయంలో 25 శాతం నిధులను స్థానిక ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు వినియోగించాలని అన్నారు. దేశ వ్యాప్తంగా గుర్తించిన 147 మైన్స్‌లలో గత ఏడాది 24 మైన్స్‌ను శాస్త్రీయంగా మూసివేసినట్లు మంత్రి వెల్లడించారు. రాబోయే మూడు సంవత్సరాల్లో మిగిలిన మైన్స్‌ను కూడా శాస్త్రీయ పద్ధతిలో మూసివేసే లక్ష్యంతో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ప్రతి జిల్లాలో మైన్స్ మూసివేత కోసం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు, ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియా బోగస్ ప్రచారానికి మీడియా అడ్డుకట్ట వేయాలి....

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్...



గోదావరిఖని, **ఆకాంక్ష జనవరి 28:**సోషల్ మీడియా వేదికగా జరుగుతున్న బోగస్ ప్రచారానికి మీడియా, పత్రికలు అడ్డుకట్ట వేసేలా బాధ్యతాయుతమైన వార్తలను ప్రచురించాలని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్ పిలుపునిచ్చారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన క్లబ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో ప్రశ్నించే స్వరం ఉంటేనే పాలకులు తమ తప్పులను తెలుసుకుని సరిదిద్దుకునే అవకాశం ఉంటుందని అన్నారు. అయితే వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకుని అసభ్యకర వ్యాఖ్యలు చేస్తూ సోషల్ మీడియాలో సాగుతున్న దుష్ప్రచారానికి కఠినంగా అడ్డుకట్ట వేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజంలో జరిగే మంచి విషయాలను ప్రోత్సహిస్తూ, తప్పులను నిర్భయంగా ఎత్తిచూపే పాత్రను మీడియా నిర్వర్తించాలని సూచించారు. ప్రజలను మేల్కొలిపేలా, బాధ్యతాయుతంగా వార్తా కథనాలు ఉండాలని అన్నారు. రామగుండం నియోజకవర్గంలో భవిష్యత్ తరాలకు బంగారు బాట వేయాలనే లక్ష్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. శాశ్వత నిర్మాణాలు, మౌలిక వసతుల అభివృద్ధి ద్వారా నియోజకవర్గాన్ని ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు. ఈ అభివృద్ధి ప్రయాణంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కూడా సహకారం అందించాలని కోరారు. రామగుండం ప్రాంతం వ్యాపార కేంద్రంగా, బిజినెస్ హబ్‌గా మారేందుకు విస్తృత అవకాశాలు ఉన్నప్పటికీ సరైన వసతులు, రోడ్డు కనెక్టివిటీ లేకపోవడం వల్ల అభివృద్ధి వెనుకబడిందని అన్నారు. ఒకప్పుడు నగరంగా ఉన్న గోదావరిఖని ప్రాంతం ప్రస్తుతం వెనుకబడగా, అప్పట్లో చిన్న ప్రాంతంగా ఉన్న మంచిర్యాల పెద్ద పట్టణంగా ఎదిగిందని పేర్కొన్నారు. గోదావరిఖని ప్రజలు షాపింగ్ కోసం మంచిర్యాలకు వెళ్లాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయని, గత పాలకుల నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఆరోపించారు. గతంలో జరిగిన తప్పిదాలను సరిదిద్దుతూ రామగుండాన్ని అభివృద్ధి పథంలో నడిపించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు. గోదావరిఖని ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో క్లబ్ ప్రధాన కార్యదర్శి గడ్డం శ్యామ్‌కుమార్, కోశాధికారి రాజ్‌కుమార్, మాజీ అధ్యక్షులు, కార్యదర్శులు పూదరి కుమార్, పందిళ్ల శ్యామ్, సీనియర్ సభ్యులు అల్లెంకి లచ్చయ్య, కోళ్ల లక్ష్మణ్, దయానంద్ గాంధీ, పాలకుర్తి విజయ్, శేఖర్ రెడ్డి, జక్కం సత్యనారాయణ, మల్లిక్, వాసు, రంగు రాజయ్య, సందుపట్ల తిరుపతి రెడ్డి, రంగు తిరుపతి, కంది నాగరాజు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు.....

## పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష...



పెద్దపల్లి//**ఆకాంక్ష జనవరి 28:** పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు అర్బన్ లోకల్ బాడీస్ ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ జారీ చేశామని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో వచ్చిందని కలెక్టర్ తెలిపారు. నేటి నుంచి జనవరి 30 వరకు నామినేషన్లను స్వీకరిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి, మంథని సుల్తానాబాద్ మున్సిపాలిటీలలో మున్సిపల్ కార్యాలయాలలో నామినేషన్లు స్వీకరిస్తున్నామని, రామగుండం నగరపాలక సంస్థకు సంబంధించి నామినేషన్ స్వీకరణ కోసం 8 సెంటర్లను ఏర్పాటు చేశామని అన్నారు. జిల్లాలోని 3 మున్సిపాలిటీలు, రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న 124 వార్డుల పరిధిలో 62 రిటర్నింగ్ అధికారులు, 62 అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు నియమించామని తెలిపారు. నామినేషన్ల స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎలక్షన్ అబ్జర్వర్లు పద్మజ రాణి, సుజాత, మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేత్రదాత రామడుగు భూమక్క సంస్మరణ సభ..

## ఓదెలలో ఘనంగా నిర్వహణ



ఓదెల//**ఆకాంక్ష జనవరి 28 :** నేత్రదాత రామడుగు భూమక్క సంస్మరణ సభను బుధవారం రోజు ఓదెలలోని వారి స్వగృహంలో కుటుంబ సభ్యులు మరియు సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ మేరుగు భీష్మాచారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వచ్చిన బంధుమిత్రులకు నేత్ర, అవయవ మరియు శరీర దానాల ప్రాధాన్యతపై అవగాహన కల్పించారు. అనంతరం సదాశయ ఫౌండేషన్ జ్ఞాపికను రామడుగు భూమక్క గారి కూతురు కనకలక్ష్మి, అల్లుడు రవి, మనుమడు రాకేష్, మనుమరాలు అలేఖ్యలకు అందజేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేరుగు సారంగం, డాక్టర్ శంకర్, జీడి నవీన్, మడికొండ వీరయ్య, పద్మ, రాకేష్, కిరణ్, సమ్మయ్య, రామడుగు స్వరూప తదితరులు పాల్గొని నేత్రదాత రామడుగు భూమక్క గారికి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను అభినందించారు. ఇద్దరు అంధులకు చూపును ప్రసాదించిన ఈ మహత్తర దానానికి గాను కుటుంబ సభ్యులకు సదాశయ ఫౌండేషన్ జాతీయ అధ్యక్షులు శ్రవణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, గౌరవ అధ్యక్షులు రామకృష్ణారెడ్డి, ముఖ్య సలహాదారు రమేష్, ప్రచార కార్యదర్శి వాసు, జిల్లా గౌరవ అధ్యక్షులు లగిశెట్టి చంద్రమౌళి కృతజ్ఞతలు తెలిపారు.

# పంట మార్పిడితో రైతులకు బహుళ లాభాలు..

## ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల రాజేష్‌రెడ్డి....



నాగర్‌కర్నూల్ టౌన్//**ఆకాంక్ష జనవరి 28 :** ఒకే పంటను సంవత్సరాల తరబడి సాగు చేయకుండా పంట మార్పిడి పద్ధతిని అనుసరిస్తే నేల సారవంతం కాపాడబడడంతో పాటు అధిక దిగుబడులు, నాణ్యమైన ఉత్పత్తి లభిస్తుందని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల రాజేష్‌రెడ్డి తెలిపారు. బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా పాలెం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఆడిటోరియంలో కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ వ్యవసాయ పరిశోధన సంస్థ సహకారంతో నిర్వహించిన రైతులకు ఉచిత మినుము విత్తన చిరు సంచుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు బాగుంటేనే దేశం బాగుంటుందని పేర్కొంటూ, పంట మార్పిడి వల్ల నేలలోని పోషకాలు సమతుల్యంగా ఉండి దీర్ఘకాలంలో వ్యవసాయం లాభసాటిగా మారుతుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల్ల చిన్నారెడ్డి మాట్లాడుతూ పప్పు దినుసుల సాగులో దేశం ఇంకా స్వయం సమృద్ధి సాధించలేదని, ఈ రంగంలో వెనుకబడి ఉన్నామని పేర్కొన్నారు. రైతులు నాణ్యమైన పప్పు దినుసుల సాగుపై దృష్టి సారించి ఆర్థికంగా ఎదగాలని సూచించారు.



కార్యక్రమం అనంతరం రైతులు శాస్త్రవేత్తల మధ్య ముఖాముఖి చర్చ గోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలు, సమస్యలకు శాస్త్రవేత్తలు పరిష్కార మార్గాలను వివరించారు. తక్కువ కాలంలో మినుము పంటను తక్కువ విస్తీర్ణంలో సాగు చేసి అధిక దిగుబడులు సాధించి ఎక్కువ లాభాలు పొందవచ్చని శాస్త్రవేత్తలు సూచించారు. సమైక్య హైదరాబాద్ సహకారంతో నాణ్యమైన విత్తనోత్పత్తి చేపట్టాలని రైతులను కోరారు. ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం పాలెం అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, నూనెగింజల ప్రధాన శాస్త్రవేత్త ఇన్‌చార్జ్ డాక్టర్ శ్రీధర్ మాట్లాడుతూ రైతులు విత్తనోత్పత్తిపై ప్రత్యేక దృష్టి పెట్టి, శాస్త్రవేత్తల సలహాలు పాటిస్తూ నాణ్యమైన విత్తనాలను తమ స్థాయిలోనే ఉత్పత్తి చేసుకుంటే ఆర్థికంగా మరింత ముందుకు వెళ్లవచ్చని తెలిపారు. అగ్రికల్చర్ బీఎస్సీ కళాశాల పాలెం అసోసియేట్ డీన్ డాక్టర్ బి. పుష్పవతి మాట్లాడుతూ రైతులు కేవలం ఆహార భద్రతకే కాకుండా పోషకాహార భద్రతపై కూడా దృష్టి పెట్టాలని సూచించారు. కృషి విజ్ఞాన కేంద్రం పాలెం కోఆర్డినేటర్ డాక్టర్ పి. శ్రీదేవి మాట్లాడుతూ కృషి విజ్ఞాన కేంద్రం ద్వారా జిల్లా వ్యాప్తంగా సాగు విస్తీర్ణం, దిగుబడులు విత్తన ఉత్పత్తి ఇటీవలి కాలంలో గణనీయంగా పెరిగినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీఎఫ్ హైదరాబాద్‌కు చెందిన జగదీశ్వర్‌రెడ్డి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు డాక్టర్ ఆదిశంకర్ శైల, జిల్లా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు, ఆదర్శ రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏడుపాయల దేవస్థానమునకు నూతన ఈవో గా వీరేశం....



మెదక్//**ఆకాంక్ష జనవరి 28 :** రాష్ట్రంలో ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రమైన పాపన్నపేట మండలం ఏడుపాయల వనదుర్గా మాత ఆలయ ఈవోగా ఎం.వీరేశంను నియమిస్తూ దేవాదాయ ధర్మాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ శ్రీనివాస్ రావు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలోని కుషాయిగూడలో ఉన్న శ్రీ పద్మావతి వెంకటేశ్వర స్వామి ఆలయం నుంచి ఏడుపాయల వనదుర్గామాత ఆలయ ఈవోగా బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన ఉమ్మడి జిల్లా అసిస్టెంట్ కమిషనర్ చంద్రశేఖర్ ను రంగారెడ్డి దేవాదాయ ధర్మాదాయ శాఖకు బదిలీ చేశారు. దీంతో బుధవారం ఈఓవీరేశం ఆలయానికి చేరుకొని వనదుర్గామాత దర్శనం అనంతరం బాధ్యతలు చేపట్టారు. వీరేశం ఆలయానికి చేరుకొని వనదుర్గామాత దర్శనం అనంతరం బాధ్యతలు చేపట్టారు. నూతన ఈవో వీరేశం మాట్లాడుతూ.. ఏడుపాయల దేవస్థానమును ప్రభుత్వ చౌరవతో మరింత అభివృద్ధి చేస్తానని, భక్తులకు ఎలాంటి ఆ వాంఛనీయ సంఘటనలు జరగకుండా ఉంటానని తెలిపాడు, పలువురు నాయకులు, ఎండోమెంట్ సిబ్బంది స్వాగతం పలికారు.ం

# కౌన్సిలర్ అభ్యర్థిగా నామినేషన్

# దాఖలు ఇల్లందుల రజిని కృష్ణమూర్తి...



పెద్దపల్లిటౌన్ /**ఆకాంక్ష జనవరి 28 :** పెద్దపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు కౌన్సిలర్ స్థానానికి ఇల్లందుల రజిని కృష్ణమూర్తి బుధవారం తన నామినేషన్‌ను దాఖలు చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రజాసేవే పరమావధిగా తాను ఎన్నికల బరిలో నిలిచానన్నారు. వార్డు ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా, నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. వార్డులోని ప్రతి సమస్యపై తనకు అవగాహన ఉందని, తనను గెలిపిస్తే వార్డును అన్ని విధాలుగా అభివృద్ధి చేసి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతానని స్పష్టం చేశారు. స్థానికంగా ఉంటూ, ప్రజల మనిషిగా పనిచేసే తనకు ఒక్కసారి అవకాశం ఇచ్చి, భారీ మెజారిటీతో గెలిపించాలని 29వ వార్డు ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.

# నాగర్‌కర్నూల్ జిల్లా పాలెం గ్రామానికి అరుదైన గౌరవం...

## రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును కలిసిన డా. భీమ్ భరత్ రాంచందర్..



నాగర్‌కర్నూల్, **ఆకాంక్ష జనవరి 28:** నాగర్‌కర్నూల్ జిల్లా బిజినేపల్లి మండలంలోని పాలెం గ్రామానికి చెందిన విద్యార్థి డా. భీమ్ భరత్ రాంచందర్ దేశస్థాయిలో గ్రామ ప్రతిష్ఠను చాటి చెప్పారు. పాలెం గ్రామానికి చెందిన అడ్వకేట్ బోనాసి రాంచందర్ కుమారుడైన డా. భీమ్ భరత్ రాంచందర్ నేడు దేశ ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి ద్రౌపతి ముర్మును ఢిల్లీలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించిన నేషనల్ పరేడ్‌కు ఎంపికై పరేడ్ టీంతో కలిసి రాష్ట్రపతిని కలవడం పాలెం గ్రామానికి గర్వకారణంగా నిలిచింది. ప్రస్తుతం డా. భీమ్ భరత్ రాంచందర్ ఎంబీబీఎస్ చివరి సంవత్సరం చదువుతున్నారు. విద్యారంగంలో తన ప్రతిభతో ముందుకు సాగుతూ, జాతీయ స్థాయిలో జరిగిన పరేడ్‌లో పాల్గొనే అవకాశం దక్కించుకోవడం ద్వారా పాలెం గ్రామ విద్యార్థుల సత్తాను మరోసారి నిరూపించారు. రాష్ట్రపతిని ప్రత్యక్షంగా కలిసే అరుదైన అవకాశం లభించడంతో గ్రామస్తుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. పాలెం గ్రామానికి గతంలోనూ విశేషమైన గుర్తింపు ఉంది. కీ.శే. సుబ్బయ్య దేశ ప్రధాని ఇందిరాగాంధీని అప్పట్లో గ్రామానికి తీసుకొచ్చి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన చరిత్ర ఉంది. అలాంటి చరిత్ర కలిగిన గ్రామంలో ఇప్పుడు డా. భీమ్ భరత్ రాంచందర్ వంటి యువత దేశస్థాయిలో గుర్తింపు పొందడం మరింత గర్వకారణంగా మారింది. పట్టుదల, కష్టపడి చదివే తత్వం ఉంటే పాలెం గ్రామ విద్యార్థులు ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించగలరని డా. భీమ్ భరత్ రాంచందర్ మరోసారి రుజువు చేశారని గ్రామ పెద్దలు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వర్కాల రాజు, సొప్పరి పరుశరాములు, మల్లికార్జున్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. రాజకీయాలు, జెండాలు పక్కనబెట్టి గ్రామంలోని విద్యార్థులను విద్యారంగంలో మరింతగా ప్రోత్సహించి, ఉన్నత స్థానాలకు చేరుకునేలా ప్రతి ఒక్కరూ తోడ్పడాలని వారు పిలుపునిచ్చారు. పాలెం గ్రామం పేరు దేశవ్యాప్తంగా మార్మోగడం గ్రామ ప్రజలందరికీ గర్వకారణమని, భవిష్యత్తులో మరెన్నో విజయాలు సాధించాలని డా. భీమ్ భరత్ రాంచందర్‌కు గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు.

# కార్మికులతో పెట్టుకున్న ఏ ప్రభుత్వాలు మనుగడ సాధించలేదు.

## సిఐటియు జిల్లా నాయకులు ఎం బి నర్సారెడ్డి.

## అధికారులకు కార్మికుల పక్షాన సమ్మె నోటీసులు అందించిన సిఐటియు.





భద్రాచలం//**ఆకాంక్ష జనవరి 28 :** కార్మికులను ఇబ్బందులకు గురిచేసి వారి ఆగ్రహానికి గురైన ఏ ప్రభుత్వాలు ఇప్పటివరకు మనుగడ సాధించిన చరిత్ర లేదని కార్మికులతో పెట్టుకుంటే కచ్చితంగా పాతాళంలో కలిసిపోవడం ఖాయమని సిఐటియు జిల్లా నాయకులు ఎంబి నర్సారెడ్డి హెచ్చరించారు. బుధవారం ఫిబ్రవరి 12 తారీఖున జరిగే సార్వత్రిక సమ్మె నోటీసులను జిసిసి మేనేజర్ తో పాటు మండల విద్యాధికారి తోటమల్ల రమకు కార్మికులతో కలిసి అందించారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ కార్మిక చట్టాలను తుంగలో తొక్కి వాటి స్థానంలో కోడ్లను తీసుకువచ్చి హక్కులను కాల రాస్తున్నారని ఆరోపించారు. దేశంలో మోడీ అధికారం చేపట్టిన నాటి నుండి ఒక్కొక్కటిగా కార్మికుల హక్కులను, స్వేచ్ఛను హరిస్తున్నారని ఆరోపించారు. ఎన్నో వేలమంది కార్మికులు తమ ప్రాణాలను బలిదానం చేసి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని సైతం మోడీ తుంగలో తొక్కుతున్నారని ఆరోపించారు. కార్మికులకు ఇవ్వాల్సిన కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వకుండా పని గంటలు పెంచే కుట్రలు చేస్తున్నారని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 12వ తారీఖున దేశవ్యాప్తంగా కార్మికులు సార్వత్రిక సమ్మెకు తల పెట్టారని అన్నారు. కార్మిక చట్టాల స్థానంలో నూతనంగా తీసుకొచ్చిన కోడ్లను రద్దు చేయడంతో పాటు కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలని పనిచేసే చోట భద్రత పాటు రక్షణ కల్పించాలని మహిళా కార్మికులకు ప్రత్యేక సదుపాయాలను కల్పించాలనే డిమాండ్లతో ఈ సార్వత్రిక సమ్మెకు కార్మికులు పూనుకున్నారని అన్నారు. 12వ తారీకున జరిగే సార్వత్రిక సమ్మెతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అధికార మత్తు వదులుతుందని అన్నారు. కార్మికులు వారి హక్కుల కోసం తలపెట్టిన ఈ సార్వత్రిక సమ్మెకు అధికారులు సైతం పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. జిసిసి శాఖలో కార్మికులు సరిపోను వేతనాలు పడక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులు సైతం ఎన్నో సంవత్సరాలుగా అదే వృత్తిలో కొనసాగుతున్నా, ఇప్పటికీ ఉద్యోగ భద్రత లేకుండా పోతుందని, భోజన బిల్స్ సైతం సకాలంలో అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని నర్సారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. రాజకీయాలకు అతీతంగా కార్మికులందరూ ఒక్క తాటిపైకి వచ్చి ఫిబ్రవరి 12వ తారీకున జరిగే సమ్మెను విజయవంతం చేసి కార్మికుల ఐక్యతను ప్రపంచానికి తెలియజేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నకిరేకంటి నాగరాజు ,పారేల్లి సంతోష్ కుమార్ ,పిలక శివకుమారి సిహెచ్ రమా, జ్యోతి, నాగమణి,రాజేశ్వరి రామారావు,సుబ్రహ్మణ్యం ప్రసాదు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్నేషనల్ రోలర్ హ్యాండ్‌బాల్...

## ఛాంపియన్‌షిప్2026లో భారత్‌కు నాలుగు స్వర్ణ పతకాలు...



ఉప్పల్//**ఆకాంక్ష జనవరి 28 :** నేపాల్ వేదికగా ఈ నెల 23, 24 తేదీల్లో ఖాట్మండులోని దార్చొక్ రిక్రియేషనల్ సెంటర్‌లో నిర్వహించిన తొలి అంతర్జాతీయ రోలర్ హ్యాండ్‌బాల్ స్కేటింగ్ ఛాంపియన్‌షిప్2026లో భారత జట్టు అద్భుత ప్రదర్శనతో నాలుగు బంగారు పతకాలను సాధించి దేశానికి గర్వకారణంగా నిలిచింది. అండర్9, అండర్12, అండర్14, అండర్17 విభాగాల్లో పాల్గొన్న భారత బాలబాలికలు అన్ని విభాగాల్లోనూ స్వర్ణ పతకాలు సాధించి తొలి ఛాంపియన్‌షిప్‌ను కైవసం చేసుకున్నారు. పలుదేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొన్న ఈ అంతర్జాతీయ పోటీలో తెలంగాణకు చెందిన చిన్నారులు తమ ప్రతిభతో ప్రత్యర్థులను మట్టికరిపించి, భారత జెండాను అంతర్జాతీయ వేదికపై గర్వంగా ఎగురవేశారు. వేగం, సమన్వయం, నైపుణ్యంతో కూడిన ఆటతీరుతో ప్రేక్షకులను ఆకట్టుకున్న భారత జట్టు ప్రతి మ్యాచ్‌లోనూ ఆధిపత్యం చెలాయించింది. ఈ ఘన విజయాన్ని పురస్కరించుకొని తెలంగాణ రోలర్ హ్యాండ్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉప్పల్‌లో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు. విజేతలైన పిల్లలకు శాలువాలు, బొకేలు, పూలదండలు, స్వీట్లతో ఘనంగా సత్కరించారు. అంతే కాకుండా ఈ విజయానికి ముఖ్య కారణమైన కోచ్‌లు సయ్యద్ ముక్తార్, అజార్ అలీ, అయబ్ అలీలను ప్రత్యేకంగా సన్మానించి అభినందనలు తెలిపారు. తెలంగాణ తెలుగు జాతి చిచ్చర పిడుగులుగా పేరుగాంచిన ఈ స్కేటింగ్ చిన్నారులు కోచ్‌లు సయ్యద్ ముక్తార్ అజార్ అలీ, నాయబ్ అలీ, అబ్దుల్ రకీబ్ ఆధ్వర్యంలో నేపాల్‌లో అత్యుత్తమ ఆటతీరును ప్రదర్శించి భారత్‌కు నాలుగు గోల్డ్ మెడల్స్ తీసుకువచ్చారు. తొలి అంతర్జాతీయ ఛాంపియన్‌షిప్‌లోనే విజేతలుగా నిలవడం పట్ల క్రీడా వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి. ఆర్‌హెచ్‌ఎస్‌ఎఫ్ఐ అఫీషియల్ & కోచ్ ఇండియా సయ్యద్ ముఖ్తార్ పాషా, అజహర్ అలీ, నాయబ్ అలీ, టీమ్ మేనేజర్ దుర్గా, టీమ్ ఇండియా ఆర్గనైజర్స్, ఆర్‌హెచ్‌ఎస్‌ఎఫ్ఐ (తెలంగాణ) కోచ్ సయ్యద్ ముక్తార్, ఎస్ఏఎస్ఏఎస్ సెక్రటరీ జనరల్, ఆర్‌హెచ్‌ఎస్‌ఎఫ్ఐ అధ్యక్షుడు అర్పణ్ సింగ్, ట్రెజరర్ సంతోష్ కథల్క్, కార్యదర్శి రతుజా పాటిల్, టి.కె.తోంబ్రే పాటిల్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజేతలను అభినందించారు. అంతర్జాతీయ స్థాయిలో తమ పిల్లలు సాధించిన ఈ ఘన విజయం పట్ల తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. భారత క్రీడా చరిత్రలో ఈ విజయం మరో మైలురాయిగా నిలుస్తుందని క్రీడాభిమానులు కొనియాడుతున్నారు.

# పదికి పది మున్సిపాలిటీలు కాంగ్రెస్‌వే...

## ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ధీమా..



గోదావరిఖని//**ఆకాంక్ష జనవరి 28 :** పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో ఉన్న పదికి పది మున్సిపాలిటీలను కాంగ్రెస్ పార్టీ గెలుచుకోబోతుందని మున్సిపాలిటీల ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం రామగుండం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్‌తో కలిసి పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలోని మున్సిపాలిటీలలో పార్టీ బలాబలాలు, టికెట్ల కేటాయింపులపై విస్తృతంగా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రులు విలేకరులతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ పార్టీ నాయకులు హరీష్ రావు, కేటీఆర్‌లు తమకు చెందిన పత్రికలు, మీడియా, సోషల్ మీడియా ద్వారా తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. సింగరేణి సంస్థలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఒక్క కొత్త నిబంధన కూడా తీసుకురాలేదని స్పష్టం చేశారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ నిబంధన కూడా గత ప్రభుత్వమే ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ విషయాన్ని కోల్ మినిస్టర్ భట్టి విక్రమార్క కూడా ఇటీవల మీడియా సమావేశంలో స్పష్టంగా చెప్పారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ పార్టీ ఎన్ని అబద్ధాలు ప్రచారం చేసినా ప్రజలు ప్రజా పాలన వైపే నిలిచారని, రాబోయే ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీకి ఘన విజయం ఖాయమని మంత్రి శ్రీధర్ బాబు స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలుగా ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కష్టంగా ఉన్నప్పటికీ గత ప్రభుత్వ కాలంలో అమలులో ఉన్న ఒక్క సంక్షేమ పథకాన్ని కూడా నిలిపి వేయకుండా కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే చూస్తున్నారని స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఉప ఎన్నికలను రెండు సంవత్సరాల కాంగ్రెస్ పాలనకు రెఫరెండమని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రచారం చేశారని, ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 24 వేల ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించిందని మంత్రి జూపల్లి కృష్ణారావు గుర్తు చేశారు. సర్పంచ్ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులే విజయం సాధించారని, అదే ఉత్సాహంతో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పార్టీదే గెలుపని ధీమా వ్యక్తం చేశారు. గెలిచే అవకాశాలు ఉన్న అభ్యర్థులకే సర్వే ఆధారంగా పార్టీ టికెట్లు కేటాయిస్తామని తెలిపారు.

# పంట నమోదు తప్పనిసరి...

## జిల్లా వ్యవసాయ అధికారి పి ఎల్ వరలక్ష్మి.



వెల్దుర్తి, **ఆకాంక్ష జనవరి 28 :** కర్నూలు జిల్లా పత్తికొండ నియోజకవర్గం అయిన వెల్దుర్తి మండలంలో యన్.సి.సి.యఫ్ మరియు మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కందుల కొనుగోలు కేంద్రాన్ని జిల్లా వ్యవసాయ అధికారి పి.యల్. వరలక్ష్మి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో నిర్వహిస్తున్న రిజిస్టర్లు, నమోదు ప్రక్రియలను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఖరీఫ్2025లో కంది పంట సాగు చేసిన రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని, ఎకరానికి 5.40 క్వింటాళ్ల చొప్పున మద్దతు ధరపై కందులు విక్రయించేందుకు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. అనంతరం రామళ్లకోట గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో నిర్వహిస్తున్న "పొలం పిలుస్తోంది"



కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి పాల్గొని, అక్కడ జరుగుతున్న పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. పంట నమోదు సక్రమంగా జరిగేలా రైతులకు పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు ఆదేశించారు. ఈ సందర్భంగా పొగాకు మరియు వేరుశనగ పంటలు సాగు చేసిన రైతులతో జిల్లా వ్యవసాయ అధికారి సంభాషించి, వారి పొలాలను పరిశీలించారు. పొగాకు సాగు చేసిన రైతులు ఐటీసీ కంపెనీ వారు క్వింటా రూ.16,300 ధరకు పొగాకును కొనుగోలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అలాగే వేరుశనగ రైతులు మార్కెట్లో క్వింటాకు రూ.10,000కు పైగా ధర లభిస్తుండటంతో సంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లాలో అగ్రిమెంట్ పద్ధతిలో పొగాకు సాగు చేసిన రైతుల నుంచి ఎటువంటి ఇబ్బందులకు గురి చేయకుండా పొగాకును కొనుగోలు చేయాలని ఐటీసీ కంపెనీ ప్రతినిధులను జిల్లా వ్యవసాయ అధికారి ఆదేశించారు. అదేవిధంగా రైతులు పీఎం కిసాన్ పథకం పొందేందుకు గ్రామంలోని రైతు సేవా కేంద్రాన్ని సంప్రదించి పిఎఫ్ఆర్ ద్వారా రైతు ఐడి తప్పనిసరిగా పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెల్దుర్తి మండల వ్యవసాయ అధికారి అక్బర్ బాషా, పంట కొనుగోలుదారులు మరియు రైతులు తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com